

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ : fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 268, పేజీలు : 10+4 వెల : 6.50



జి-20 సదస్సులో మోడీ, రిషి భేటీ! 5లో

ఎమ్మెల్యేల కొనుగోలుపై ఇసికి బిజెపి ఫిర్యాదు 7లో


# హైదరాబాద్ దాటొద్దు



## ముగ్గురు నిందితులకు హైకోర్టు ఆదేశం

- టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రలోభాల కేసుపై నేడు మళ్లీ విచారణ
- నిందితుల రిమాండ్‌ను ఎసిబి జడ్జి తిరస్కరించడంతో హైకోర్టుకు పోలీసుల అప్పీలు
- సంభాషణల ఆడియోలు కోర్టుకు అందించిన పోలీసులు



**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ఎంఎల్ఎలకు ప్రలోభపెట్టేందుకు మొయినాబాద్‌లోని ఫాం హౌస్‌లో జరిగిన కుట్ర కేసుకు సంబంధించి నిందితుల రిమాండుపై హైకోర్టులో శుక్రవారం జరిగిన విచారణ శనివారానికి వాయిదా వేసింది. బుధవారం సాయంత్రం వ్యవహారం వెలుగు చూడడం తెలిసిందే. టిఆర్ఎస్‌కు చెం దిన నలుగురు ఎంఎల్ఎలను బిజెపిలోకి చేరేందుకు వీలుగా ముగ్గురు వ్యక్తులు కుట్ర పన్నారని తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొ యినాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదవడం విదితమే. ఈ ఫాంహౌస్ పైలట్ రోహిత్ రెడ్డిది కావడం గమనార్హం. కాగా బుధవారం అర్ధరాత్రివరకు దీనికి సంబం ధించిన హైడ్రామా కొనసాగగా అనంతరం ఈ కేసులో నిందితులుగా వున్న రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మ, సింహయాజి ఊరఫ్ సింహయాజులు, నందగోపాల్‌లను మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేసి బుధవారం రాత్రి అంతా శంషాబాద్ డిసిపి కార్యాలయంలో వుంచి గురువారం నాడు సరూర్‌నగర్ ఎసిబి కోర్టులో హా జరు పరచగా నిందితులను రిమాండుకు తరలించేందుకు ఎసిబి కోర్టు న్యాయమూర్తి తిరస్కరించడం పోలీసులకు మింగుడు పడలేదు. నిందితులను అవినీతి నిరోధకచట్టం కింద అరెస్టుచేశామని, వీరిని రిమాండుకు తరలించాలని పోలీసులు కోరగా ఇందుకు నియమాలు అంగీకరించవని, ముందుగా నిందితులకు సిఆర్‌పిసి 41ఎ సెక్షన్ కింద నోటీసులు ఇవ్వాలని, అనంతరం వారిచ్చిన వివరాల ఆధారంగా అరెస్టుపై ఒక నిర్ణయానికి రావాలని న్యాయమూర్తి సూచించారు. దీంతో పోలీసులు చేసేదిలేక ≫2

## ముగ్గురు వ్యక్తులు 100 కోట్లు ఇస్తామన్నారు.. నాలుగు రహస్య కెమెరాలు ఏర్పాటు చేశాం..

### - పోలీసులకు ఫిర్యాదులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 28:** తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న 'టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర' కేసు రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలను పొందుపర్చారు. ప్రభుత్వాన్ని అస్తిపర్చేందుకే ఎమ్మెల్యేలకు ప్రలోభాలు చూపిన కేసుగా పేర్కొన్నారు. ప్రత్యేక ఆపరేషన్‌లో నాలుగు రహస్య కెమెరాలు, రెండు వాయిస్ రికార్డర్లు వాడినట్టు కోర్టుకు తెలిపారు. 'ఉదయం 11-30 గంటలకు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముగ్గురు వ్యక్తులు తనకు రూ.100 కోట్లు ఇస్తాం. ప్రభుత్వాన్ని, టిఆర్ఎస్‌ను అస్తిపర్చాలని ఆఫర్ ఇచ్చారు. ఇది నైతిక చర్య కాబట్టి చట్టపరమైన చర్య ≫2



శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన 'దివాలీ మిలన్' కార్యక్రమంలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో మాజీ ఎంపి డా. గిరీష్ కుమార్ సంఘీ

## అన్ని వర్గాల ఐక్యతతోనే దేశవికాసం

### - కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

### కేంద్రంలో సుస్థిర ప్రభుత్వంవల్లే భారత్ వెలుగు విస్తరణ: మాజీ ఎంపి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,అక్టోబరు28:** దేశ వికాసం కోసం అన్ని వర్గాలు ఐక్యత ద్వారా చారిత్రకపాత్రను పోషించాల్సి న ఆవశ్యకత ఎంతో ఉందని కేంద్ర జౌళి, పరిశ్రమలు, వాణిజ్య, పౌరసరఫరాలు శాఖల మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. అన్ని వర్గాలు, అన్ని జాతులు ఐక్యతను చూపుతూ దేశాన్ని మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. దేశం ఎప్పటికైనా వందశాతం విశ్వగురు అని పేర్కొన్నారు. అఖిల భారత వైశ్ మహా సమ్మేళన్ హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ హోటల్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన 'దివాలీ మిలన్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత వైశ్ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, మాజీ ≫2

## ఎమ్మెల్యేల కేసుతో ఎలాంటి సంబంధం లేదు

### యాదాద్రిలో ప్రమాణం చేసిన బండి సంజయ్

**యాదగిరిగుట్ట అక్టోబరు 28 ప్రభాతవార్త:** నలుగురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంతో బిజెఓపిపై వస్తున్న ఆరోపణలు తప్పని నిరూపిస్తూ బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యాదాద్రిలోని లక్ష్మీనరసింహస్వామి పాదాల వద్ద శుక్రవారం బహిరంగంగా ప్రమాణం చేశారు. ముందస్తుగానే బండి సంజయ్ తమపై వస్తున్న ఆరోపణలు తప్పని, సిఎం కెసిఆర్ తన లాగా ప్రమాణం చేసేందుకు యాదాద్రి రావాలనీ అన్నారు. స్వామి వారి కోనేరులో స్నానం చేసి తడి బట్టలతో గర్భాలయంలో లక్ష్మీనరసింహ ≫7



శుక్రవారం యాదాద్రిలో ప్రమాణం చేస్తున్న బండి సంజయ్

## మంత్రి జగదీశ్ రెడ్డికి ఇసి నోటీసులు

### ఓటర్లను బెదరించే యత్నం చేశారని ఆరోపణలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు28:** మునుగోడు ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి నియోజకవర్గంలో పొలిటికల్ హీట్ పెరిగింది. తాజాగా మంత్రి జగదీష్‌రెడ్డికి అనుకొని షాక్ తగిలింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ మంత్రి జగదీష్‌రెడ్డికి ఎన్నికల సంఘం నోటీసులు ఇచ్చింది. శనివారం మధ్యాహ్నం 3 గంటల లోపు వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. ఓటర్లను బెదిరింపులకు గురి చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణల నేపథ్యంలో మంత్రికి ఈసీ నోటీసులు జారీ చేసింది. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై బిజెపి నేత కపిలవాయి దిలీప్‌కుమార్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.. మునుగోడు ఉపఎన్నిక నేపథ్యంలో టిఆర్ఎస్‌కు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు అందవని మంత్రి జగదీశ్ రెడ్డి న్నారని కపిలవాయి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## హవాలా డబ్బు 70 లక్షలు సీజ్



**హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నిక దగ్గరపడుతున్న వేళ హవాలా నగదు కలకలం సృష్టిస్తుంది. హైదరాబాద్ పంజాగుట్ట పిఎస్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా భారీగా హవాలా సొమ్ము పట్టుబడింది. వాహనంలో నగదు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా ..ఒక వాహనంలో 70లక్షల డబ్బు పట్టుబడింది. ఈఘటనలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోగా అందులో ఒకరు నిజాం కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు అదుపులో కిషన్‌రావు, వేముల వంశీ అనేఇద్దరు ఉండగా.. నగదుసమకూర్చిన మరొక వ్యక్తి పరారీలోఉన్నట్లు పోలీసులు తెలిపారు.



దేవరకద్ర ప్రాంతంలో శుక్రవారం జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్‌గాంధీ, అనుచరులు

## రాచరిక పాలనకు స్వస్తి చెబుదాం

- తెలంగాణ యువతలో పెరిగిన నైరాశ్యం
- 'ధరణి'లోపాలు సరిదిద్దుతాం
- జిఎస్టీని సరళీకృతం చేస్తాం
- కాంగ్రెస్ వస్తే మళ్లీ రైతు రుణ మాఫీ పథకం
- భారత్‌జోడో యాత్రలో రాహుల్

**దేవరకద్ర, అక్టోబరు 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలోను, కేంద్రంలోను అధికారపార్టీలు వ్యవహరిస్తున్న తీరు వల్ల సామాన్యుల తీవ్ర అణచివేతకు గురౌతున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్రంలో ఆర్ఎస్ఎస్ విధానాలతో మతతత్వపాలన ఉంటే తెలంగాణలో రాచరిక పాలన కొనసాగుతోందని ఆయన ధ్వజమెత్తారు. భారత్‌జోడో యాత్ర శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలో ఎలిగండ్ల నుంచి ప్రారంభమైంది. రాహుల్‌గాంధీతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ దేశంలో బిజెపీ, ఆర్ఎస్ఎస్ హింసను ప్రేరేపిస్తున్నాయని, ≫2

## ఎందుకింత వైఫల్యం?

- మొయినాబాద్ ఫాంహౌస్ కేసులో తగిన ఆధారాలు ఎందుకు సేకరించలేదు!
- నగదుపై స్పష్టత ఇవ్వని పోలీసులు
- అధికారపార్టీ ఎమ్మెల్యే ఫాంహౌస్‌లో వాస్తవంగా జరిగిందేమిటి?
- ఆ నలుగురు ఎమ్మెల్యేలను ఎందుకు వదిలేశారు?
- ప్రైవేటు వ్యక్తులపై అవినీతి నిరోధక చట్టం అమలు చేయడంపై మీమాంస

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ఎంఎల్‌లను ప్రలోభపెట్టేందుకు కుట్ర జరిగిందని తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివార్లలోని మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసు రాష్ట్రంలో రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. ఈ కేసులో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శి ంచారనే వాదనలు వినిపిస్తున్నాయి. అవినీతి నిరోధక చట్టం సాధారణంగా సర్కారు ఉద్యోగులపై అమలు చేయడం తెలిసిందే అయినా ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై ప్రైవేటు వ్యక్తులపై అది కూడా ఎలాంటి డబ్బులు దొరక్కుండానే ప్రయోగించడం ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారింది. ఈ క్రమంలోనే ఈ కేసులో పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులకు ఎసిబి కోర్టు వెంటనే బెయిలు మంజూరు చేయడంతో పాటు ఈ కేసులో డబ్బులు ఎక్కడ వున్నాయని పోలీసులను సూటిగా ప్రశ్నించడం సంచలనం రేపింది.



రాష్ట్రంలో సంచలనం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ కుట్ర కొత్త మలుపులు తిరుగుతోంది. బుధవారం సాయంత్రం వెలుగులోకి వచ్చిన ఈ కుట్ర కేసు శుక్రవారం నాడు హైకోర్టు మెట్లు ఎక్కడం విశేషం. టిఆర్ఎస్ ఎంఎల్‌లను ప్రలోభ పెట్టేందుకు ఢిల్లీకి చెందిన ఇద్దరు హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి కుట్ర పన్నారనేది ఈ కేసులో ముఖ్యమైనదనేది తెలిసిందే. తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన మొయినాబాద్‌లో గల పివిఆర్ ఫాం హౌస్‌లోనే ఈ కుట్ర వెలుగు చూడడం విదితమే.

ఎక్కడైనా ఏదైనా ఘటన జరిగినపుడు లేదా జరిగే ఆస్కారం వుందని సమాచారం అందినపుడు పోలీసులు దాడులు చేయడం, నేరగాళ్లను అరెస్టు చేయడం జరుగుతుంటుంది. కొన్ని సందర్భాలలో నేరగాళ్లు తప్పించుకు పోవడం, లేదా అసలు ఎలాంటి నేరం జరగని సందర్భాలూ వున్నాయి. సమాచార లోపం వల్ల ఇలాంటివి జరుగుతుంటాయి. అయితే మొయినాబాద్ ఫాం హౌస్‌లో టిఆర్ఎస్ ఎంఎల్ఎలను ప్రలోభపెట్టేందుకు కుట్రజరిగిందని పోలీసులకు ఫిర్యాదు అందిన విషయం వాస్తవమే అయినా ఇందులో నిజానిజాలను పోలీసులు క్షుణ్ణంగాఏమేరకుపరిశీలించారనేది ఇప్పుడు చర్చకు దారితీయ సాగింది. ≫2

## అంత ఖర్మ మాకు లేదు



- రూ. 100 కోట్లతో ఎమ్మెల్యేలను కొనడమా?
- టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనే అవసరం మాకు లేనేలేదు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి వస్తుందనే భయంతోనే టిఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని, ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో తమకు సంబంధం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎవరో ఏదో మాట్లాడితే మాకేంటి సంబంధం అంటూ ప్రశ్నించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పార్టీలో చేరిన వారితో రాజీనామాలు చేయించకుండా మంత్రి పదవులు ఇచ్చి వారిని కొనసాగించిన చరిత్ర సిఎం కెసిఆర్‌ది అన్నారు. ఆయన ఫిరాయింపుల గ్రేట్ మాస్టర్ అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ముందు రూ.100కోట్లు అన్నారు. ఇప్పుడు రూ.15కోట్లు అంటున్నారు. ఫిరాయింపులను ప్రోత్స హించేది కెసిఆర్ అన్నారు. బిజెపిలో చేరడం రాజ్యాంగ విరుద్ధమైనట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ వ్యవహారంపై వచ్చిన వారిని సమర్థించడం లేదన్నారు. వాళ్లు ఎవరో కూడా తెలియదన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నేతృత్వంలో బిజెపి చేరికల కమిటీని నియమించుకుందన్నారు. పార్టీలో ≫2

## ఆడబ్బెవరిదో తేల్చండి

### ఇడిని కోరిన బిజెపి ఎమ్మెల్యే రఘునందన్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ఎంఎల్ఎలను ప్రలోభపెట్టేందుకు కుట్ర జరిగినట్లు శివార్లలోని మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో ముగ్గురు వ్యక్తులపై నమోదైన కేసు రాజకీయంగా దుమారం రేపుతోంది. ఈ కుట్రలో బిజెపి నాయకుల పాత్ర వుందని టిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తుండగా ఇదంతా టిఆర్ఎస్ పెద్దలు ఆడుతున్న డ్రామాగా బిజెపి నాయకులు ఎదురుదాడికి దిగుతున్నారు. ఈ నేపథ్యంలో బిజెపి ఎంఎల్ఎ రఘునందన్ రావు శుక్రవారం నాడు ఈడీ కార్యాలయానికి వ చ్చి అక్కడి అధికారులను కలిశారు. మొయినాబాద్ ఫాంహౌస్ కుట్ర కేసులో అన్ని విషయాలను నిగ్గు తేల్చాలని ఆయన ఈడీ అధికారులను కోరారని తెలిసింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసినా, నిందితులు చెబుతున్నట్లుగా టిఆర్ఎస్ నాయకులు అంటోన్న వంద కోట్ల రూపాయలు, 50 కోట్ల రూపాయల సంగతి తేల్చాలని ఆయన ఈడీ అధికారులను కోరారని సమాచారం. ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు కొందరు ఇంత భారీ మొత్తం ఇవ్వచూపడం తీవ్రమైన నేరమని, ఇందులో వంద ≫2





శుక్రవారం లడాఖ్‌లో 75 బిఆర్‌ఒ ప్రాజెక్టుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# హైదరాబాద్ దాటొద్దు

≫ ముగ్గురు నిందితులకు సిఆర్‌పిసి 41ఎ సెక్షన్ కింద తాఖీదులు ఇచ్చి విడుదల చేశారు. కాగా ఎసిబి కోర్టు నిర్ణయాన్ని సైబరాబాద్ పోలీసులు శుక్రవారం నాడు హైకోర్టు లో సవాల్ చేశారు. దీనిపై సైబరాబాద్ పోలీసుల తరపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ ఎంఎల్‌ఎలను ప్రలోభపెట్టేందుకు ముగ్గురు వ్యక్తులు కుట్ర పన్నారని, ఇది తీవ్రమైన వ్యవహారంగా ఆయన అభివర్ణించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులు మాట్లాడిన ఆడియోలను ఆయన హైకోర్టుకు సమర్పించారు. ఈ కేసు తీవ్రతను దృష్టిలో వుంచుకుని ముగ్గురు నిందితులకు రిమాండు విధించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిందితుల మాట్లాడిన ఆడియోలు మీకు ఎలా అందాయి...? ఆడియోలు రికార్డు చేసేందుకు, నిందితులను గుర్తించేందుకు వీలుగా సిసి కెమెరాలు ఇతర ఏర్పాట్లు ఏమైనా చేశారా...? అని హైకోర్టు ప్ర శ్నించింది. దీనికి బదులిచ్చిన అడ్వకేట్ జనరల్ నిందితుల ఆడియోలు రికార్డు చేసేందుకు, వారిని గుర్తించేందుకు సిసి కెమెరాలు ఇతర ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. నిందితులకు రిమాండు విధించాల్సి న అవసరం లేదన్న ఎసిబి కోర్టు తీర్పును ఆయన తప్పుపట్టారు. ప్రతీ కేసులో నిందితులకు సిఆర్‌పిసి 41ఎ సెక్షన్ కింద నోటీసులు ఇవ్వాలని ఎక్కడా లేదని, కేసు తీవ్రతను బట్టి పోలీసులు నిర్ణయం తీసుకుంటారని ఆయన తెలిపారు. కాగా ఇదే అంశంపై నిందితుల తరపున కూడా డిఫెన్స్ న్యాయవాది వాదనలు వినిపించారు. పోలీసులు చెబుతున్నట్లుగా మొయినాబాద్ ఫాం హౌస్‌లో ఎలాంటి కుట్ర జరగలేదని ఆయన తెలిపారు. ఇదంతా ఒక నాటకంగా ఆయన అభివర్ణించారు. ఏదైనా కుట్ర జరిగివుంటే డబ్బులు వుండాలి కదా...? అని ఆయన ప్రశ్నించారు. ఆడియోలు అంతా భోగస్‌గా ఆయన పేర్కొన్నారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు దీనిపై విచారణను శనివారానికి వాయిదా వేసింది. ఇదే సమయంలో ఈ కేసులో నిందితులుగా వున్న ముగ్గురు 24 గంటల వరకు హైదరాబాద్ దాటి వెళ్లరాదని, వారి చిరునామాలు, ఇతర వివరాలు వెంటనే సైబరాబాద్ క మిషనర్‌కు తెలపాలని హైకోర్టు ఆదేశించింది.

# ఆడబ్బెవరిదో తేల్చండి

≫ కోట్ల రూపాయలు, 50 కోట్ల రూపాయలు ఎవరివి...? ఎక్కడి నుంచి వచ్చాయి..? ఈ డబ్బులు ఎవరి వద్ద వున్నాయి...? ఒకవేళ ఎవరివద్ద అ యినా వుంటే వాటిని వెంటనే జప్తు చేయాలని రఘునందన్‌రావు ఈడీ అధికారులను కోరినట్లు సమాచారం. ఇదే సమయంలో ఈ కేసులో కీలకంగా వున్న ఆడియో టే పుల వ్యవహారంపైనా నిగ్గు తేల్చాలని ఆయన కోరారని తెలిసింది. ఎంఎల్‌ఎలను ప్రలోభ పెట్టేందుకు ఢిల్లీకి చెందిన ముగ్గురు వ్యక్తులు అధికార పార్టీ పైలట్ రోహిత్ రె డ్డికి చెందిన ఫాంహౌస్‌కు రావడం వెనుక మతలబు ఏమిటీ...? ఆ సమయంలో నిందితులు నిజంగా అంత డబ్బు తెచ్చివుంటే అవి ఎక్కడ వున్నాయనే విషయాన్ని కూడా తేల్చాలని ఆయన కోరినట్లు సమాచారం.

# స్వస్తి చెబుదాం

≫ అన్నదమ్ములుండే ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు దేశంలో బిజెపి విద్వేషం సృష్టిస్తుంటే రాష్ట్రంలో టిఆర్‌ఎస్ వారికి సహరిస్తోందని ఆయన ఆరోపించారు. దేశంలో నిరుద్యోగ సమస్యల తీవ్రంగా ఉందని, తెలంగాణ యువకులను ఉద్యోగాలు వస్తున్నాయా అని తాను ప్రశ్నిస్తే వారిలో నైరాశ్యం బయటకు వస్తోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల భూమిని, ధనాన్ని ప్రభుత్వం లాక్కుంటోందని ఆయన అన్నారు. ధరణి వల్ల ఎటువంటి ప్రయోజనం కలగలేదని, దానివల్ల మరిన్ని సమస్యలు పెరిగాయని ఆయన విమర్శించారు. ధరణి పోర్టల్ ఆవిర్భవించిన తరువాత అవినీతి పెరిగిందని, భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నాయని ఆయన అన్నారు. అమాయకులైన ప్రజలకు చెందిన భూముల వివరాలను సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల తాతముత్తాతల నుంచి వచ్చిన ఆస్తులు వారికి అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఏర్పడిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. లక్షలాది మంది గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ భూములను ఉచితంగా అందించి వారి అభ్యున్నతికి కృషి చేసిందని చెప్పారు.

అయితే ప్రస్తుతం టిఆర్‌ఎస్ ప్రభుత్వం వారి నుంచి భూములను బలవంతంగా లాక్కొంటోందని విచారం వ్యక్తం చేశారు. దళితులకు 20 లక్షల భూములు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అటవీ హక్కుల చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలుచేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ధరణి వల్ల చోటు చేసుకున్న లోపాలను సరిదిద్ది ప్రజలకు న్యాయం చేస్తామని ఆయన అన్నారు. నేతన్నలు జీఎస్టీ వల్ల నష్టపోతున్నారని, ఈ పన్ను విధానంలో లోపాలు ఉండటం వల్ల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, వ్యాపార సంస్థలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని చెప్పారు. జీఎస్టీ, నోట్ల రద్దు వంటి చర్యలతో ఆర్థిక రంగం గతంలో ఎన్నడూలేని విధంగా నష్టపోయిందని ఆయన అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జీఎస్టీ పన్నుల చట్టాన్ని సమూలంగా మార్పులుచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సామాన్యులకు, వ్యాపారులకు న్యాయం జరిగే విధంగా పన్నులను సరళీకృతం చేస్తామని ఆయన అన్నారు. దేశమంతా ఒకే జీఎస్టీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రైతు రుణమాఫీ పథకాన్ని మళ్లీ అమలుచేస్తామని అన్నారు. తన పాదయాత్రకు ప్రజల నుంచి సహకారం, ఆదరణ లభిస్తోందని ఆయన అన్నారు. కన్యాకుమారి నుంచి పాదయాత్రను కొనసాగిస్తున్నట్లు వివరించారు. దేశంలో బిజేపీ పాలకులు అసంబద్ధ విధానాలతో అధోగతి పలు చేస్తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు.

# 100 కోట్లు ఇస్తామన్నారు..

≫ తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాని ఆధారంగా ప్రత్యేక ఆపరేషన్ చేపట్టాం. పైలెట్ రోహిత్‌రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో మీటింగ్ జరిగే హాల్‌లో నాలుగు రహస్య కెమెరాలు ఏర్పాటు చేశాం. రోహిత్‌రెడ్డి కుర్తా జేబులో రెండు వాయిస్ రికార్డర్లను పెట్టాం. ముందస్తు ప్రణాళిక ప్రకారం హాల్‌లో ఉన్న రహస్య కెమెరాలను మధ్యాహ్నం 3.05 గంటలకు ఆన్ చేశాం. 3.10 గంటలకు నిందితులతో కలిసి రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్‌కు వచ్చారు. ఆ తర్వాత సాయంత్రం 4.10 గంటలకు ఎమ్మెల్యేలు గువ్వలబాలరాజు, హర్షవర్ధన్‌రెడ్డి, రేగా కాంతారావు వచ్చారు. సుమారు మూడున్నర గంటల పాటు నిందితులతో ఎమ్మెల్యేలు చర్చించారు. ముందుగానే రోహిత్‌రెడ్డికి ఒక సిగ్నల్ ఇవ్వాలని చెప్పాం. మీటింగ్ పూర్తి కాగానే కొబ్బరి నీళ్లు తీసుకురా అని పనిమనిషికి చెప్పాలి. అప్పుడు మేం లోపలికి వస్తామని చెప్పాం. కొబ్బరి నీళ్లు తీసుకురావాలని రోహిత్ చెప్పగానే లోపలికి వెళ్లాం. ముగ్గురు నిందితులు కూడా ఎలాంటి విషయాలు వెల్లడించలేదు.ఆ తర్వాత వారి ఫోన్లు సీజ్ చేశాం. రహస్య కెమెరాలు,వాయిస్ రికార్డర్లు సీజ్ చేశాం. వాయిస్ రికార్డర్లు అక్కడే ఆన్ చేసి విన్నప్పుడు చాలా స్పష్టంగా... సంభాషణలు మొత్తం రికార్డయినట్లు గుర్తించాం. ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు ఇస్తామని వాయిస్ రికార్డర్లలో స్పష్టంగా నమోదైంది. కర్ణాటక,ఢిల్లీతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే విధంగా చేశామని రామచంద్రభారతి చెప్పిన విషయం కూడా రికార్డయింది. తుషార్‌కు రామచంద్ర భారతి ఫోన్ చేసినట్లు కూడా ఉంఇ. తెలంగాణకు సంబంధించిన ఒక ముఖ్య విషయం మాట్లాడాలని సునీల్ బన్సల్‌కు రామచంద్రభారతి ఎస్‌ఎంఎస్ పంపారు. ఎస్‌ఎంఎస్ స్క్రీన్‌షాట్స్ కూడాఉంది. రామచంద్ర భారతి, నందు వాట్సాప్ సంభాషణల స్క్రీన్‌షాట్స్ మొత్తం ఉన్నాయి. మొత్తం 25 మంది నేతలు చేరేందుకు సిద్దంగా ఉన్నారని సంతోష్ బిజెపి పేరుతో ఉన్న నంబర్‌కు రామచంద్రభారతి వాట్సాప్ మెసేజ్ పంపారు. కారులో ఉన్న నందు డైరీ కూడా స్వాధీనం చేసుకున్నాం. అందులో 50మంది టిఆర్‌ఎస్,కాంగ్రెస్ ఎమ్మెల్యేల పేర్లుఉన్నాయి. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలు రోహిత్ రెడ్డికి సహకరించేందుకుమాత్రమే ఫామ్‌హౌస్‌కు వచ్చారు' అని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో కళాఖండాల ప్రదర్శనను తిలకిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# దేశవికాసం

≫ ఎంపీ డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపార వర్గాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు కేంద్ర మంత్రి జ్యోతి ప్రజ్వలనం చేశారు. దేశంలో సుస్థిర ప్రభుత్వం ద్వారానే దేశ వికాసం వేగంగా జరిగిందని తెలిపారు. ఒకప్పుడు భారత దేశంతో సంబంధాల పట్ల దూరంగా ఉన్న పలు దేశాలు ఇప్పుడుమారాయని, వాణిజ్య సంబంధాలపై పూర్తి అనుకూలతను ప్రదర్శిస్తున్నాయని చెప్పారు. దేశంలో స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాల్సి న అవసరం ఉందని, ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఉత్పత్తి ఎంతో ప్రత్యేకతలు పొందాయన్నారు. కొల్హాపూర్ చెప్పులను, తెలంగాణ చేనేత వస్త్రాలను ఉదాహరణగా చెప్పారు. వాణిజ్యవేత్తలు,వ్యాపారులు చెల్లించే పన్నులను కేంద్రం సరైన దిశలో సద్వినియోగం చేస్తుందని చెప్పారు. దేశంలోని 50శాతం ప్రజలకు శౌచాలయ సమస్య ఉండేదని, 2014లో బిజెపి అధికారంలోకి వచ్చాక ఆసమస్యను తీర్చేందుకు 12 కోట్ల శౌచాలయాలను నిర్మింప చేశామని చెప్పారు. దేశంలో పేదల మౌలిక సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం ఎల్లవేళలా యత్నాలు చేస్తుందని, పన్నుల రూపంలో వచ్చిన నిధులు పేదరిక నిర్మూలనకు వినియోగిస్తున్నామన్నారు. ఇప్పుడున్న యువతరం దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రధాని నరేంద్రమోడీ దేశ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న తీరు ఎంతో అభినందనీయమన్నారు.

**కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం వల్లే భారత్ వెలుగుల విస్తరణ: డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ**

కేంద్రలో సుస్థిర ప్రభుత్వం ఉన్నందువల్లే భారత్ వెలుగులు విస్తరిస్తున్నాయని అఖిల భారత వైశ్ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు,మాజీ ఎంపీ డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ పేర్కొన్నారు. దేశ ఐక్యతను పెంచేందుకు కేంద్రం చేస్తున్న యత్నాలు అభినందనీయమన్నారు. నరేంద్రమోడీ నాయకత్వం తీరు ఎంతో దీరోధాత్తంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో 440 సీట్లు సాధించడం ద్వారా బలమైన కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని మరిన్ని చారిత్రక నిర్ణయాలను తీసుకోవాలని కోరారు.దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వైశ్ సమాజాన్ని రాజకీయంగా కూడా ప్రోత్సహించాలనికోరారు. దేశంలో అత్యధిక స్థాయిలో ఉన్న వైశ్‌సమాజం గ్రామాల్లోగానీ, పట్టణాల్లోగానీ, ప్రతిచోట మంచిసంబంధాలు పెట్టుకుంటారని, ఎక్కడా తప్పులు చేయరని పేర్కొన్నారు. దేశాన్ని ఎంతో ప్రేమించే వైశ్ సమాజానికి ఎంతో ఆదరణ ఉంటుందని, వారు చిన్న వ్యాపారాలు చేసుకుంటూ అందరితోనూ బాగుంటారని పేర్కొన్నారు. పార్టీ పరంగా బిజెపి గెలువలేని చోట వైశ్ సమాజం వారికి టిక్కెట్లుఇచ్చి వారిని ప్రోత్సహించాలని కోరారు. వైశ్ సమాజస్తులు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న చోట స్థానికంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని కోరారు. చిన్న సమస్యలు కూడా చాలా ఇబ్బందిగా ఉంటాయని, వాటిని పరిష్కరించాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములైన వారికి ఎలాంటి ఇబ్బదులు కలగకుండా చూడాలని కోరారు. ఈ మిలన్ కార్యక్రమ నిర్వహణకు అఖిల భారత వైశ్ మహా సమ్మేళన్ అగ్ర నాయకులు గోపాల్‌మోర్,భద్రి విశాల్ బన్సల్ అధ్యక్షత వహించగా, సురేశ్ కుమార్ అగర్వాల్ సమన్వయం చేశారు.

## వారం - వర్జ్యం

29-10-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
చవితి ఉ.09-57; జ్యేష్ఠ ఉ.11-37
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. ప్రయాణ సూచన.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగంలో పనివత్తిడి అధికం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ఊహించని వార్తలు వింటారు.

**కన్య:** దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి.

**తుల:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగులకు పదోన్నతి/స్థానచలనం.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి. ప్రయాణం లాభిస్తుంది.

**ధనుస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు బాగుంటాయి.

**మకరం:** తొందరపాటు నిర్ణయాలు మంచిది కాదు.సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మీనం:** వృథా కాలక్షేపం చేస్తారు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
63.47కోట్లు
మరణాలు-65.89 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2199
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 77
మృతులు -0

# ఎందుకింత వైఫల్యం?

≫ మునుగోడు ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ సహా పలుచోట్ల భారీగా నగదు పట్టుబడుతుండడం తెలిసిందే. దీనికి సంబంధించిన సమాచారం అందగానే పోలీసులు దాడులు చేసి నగదును జప్తు చేయడంతో పాటు దీనిని తరలిస్తున్న వారిని అరెస్టు చేసి, దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు చెబుతున్నారు. అయితే దాడుల సమయంలో పోలీసులతో వేరేవ్యక్తులు వుండడం ఎక్కడాకనిపించదు. అయితే మొయినాబాద్ ఫాం హౌస్ ఘటనలో పోలీసులకన్నా రాజకీయ నాయకుల హడావిడి ఎక్కువగా వుండడం గమనార్హం. మొయినాబాద్ పాం హౌస్‌లో భారీ కుట్ర జరుగుతుందని, ఎంఎల్‌ఎలను ఖరీదు చేసేందుకు పది నుంచి 20 కోట్ల రూపాయలతో కొందరు బడాబాబులు ఇక్కడకు వచ్చారని వార్తలు వచ్చాయి. దీనిపై పోలీసులు వెంటనే రంగంలో దిగి సదరు ఫాం హౌస్‌పై దాడిచేసి, అందులో వున్న రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మ, సింహయాజి ఊరఫ్ సింహయాజులు, నందగోపాల్‌లను కుట్ర కేసుకు సంబంధించి అవినీతి నిరోధక చట్టం కింద అరెస్టు చేశారు. ఇంతవరకు బాగానే వున్నా అప్పటి వరకు ఫాం హౌస్‌లో భారీ నగదు వుందని వచ్చిన వార్తలపై పోలీసులు స్పష్టత ఇవ్వలేదు. ఈ కేసులో ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు రంగంలో దిగడం, నిందితులుగా చెబుతున్న వారిని అరెస్టు చేయడం వరకు బాగానే వున్నా నగదు గురించి ఎలాంటి విషయాలు వెల్లడించక పోవడం మైనస్ పాయింట్‌గా మారింది. ఇదే సమయంలో దీనిపై మీడియాతో మాట్లాడిన సైబరాబాద్ కొత్వాల్ స్టీపెన్ రవీంద్ర సైతం పూర్తి వివరాలను వెల్లడించలేక పోయారు. ఎంఎల్‌ఎలను కొనేందుకు కొందరు ప్రయత్నించినట్లు టిఆర్‌ఎస్ శాసనసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచా రిస్తున్నామని, నగదు గురించి కూడా వాకబు చేస్తున్నామని ఆయన చెప్పారు. దీని తరువాత ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారు వున్న ఫాం హౌస్‌లో అన్నిచోట్లా సోదాలు నిర్వహించినా ఎక్కడా ఎలాంటి నగదు పట్టుబడలేదు. వాస్తవానికి ఈ ఫాం హౌస్ తాండూరు ఎంఎల్‌ఏ పైలట్ రోహిత్ రెడ్డికి చెందినది కావడం ఆ ఫాం హౌస్‌లో ఎక్కడో ఢిల్లీ, హరియాణా నుంచి వచ్చిన వ్యక్తులు ఆయనకు తెలియకుండా అక్కడ పనిచేసే సిబ్బందికి తెలియకుండా నగదు దాచివుంచడం సాధ్యమయ్యే పనేనా...? అనే విషయాన్ని పోలీసులు పరిగణలోకి తీసుకోక పోవడం గమనార్హం. బుధవారం రాత్రి అంతా పోలీసులు ఆ ఫాం హౌస్‌లో నలుమూలల సోదాలు నిర్వహించి చివరకు ఎలాంటి నగదు లేదని నిర్ధారణకు వచ్చారు. అయితే ఈ నిర్ధారణ ఏదో ముందుగానే చేసి, ఆ తరువాత పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించివుంటే...? ఎలాంటి సమస్య వచ్చి వుండేది కాదని పలువురు చెబుతున్నారు. పాం హౌస్ కుట్ర కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారిపై పగడ్బంధీగానే కేసు నమోదుచేసి, అవినీతి నిరోధక చట్టం కింద సెక్షన్లు పొందుపరిచినా అవినీతి నిరోధక చట్టం నిలబడా లంటే లంచం తాలూకు నగదు లేక పోవడంతో నిందితులను రిమాండుకు తరలించలేక పోయారు. సాధారణంగా సర్కారు ఉద్యోగులపైనే అవినీతి నిరోధక చట్టాన్ని ప్రయోగిస్తుంటారు. కొన్ని సందర్భాలలో ప్రైవేటు వ్యక్తులపైనా ఈ కేసు నమోదు చేసిన సందర్భాలు వున్నా అందుకు బలమైన కారణాలు కోర్టుకు చూపాల్సి వుంటుంది. మొయినాబాద్ ఫాం హౌస్ కుట్ర కేసులో పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితుల విషయంలో పోలీసులు ఈ లాజిక్‌ను మరచిపోయారని న్యాయ నిపుణులు అంటున్నారు. ఇక ఈకుట్రకేసులో పోలీసులు చెబుతున్నట్లుగా ముగ్గురు నిజంగానే నిందితులయితే డబ్బులు తీసుకునేందుకు సిద్ధపడిన నలుగురు ఎంఎల్‌ఎలుకూడా దోషులుగా వుండాల్సి వుంటుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఇక ఏదైనా కేసులో నిందితులుగా వున్న వారిని రిమాండుకు తరలించాలలని భావిస్తే బలమైన కారణాలను కోర్టుకు చూపాల్సి వుంటుందని, లేకుంటే నాంపల్లి కోర్టులో ఎంఎల్‌ఏ రాజాసింగ్‌కు బెయిలు లభించినట్లుగా వుంటుందని న్యాయ నిపుణులు అంటున్నారు. ఇదే విధంగా ఇప్పుడు మొయినాబాద్ కుట్ర కేసులో సరూర్‌నగర్ ఎసిబి కోర్టు ముగ్గురు నిందితులకు బెయిలు ఇచ్చిందని వారంటున్నారు. ప్రైవేటు వ్యక్తులపై అవినీతి నిరోధక చట్టం అమలు చేసేముందు లంచం తాలూకు డబ్బులను కోర్టు ముందు వుంచాల్సి వుందని, ఇవేవి లేకుండా కేవలం ఆడియో సాక్ష్యాలు, వీడియో సాక్ష్యాలు చూపితే సరిపోవని వారంటున్నారు. ఈ క్రమంలోనే సైబరాబాద్ పోలీసులకు ఎసిబి కోర్టులో ఎదురుదెబ్బ తగిలిందని, ఈ నేపథ్యంలోనే ఈ కేసు హైకోర్టుకు చేరిందని వారంటున్నారు.

# అంత ఖర్మ మాకు లేదు

≫ ఎవరైనా చేరాలంటే తమ పదవులకు రాజీనామా చేసిన తరువాత చేర్చుకోవాలనే నైతిక నియమం పెట్టుకున్నామన్నారు. మీ నుంచి నీతులు నేర్చుకోవాల్సి న అవసరం లేదన్నారు. మాయమాటలతో డ్రామ సృష్టించి ప్రజలను మభ్యపెట్టాలని చూశారన్నారు. ఏ పార్టీ నుంచి వచ్చిన వారినైనా చేర్చుకుంటామని, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తేనే బిజెపిలో చేర్చుకుంటామన్నారు. నందర్‌కుమార్‌తో తమకు పరిచయాలు ఉన్నాయని, కానీ ప్రస్తుతం ఆయన టిఆర్‌ఎస్‌లో ఉన్నారన్నారు. నలుగురు ఎమ్మెల్యేలు మాకు అవసరం లేదన్నారు. ఆ నలుగురు ఎమ్మెల్యేలు ఇప్పటికిప్పుడు బిజెపికలోకి వస్తే ఏంటి? రాకపోతే ఏంటి? అంటూ ప్రశ్నించారు. వారి వల్ల కెసిఆర్ ప్రభుత్వానికి నష్టం జరుగుతుందా? బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందా? రూ.100కోట్లు ఇచ్చిన ఎమ్మెల్యేలను కొనాల్సి న ఖర్మ మాకు పట్టలేదన్నారు. ఇది పూర్తిగా కల్పితంతో చేసిన ఘటన అన్నారు. కల్వకుంట్ల కుటుంబంపైనే ముందు కేసులు పెట్టి జైలుకు పంపాలన్నారు. ఈమొత్తం వ్యవహారంపై సుప్రింకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో గానీ, సిబిఐతో విచారణ జరిపించాలన్నారు. మునుగోడు ఎన్నికకు ముందు ఏదో డ్రామ చేసి గెలవాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు.

టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను వందల కోట్లు ఇచ్చి కొనేంత అవసరం తమకు లేదన్నారు. నెంబర్.1,నెంబర్.2 లేరని అంతా బోగస్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికను ఆపాలని ఈసిని కోరలేదని, కఠినంగా ఉండాలని మాత్రమే ఈసిని కోరామన్నారు. ఫాంహౌజ్‌లో డబ్బు దొరికితే అసలు ఎంత దొరికింది? అది ఎక్కడి నుంచి వచ్చింది? అనేది ఎందుకు భయటపెట్టడం లేదని ప్రశ్నించారు.

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:28/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 259186
2nd Prize Rs.7000/- 86740
3rd Prize Rs.3500/-
36728 53396 56401 61670 63270
64334 71847 74575 78069 94424
4th Prize Rs.200/-
0365 1524 2738 4185 4779 5039 5887
5938 6086 9046
5th Prize Rs.100/-
1186 1255 2259 2397 2427 3400 5396
7676 7755 8757
6th Prize Rs.50/-
0001 1530 2611 4088 5847 6857 8333
0046 1633 2786 4110 5906 6863 8623
0251 1826 2822 4127 5928 6875 8712
0344 1840 2969 4314 6144 7072 8764
0469 1870 2979 4319 6180 7074 8840
0472 1941 3073 4341 6229 7148 8873
0576 1947 3187 4639 6335 7266 9121
0705 1968 3188 4981 6422 7444 9432
0870 2131 3242 5119 6431 7672 9479
0953 2205 3568 5267 6434 7724 9770
1235 2339 3588 5352 6613 7810
1277 2370 3645 5519 6626 8036
1430 2425 3788 5624 6632 8148
1443 2484 3921 5742 6671 8250
1455 2517 3963 5760 6702 8255

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 553623
2nd Prize Rs.7000/- 98166
3rd Prize Rs.3500/-
07945 14369 17662 20435 21349
21579 49582 65827 76021 82387
4th Prize Rs.200/-
0299 0556 0930 1198 3269 6014 6234
7495 8056 8835
5th Prize Rs.100/-
2672 2880 3519 4228 5221 6093 6949
7771 8382 9316
6th Prize Rs.50/-
0014 1052 2660 4075 5762 7200 9271
0103 1081 2845 4191 5830 7316 9411
0177 1333 2890 4364 6011 7597 9482
0226 1346 2991 4530 6051 7641 9680
0335 1613 3214 4557 6103 7687 9734
0410 1637 3409 4619 6308 7763 9745
0411 1738 3435 4690 6374 7846 9759
0446 1746 3511 4809 6409 7858 9826
0468 2093 3602 4884 6444 8602 9834
0635 2148 3675 4921 6717 8716 9946
0756 2214 3746 4952 6810 8736
0791 2236 3782 5328 6820 8849
0817 2307 3881 5345 6844 9002
0873 2363 3903 5424 7018 9025
1001 2394 3963 5727 7121 9166

## ROSA DEER GOLD FRIDAY
DrawDate on:28/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 819549
2nd Prize Rs.7000/- 50586
3rd Prize Rs.3500/-
11660 23624 25633 49904 59655
60937 69674 79826 79971 85810
4th Prize Rs.200/-
0279 0850 3204 3259 3813 3892 7148
7358 8611 9697
5th Prize Rs.100/-
0801 1176 1778 2117 2173 3069 3798
7231 8280 9403
6th Prize Rs.50/-
0320 1865 3252 4451 5994 8111 9217
0610 1885 3309 4600 6134 8139 9348
0740 1987 3381 4792 6151 8186 9472
0863 2122 3516 4866 6169 8243 9700
1232 2130 3536 4911 6431 8258 9811
1266 2172 3550 5057 6839 8419 9874
1321 2209 3573 5117 6850 8468 9880
1329 2295 3574 5268 6948 8496 9897
1344 2409 3615 5298 7432 8554 9983
1372 2634 3702 5351 7475 8666 9990
1381 2637 4013 5383 7488 8813
1403 2694 4032 5521 7590 8956
1462 2718 4083 5590 7656 9096
1534 2921 4356 5726 7853 9110
1810 3209 4364 5858 7899 9202

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 689994
2nd Prize Rs.7000/- 95318
3rd Prize Rs.3500/-
16545 23952 38601 39284 44180
46979 62597 65115 77619 94432
4th Prize Rs.200/-
1169 1183 2719 2825 3569 3988 4681
4993 6780 7015
5th Prize Rs.100/-
0145 0883 1990 3231 3810 4001 6354
6829 7231 7578
6th Prize Rs.50/-
0014 1575 3764 4855 6982 8081 9389
0069 1833 3778 4886 7001 8136 9430
0091 1954 4137 4994 7134 8295 9488
0164 1974 4226 5489 7197 8466 9606
0191 2097 4264 5491 7503 8570 9678
0527 2413 4305 5566 7515 8654 9709
0664 2486 4352 5620 7571 8940 9723
0887 2561 4365 5743 7605 8947 9764
0911 2638 4485 6020 7666 8976 9932
1097 2696 4513 6333 7712 9011 9968
1209 2867 4523 6423 7789 9233
1213 3014 4538 6548 7881 9239
1226 3038 4738 6552 7985 9354
1289 3425 4790 6822 7992 9372
1453 3575 4820 6916 7996 9377

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:28/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 485317
2nd Prize Rs.7000/- 56963
3rd Prize Rs.3500/-
13121 24901 25823 28964 35607
39890 74092 78853 84303 98590
4th Prize Rs.200/-
0798 0834 1779 2636 6465 7329 7585
8522 9214 9605
5th Prize Rs.100/-
0091 1033 1129 2031 2664 3849 5194
6955 7779 9904
6th Prize Rs.50/-
0089 0970 1848 4444 5955 7245 8982
0133 1029 2057 4502 5996 7356 9089
0179 1277 2464 4620 6009 7463 9272
0217 1288 2963 4832 6046 7593 9278
0308 1356 3070 4856 6138 7594 9292
0408 1371 3118 4933 6372 7816 9369
0414 1389 3134 5174 6520 7879 9532
0565 1424 3140 5255 6595 7948 9621
0602 1425 3284 5281 6694 7958 9688
0680 1434 3659 5354 6711 8264 9915
0727 1457 3727 5654 6734 8610
0774 1638 3741 5664 6967 8665
0840 1659 4006 5781 7042 8718
0918 1805 4220 5903 7114 8898
0956 1817 4425 5911 7169 8919

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 358462
2nd Prize Rs.7000/- 03279
3rd Prize Rs.3500/-
29391 35905 39290 45605 49122
54032 61950 63242 66766 83909
4th Prize Rs.200/-
0173 0878 1735 3801 4744 4791 6537
7172 7561 9149
5th Prize Rs.100/-
0256 0497 4133 5359 6261 6375 7484
7862 8832 9757
6th Prize Rs.50/-
0220 2067 3537 5649 6945 7815 9096
0235 2285 3555 5772 6992 7851 9103
0238 2682 3620 5940 7014 8008 9314
0314 2740 3767 5992 7044 8033 9326
0689 2797 3803 6049 7156 8117 9420
0717 2885 3836 6129 7244 8184 9489
0751 2910 4058 6156 7390 8300 9776
1026 2919 4085 6246 7425 8398 9808
1314 3109 4108 6262 7462 8444 9817
1458 3119 4231 6335 7522 8556 9896
1610 3178 4344 6370 7623 8618
1702 3260 4935 6492 7771 8829
1734 3310 5330 6624 7774 8879
1810 3356 5384 6653 7794 8979
1952 3470 5520 6912 7808 9047

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:28/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 584726
2nd Prize Rs.7000/- 14298
3rd Prize Rs.3500/-
00090 11388 47559 55437 59890
62891 65166 66504 84922 88601
4th Prize Rs.200/-
0425 1136 1260 3305 4740 6418 6805
7619 8006 9279
5th Prize Rs.100/-
0223 0341 0862 4501 5538 6295 7007
7153 9067 9524
6th Prize Rs.50/-
0030 1265 2323 3517 5177 7314 9192
0076 1342 2358 3535 5253 7435 9312
0188 1470 2477 3581 5571 7459 9352
0239 1490 2568 3640 5719 7598 9377
0254 1491 2675 3645 6297 7657 9602
0296 1549 2683 3921 6315 8197 9631
0370 1551 2732 3958 6333 8345 9733
0415 1682 2788 4335 6347 8363 9859
0480 1781 2807 4434 6365 8586 9986
0500 1913 2821 4617 6444 8771 9991
0503 2088 3005 4718 6915 8848
0775 2146 3138 4760 6955 8850
0860 2254 3201 4832 6956 9043
0959 2270 3285 4936 7033 9081
1176 2290 3383 5112 7145 9093

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 987509
2nd Prize Rs.7000/- 03606
3rd Prize Rs.3500/-
12967 15372 37615 42579 53276
63795 64783 91033 91699 95356
4th Prize Rs.200/-
0225 0473 1710 3685 5209 6189 6502
7699 7746 9189
5th Prize Rs.100/-
1009 1530 5022 5621 6387 6671 9155
9352 9389 9555
6th Prize Rs.50/-
0270 1820 3454 4977 6069 7712 9093
0329 2077 3501 4979 6095 7725 9154
0588 2128 3676 5048 6194 7744 9240
0610 2131 3725 5062 6203 7762 9275
0658 2190 3968 5165 6483 8032 9536
0668 2238 3990 5302 6501 8089 9575
0857 2479 4077 5453 6622 8107 9601
1093 2568 4157 5520 6639 8601 9648
1113 3056 4281 5603 6794 8693 9679
1215 3190 4412 5629 6860 8811 9731
1267 3198 4607 5658 6866 8841
1371 3255 4616 5775 7018 8904
1444 3301 4737 5910 7135 8953
1727 3344 4955 5916 7346 9004
1780 3422 4962 5990 7679 9052

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:28/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 732812
2nd Prize Rs.7000/- 45319
3rd Prize Rs.3500/-
04241 05622 12415 12435 14909
23841 28764 53490 68624 70768
4th Prize Rs.200/-
1080 1503 2189 3003 3369 5537 6088
6846 7853 9850
5th Prize Rs.100/-
1427 1721 2927 3901 5571 6176 6924
7495 8581 8640
6th Prize Rs.50/-
0160 1066 2875 4009 5714 7569 8971
0172 1125 3022 4020 5736 7575 9102
0227 1213 3040 4106 5852 7701 9136
0478 1378 3059 4182 5936 7856 9176
0493 1410 3117 4213 5993 7904 9219
0575 1522 3200 4439 6124 7980 9281
0682 1598 3322 4464 6133 8112 9344
0691 2166 3391 4492 6165 8133 9647
0711 2280 3442 4530 6279 8200 9654
0738 2331 3467 4557 6747 8229 9807
0835 2431 3641 4620 6808 8456
0881 2646 3649 4705 6854 8539
0949 2811 3663 4816 7055 8549
1020 2828 3704 5156 7133 8634
1051 2848 3970 5216 7383 8687


DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 732407
2nd Prize Rs.7000/- 65711
3rd Prize Rs.3500/-
07041 16089 26606 28906 63084
64020 79746 82728 89034 98753
4th Prize Rs.200/-
0736 2166 2449 3046 3136 6054 6309
7900 8533 9051
5th Prize Rs.100/-
1244 1968 2275 2458 3996 4964 6422
6468 7074 7968
6th Prize Rs.50/-
0032 1544 2905 4478 5727 7741 9146
0200 1582 2987 4509 5837 7901 9186
0322 1641 3226 4838 5851 7983 9256
0355 1675 3243 5029 6097 8009 9431
0377 1810 3273 5046 6398 8124 9474
0536 1839 3316 5088 6411 8168 9573
0564 1960 3534 5251 6566 8219 9668
0598 2074 3580 5370 6576 8499 9812
0651 2134 3704 5408 6657 8570 9879
0678 2182 3823 5471 6670 8592 9958
0791 2364 3882 5473 6813 8675
0844 2606 3945 5545 6885 8727
1108 2736 4233 5578 6887 8773
1430 2775 4332 5634 7527 9007
1441 2816 4424 5646 7564 9093

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:28/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 436303
2nd Prize Rs.7000/- 69192
3rd Prize Rs.3500/-
14544 25635 36715 47932 58321
69831 71236 71422 82140 93542
4th Prize Rs.200/-
2486 2977 3647 4978 5353 6971 7786
7909 8437 9269
5th Prize Rs.100/-
1122 3793 4865 5074 5811 5854 6197
6514 7144 9642
6th Prize Rs.50/-
0256 1304 2512 4426 5610 6865 9540
0260 1316 2707 4495 5633 7054 9564
0328 1350 2811 4802 5672 7076 9565
0375 1462 2938 4852 6083 7394 9637
0403 1544 2972 4921 6101 7674 9677
0613 1557 2989 4957 6333 7696 9683
0640 1794 3023 5147 6400 7901 9813
0685 1844 3370 5205 6432 7966 9815
0687 1887 3908 5208 6433 8004 9899
0713 1966 3956 5272 6508 8305 9984
0764 2037 3968 5469 6534 8343
0856 2127 4005 5488 6666 8392
0933 2225 4068 5508 6789 9373
1047 2286 4077 5516 6790 9461
1156 2465 4351 5598 6841 9475

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 824155
2nd Prize Rs.7000/- 24556
3rd Prize Rs.3500/-
13447 24297 35707 46421 46915
57842 68689 79602 81748 92349
4th Prize Rs.200/-
0628 1207 2345 2579 3267 4466 5289
8115 8365 9677
5th Prize Rs.100/-
0268 0382 1610 5356 6103 6778 6846
9000 9076 9899
6th Prize Rs.50/-
0091 2087 3880 5491 6431 7991 9511
0183 2144 3906 5633 6464 8359 9584
0234 2161 4146 5812 6508 8364 9585
0417 2328 4523 5863 6540 8390 9620
0418 2394 4701 5864 6551 8581 9689
0570 2507 4763 5911 6591 8601 9690
0866 2755 4793 5964 6779 8628 9731
0933 2847 4836 5988 6814 8674 9806
1049 2957 4903 6000 6840 8759 9823
1055 3188 4959 6012 7242 8817 9891
1191 3402 5043 6058 7301 9101
1337 3446 5045 6129 7308 9145
1340 3499 5152 6183 7504 9199
1574 3599 5255 6189 7815 9404
1897 3640 5467 6373 7845 9471

# తెలంగాణ అంతా మీ వైపు చూస్తోంది


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

- రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే గట్టుప్పల్ మండలం వచ్చింది
- 10 లక్షల మందికి పెన్షన్ మంజూరైంది : ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**మునుగోడు, అక్టోబరు 28, ప్రభాతవార్త:** యావత్ తెలంగాణ అంతా మీ వైపు చూస్తుందని, ఇతర పార్టీ ప్రచాలను టిఆర్ఎస్ అడ్డుకుంటుందని, ప్రచారానికి జనాలను రాకుండా టిఆర్ఎస్‌కు అలవాటైపోయిందని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ధర్మాన్ని గెలిపించాలని, రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే గట్టుప్పల్ మండలం ఏర్పాటుకు శ్రీకారం చుట్టుకుందని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ జమున ప్రచారానికి పోతే ఆ ఊర్లో జనాన్ని మీటింగ్‌కు రానివ్వడం లేదని, ఎన్ని రోజులు అణచి ఆపుతారన్నారు. ఖబడ్దార్ మీ ఆటలు ఇక సాగవని, వెల్మకన్నెకు ఇంచార్జిగా వచ్చిన ఎమ్మెల్యేకు తాగుడు బోయించుడు, బిర్యానీ పెట్టుడు తప్ప ఇంకా ఏమీ తెలియదన్నారు. ఆయన ప్రజలను నమ్ముకుని కాదు పైసలు నమ్ముకుని వచ్చారన్నారు. మా కమలాపూర్ మండలంలో కూడా ఆరు నెలల పాటు ఇలానే చేస్తే చెంప చెల్లుమనిపించిన కమలాపూర్ ప్రజలు 9 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చి ఉమ్మివేసి పంపించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ త్యాగాల పార్టీ, పేదల పార్టీ అని, కమ్యూనిస్టు పార్టీ నాయకుల్లారా దేవరకొండలో సిపిఐ ఎమ్మెల్యేను గెలిపించుకుంటే కెసిఆర్ తీసుకుపోయాడు కదా ఆయన మిమ్మల్ని గౌరవించే వ్యక్తా అని కమ్యూనిస్టులను ప్రశ్నించారు. విఆర్ఎల సమస్యలు పరిష్కరించాడా, ఆర్టీసిని లేకుండా చేస్తున్న వ్యక్తి కెసిఆర్ కాదా అని, కారిృకులు చనిపోతున్నా పట్టించుకోని కెసిఆర్‌కా మీరు మద్దతు ఇచ్చేది అని ప్రశ్నించారు. కామ్రేడ్‌ల ఉద్యమాల అడ్డా ఇందిరా పార్కుని ఎత్తేసిన వారికి మీరు మద్దతు ఇస్తారా? కెసిఆర్ ఎలా ప్రగతి కాముకుడు అయ్యాడు, ఆయన పక్కన నిల్చుని మీరు ఎలా ఓట్లు అడుగుతారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సిపిఐ, సిపిఎం పార్టీలు కెసిఆర్‌కు మద్దతు ఇవ్వడంపై స్థానిక నాయకులు నవ్వుకుంటున్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీల నామరూపాలు లేకుండా చేస్తున్న, అవమానపర్చిన, సంఘాలను రద్దు చేసిన, ఎమ్మెల్యేలను గుంజుకున్న మీ ప్రతికను గుంజుకున్న కెసిఆర్‌కు మద్దతు ఇస్తే ప్రజలు మిమ్మల్ని అసహి ్యంచుకుంటున్నారన్నారు. దుర్మార్గానికి, అన్యాయానికి, రాచరికానికి వ్యతిరేకంగా కొట్లాడి బిజెపి ఎమ్మెల్యేగా గెలవడం నాకు సంతృప్తినిచ్చిందన్నారు.

రాజగోపాల్‌రెడ్డి డబ్బుల కోసమే పార్టీ మారే వాడే అయితే 18 మంది ఎమ్మెల్యేలలో 12 మంది పారీ మారినప్పుడే రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారి మంత్రి అయ్యేవాడన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా అసెంబ్లీ సాక్షిగా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నేటి రాజీనామా చేసేంత వరకు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకుని రావాలని ఒక ఆవేదనతో ప్రజాస్వామ్యబద్ధంగా రాజీనామా చేసి నేడు బిజెపి పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి మునుగోడు అభివృద్ధి కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని ఒక దృఢసంకల్పంతో రాజగోపాల్‌రెడ్డి బరిలో ఉన్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.



## 26/11 ముంబయి దాడుల సూత్రధారులకు ఇంకా శిక్ష విధించలేకపోయాం

### ఐరాస సదస్సులో విదేశాంగమంత్రి జైశంకర్

**ముంబయి, అక్టోబరు 28 :** 26/11 ముంబయి ఉగ్రదాడుల ప్రధాన సూత్రధారులకు ఇంకా శిక్షలు పడలేదని విదేశాంగశాఖమంత్రి ఎస్.జైశంకర్ గుర్తు చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి(యుఎన్ఎస్‌సి) ఆధ్వర్యంలోని ఉగ్రవాద నిరోధక కమిటీ శుక్రవారం ముంబయిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సులో జైశంకర్ ప్రసంగించారు. రాజకీయ కారణాల వల్లే ఉగ్రవాదులపై యుఎన్ఎస్‌సి నిషేధం విధించలేకపోయిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులపై చర్యలకు భద్రతా మండలిలో చైనా అడ్డుపడుతున్న విషయాన్ని జైశంకర్ పరోక్షంగా ప్రస్తావించారు.

సదస్సుకు ముందు 26/11 దాడుల సందర్భంగా ముంబయిలోని తాజ్ హోటల్‌లో ప్రాణాలు కోల్పోయినవారికి జైశంకర్‌తోపాటు యుఎన్ఎస్‌సి అధ్యక్షుడు మైఖేల్ మౌసా నివాళులర్పించారు. ఆనాడు జరిగిన ఉగ్రదాడి కేవలం ముంబయిపైనే కాదు, అంతర్జాతీయ సమాజంపై జరిగిన దాడి అని జైశంకర్ పేర్కొన్నారు. 26/11 దాడులు జరిగి 14 ఏళ్లు అవుతోంది. కానీ, ఆ దాడుల ప్రధాన సూత్రధారులు రాజకీయ మద్దతు వల్ల ఇప్పటికీ సురక్షితంగా ఉన్నారు. ఇది సామూహిక విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. ఉగ్రవాదం మానవాళికి పెనుముప్పు అని జైశంకర్ అన్నారు. ఆ మారణహోమం నుంచి ప్రాణాలతో బయటపడినవారి గొంతులను విన్నాం. బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని జైశంకర్ అన్నారు. ఈ సదస్సులో ప్రసంగించిన యుకె విదేశాంగమంత్రి జేమ్స్ క్లెవర్లీ..తాము ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నామన్నారు. భారత్‌తోపాటు అంతర్జాతీయ మిత్రులు, భాగస్వాములతో కలిసి మరోసారి అలాంటి దాడులు జరక్కుండా అడ్డుకుంటామన్నారు. ఈ సదస్సు ద్వారా ప్రపంచంపై ఉగ్రవాదం ప్రభావం, మానవ ప్రాణాల విలువ తెలుస్తుందన్నారు. ఉగ్రవాదాన్ని ఓడించడానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.



## గుజరాత్‌లో బిజెపికి షాక్!

### కాంగ్రెస్‌లో చేరిన మాజీ సిఎం వాఘేలా కుమారుడు

**గాంధీనగర్, అక్టోబరు 28 :** అసెంబ్లీ ఎన్నికల ముందు గుజరాత్‌లో బిజెపికి ఊహించని షాక్ తగిలింది. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శంకర్‌సింగ్ వాఘేలా కుమారుడు మహేంద్రసింగ్ వాఘేలా శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా గుజరాత్ పిసిసి చీఫ్ జగదీశ ఠాకూర్..మహేంద్రసింగ్ వాఘేలాకు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. 2017 ఎన్నికలకు ముందు వాఘేలా బిజెపిలో చేరారు. 2012..17 సమయంలో వాఘేలా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. తిరిగి కాంగ్రెస్‌లో చేరిన సంద ర్భంగా వాఘేలా మాట్లాడుతూ..బిజెపిలో తాను ఇమడలేకపోయానన్నారు. ఈ ఐదేళ్లలోనూ ఆ పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉన్నానని గుర్తు చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తానని వాఘేలా అన్నారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పజెప్పినా చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. మహేంద్రసింగ్ వాఘేలాతోపాటు ఆయన తండ్రి శంకర్‌సింగ్‌వాఘేలా వారి ఆరుగురు అనుచర ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు రాజీనామా చేయడానికి ముందు 2017 ఆగస్టులో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటు వేశారు. ఆ తర్వాత మహేంద్రసింగ్ వాఘేలా బిజెపిలో చేరారు. ఆయన తండ్రి శంకర్‌సింగ్‌వాఘేలా ఇటీవలే ప్రజా జనశక్తి పార్టీ పేరుతో సొంత కుంపటి ప్రారంభించారు. కాంగ్రెస్‌లో చేరాలన్న తన నిర్ణయంపై తండ్రితో చర్చించానని, ఆయన ఆమోదం పొందానని మహేంద్రసింగ్ వాఘేలా తెలిపారు. తన తండ్రి స్థాపించిన పార్టీ ఉండగా.. కాంగ్రెస్‌లో ఎందుకు చేరావన్న ప్రశ్నకు ఆయన ఆ విధంగా సమాధానమిచ్చారు.

## చేనేత మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి

- మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), అక్టోబరు 28, ప్రభాతవార్త:** చేనేత రంగాన్ని ప్రోత్స హించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చక్కటి చేనేత మ్యూజియం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పద్మశ్రీ గజం గోవర్ధన్ స్వయంగా రూపొందించి ప్రపంచంలో అనేక దేశాల్లో సేకరించి దిల్‌సుక్‌నగర్‌లోని గోవర్ధన్ నివాసంలో ఏర్పాటుచేసిన హ్యాండ్లూమ్ చేనేత వస్త్రాల మ్యూజియంను శుక్రవారం రాత్రి మంత్రి కేటీఆర్ ఎమ్మెల్సీ ఎల్.రమణతో కలిసి సందర్శించారు. గోవర్ధన్ స్వయంగా రూపొందించి వివిధ దేశాల్లో స్వయంగా శిక్షణ ఇచ్చి తయారు చేయించిన అనేక రకాల వస్త్ర డిజైన్లను, వస్త్రాల కళా నైపుణ్యాన్ని, వస్త్రాలను రూపొందించే విధానాన్ని తిలకించిన మంత్రి కేటీఆర్ గోవర్ధన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వయం ప్రతిభతో చేనేత రంగంలో నూతన వరవడిని తీసుకువచ్చి అనేక డిజైన్లు రూపొందించి అంతర్జాతీయ ఖ్యాతిని గడించడం అభినందనీయం అన్నారు. కళానైపుణ్యంతో గోవర్ధన్ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేనేత మ్యూజియం ఏర్పాటు చేస్తుందని అందుకు అనుభవం గలవారు సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం యువత చేనేత దుస్తులు ధరించాలని చేనేత కళాకారులకు అండగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా కేటీఆర్, రమణలను గోవర్ధన్ సత్కరించారు.

## అమెరికా స్పీకర్ నాన్సీపెలోసీ భర్తపై దాడి



**కాలిఫోర్నియా, అక్టోబరు 28 :** అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ భర్త పాల్ పెలోసీ(82)పై దాడి జరిగింది. అమెరికా కాలమానం ప్రకారం శుక్ర వారం ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కోలోని నాన్సీ పెలోసీ ఇంట్లోకి ఓ గుర్తు తెలియని వ్యక్తి చొరబడ్డాడు. ఆయనపై సుత్తితో దాడి చేసి గాయపరిచాడు. తలపై గాయమైనట్లు తెలుస్తోంది. ఆయణ్ని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆయన పూర్తిగా కోలుకుంటారని భావిస్తున్నామని పెలోసీ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. దాడికి కారణాలేమిటనేది ఇంకా తెలియదు. ఈ ఘటన జరిగినపుడు నాన్సీ పెలోసీ ఇంట్లో లేరు. దాడికి పాల్పడ్డ వ్యక్తి నాన్సీ ఎక్కడ అంటూ అరిచినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పాల్ పెలోసీ శాన్‌ఫ్రాన్సిస్కోలో రియల్ ఎస్టేట్ వ్యాపారి.

## జెపి నడ్డా ఫ్లోరోసిస్ బాధితులకు క్షమాపణ చెప్పాలి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**చండూరు రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** వికలాంగుల ఆత్మగౌరవాన్ని పెంచి ఆసరా ద్వారా ఆదుకుంటున్న మహాత్ముడు కెసిఆర్ అని, నెలకు రూ. 3016 కడుపు నిండా బువ్వ పెడుతూ అండగా ఉంటున్న నాయకుడు కెసిఆర్ అని రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని భవాని ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన చైర్మన్ డాక్టర్ కె. వాసుదేవరెడ్డ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల, పెన్షన్ లబ్ధిదారుల ఆత్మీయ సమావేశంలో పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, విప్ బాల్క సుమన్‌లు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని అనేక సంక్షేమ పథకాలను దివ్యాంగులకు అందిస్తున్నామన్నారు. ఆసరా ద్వారా నెలకు రూ. 3016 ఇస్తూ ఆదుకుంటున్నారన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కానీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా రూ. 700 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారన్నారు. దివ్యాంగులకు అనేక సబ్సిడీ రుణాలను ప్రభుత్వం అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అరు హ్హలైన దివ్యాంగులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తామని పేర్కొన్నారు. 2016లో నల్లగొండకు వచ్చిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డ మర్రిగూడలో ఫ్లోరోసిస్ భాదితులకు 300 పడకల హాస్పిటల్ కట్టిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని, ఫ్లోరోసిస్ రీసెర్చ్ సెంటర్‌కు నయా పైసా ఇవ్వలేదన్నారు. అబద్ధపు హామీలిస్తూ ప్రజల గోడు పట్టని బిజెపి నాయకులు ఏ ముఖం పెట్టుకుని ప్రజల దగ్గరకు వస్తూ ఓట్లు అడుగుతున్నారో అర్థం కావడం లేదన్నారు. జెపి నడ్డా మునుగోడు నియోజకవర్గ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన తరువాతనే ఎన్నికల ప్రచారానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్న, వికలాంగ సంఘాల ప్రతినిధులు నల్లగొండ శ్రీను, సైదులు, శ్రీకాంత్, సత్తిరెడ్డి, సుమతి, పార్టీ నాయకులు వెంకటేష్, బొమ్మరబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభం

**రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ ఐ.పోలవరం నుండి గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మం డలాల మీదుగా రూపుదిద్దుకోనున్న 516 ఈ జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభమైనాయి. ఈజాతీయ రహదారి నిర్మాణ పనులను రంపచోడవరం డివిజ న్‌లో మొదటిగా


జెడ్డంగి గ్రామశివారున రోడ్డు పనులను చేస్తున్న దృశ్యం

కాంట్రాక్టరు శుక్రవారం జెడ్డంగి గ్రామంలో పూజలను చేసి ప్రారం భించారు. రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామశివారున మడేరు సమీప ప్రాం తంలో పాతరోడ్డు ప్రక్కన ప్రొక్లయిన్‌తో పనులను చేపట్టారు. రహదారి కుడిప్రక్కన ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. గ్రామశివారున కొలతలు ప్రకారం రోడ్డు వెడల్పుకు అవసరమైన పనులను చేస్తున్నారు. ఈసందర్భంగా హైవే ఏఇ చక్రవర్తి మాట్లాడుతూ అనంతపూర్‌కు చెందిన ఎస్.ఆర్.సి వారికి హైవే రహదారి నిర్మాణానికి టెండరు ఖరారు అయ్యిందన్నారు. రంపచోడవరం మండలం ఐ.పోలవరం నుండి పాత విశాఖజిల్లా కాకరపాడు వరకూ 71.12 కి.మీ. జాతీయ రహదారి నిర్మాణంలో పొలాలు, చెట్లు, ఇళ్ళు తొలగింపునకు ఇచ్చే నష్టపరిహారాల చెల్లింపులు అన్నీ కలిపి రూ.568.12 కోట్లు వెచ్చించడం జరుగుతుందన్నారు. ఐ.పోలవరం నుండి రాజ వొమ్మంగి మండల శివారు వరకూ 164 ఎకరాల ప్రవేటు భూములు, 350 ఎకరాల ప్రభుత్వ భూములు, 7 కి.మీ, అటవీప్రాంతం, 2,700 చెట్లు తొలగించాల్సి ఉం టుందని అధికారులు ఇప్పటికే ధ్రువీకరించారు. సుమారు 100 సం. చరిత్ర గల ఆర్అండ్‌బి రోడ్డు జాతీయ రహదారి రూపాంతరం చెందనుంది.

## రాజాసింగ్‌కు పిడి అమలుపై విచారణ సోమవారానికి వాయిదా

**హైదరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** గోషామహల్ ఎంఎల్ఎ రాజాసింగ్‌పై సిటీ పోలీసు విభాగం అమలు చేసిన పిడి చట్టంపై హైకోర్టులో శుక్రవారం జరిగిన విచా రణ సోమవారానికి వాయిదా పడింది. ఈ కేసులో సిటీ పోలీసుల తరపున ఎట్టకేలకు కౌంటర్ దాఖలవడంతో హైకోర్టులో విచారణ మొదలయ్యింది. రాజాసింగ్‌పై తా ము ఏ పరిస్థితుల్లో పిడి అమలు చేసిందనే విషయాన్ని సిటీ పోలీసులు హైకోర్టుకు విన్నవించారు.

రాజాసింగ్ గౌరవప్రదమైన ఎంఎల్ఎ హోదాలో వుండి మతపరంగా ఇరువర్గాలలో చిచ్చురేపే విధంగా వ్యాఖ్యలు చేయడం తీవ్రమైన నేరంగా కౌంటర్ పిటిషన్‌లో పోలీసులు వివరించారు. అంతకు ముందే రాజాసింగ్‌పై 101 కేసులున్నా యని, ఒక ఎంఎల్ఎపై ఇన్ని కేసులుండడం ఆషామాషీ వ్యవహారం కాదని సిటీ పోలీసులు తమ కౌంటర్ పిటిషన్‌లో వెల్లడించారు. ఈ క్రమంలోనే పిడి అమలుకు సం బంధించి జిఎడి ఆధ్వర్యంలోని అడ్వైజరీ బోర్డు సైతం రాజాసింగ్‌పై పిడి అమలును సమర్థించిందని ఆ కౌంటర్‌లో వెల్లడించారు. రాజాసింగ్‌పై నమోదైన పిడి చట్టం సు ప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే వుందని అందులో తెలిపారు. అయితే దీనిని రాజాసింగ్ సతీమణి ఉషాభాయి హైకోర్టులో సవాల్ చేయగా దీనిపై హైకోర్టులో విచారణ సాగింది. ఇదే సమయంలో సిటీ పోలీసుల తరపున కౌంటర్ దాఖలవడంతో హైకోర్టు పోలీసులతో పాటు రాజాసింగ్ తరపున వాదనలు విన్నది. పోలీసుల తరపున వాదనలు వినిపించిన న్యాయవాది రాజాసింగ్‌పై పిడి అమలు అంతా చట్ట ప్రకారమే జరిగిందని, ఎక్కడా చట్టాన్ని ఉల్లంఘించలేదని తెలిపారు. దీనిని రాజాసింగ్ తరపు న్యాయవాది కరుణాసాగర్ తీవ్రంగా ఖండించారు. రాజాసింగ్‌పై పిడి అమలు చేయడమే ఒక తప్పుకాగా, దీనిని అడ్వైజరీ బోర్డు సరైనదేనని చెప్పడం మరో ఘోర తప్పిదమని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్‌పై అమలైన పిడిని వెంటనే ఎత్తివేయాలని ఆయన హైకోర్టును కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న నా ్యయస్థానం దీనిపై విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

## రైల్వేజోన్ పరిధిలో కీలక సెక్షన్లలో తుది స్థితి సర్వేలు

- పడమటి గుంతకల్లు-మల్లప్పగేట్ మధ్య ఫ్లైఓవర్ సర్వేకై రూ.24 లక్షలు
- గుంతకల్లు-బళ్లారి నంచెర్ల బైపాస్ రైల్వే లైన్ సర్వేకై రూ.42 లక్షలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్‌పరిధిలో ఇప్పటికే రూ.29.011 కోట్లరూపాయల వ్యయంతో రైలుమార్గాల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణకై తుది సర్వే పనులను చేపట్టేందుకు రైల్వే శాఖ నిర్ణయించిన విషయం విధితమే. రైల్వేజోన్‌పరిధిలోని సికింద్రాబాద్, నాందేడ్, గుంతకల్లు డివిజన్ల పరిధిలో కీలకమైన సెక్షన్లను గుర్తించి, వీటిలో చేపట్టనున్న తుది స్థితి సర్వే పనుల వివరాలను రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల మేరకు.. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని సికింద్రాబాద్-వాడి సెక్షన్‌లోని సనత్ నగర్-లింగంపల్లిల మధ్య 14.12 కిలోమీటర్ల 3వ రైల్వే లైన్‌ను నిర్మించేందుకు భూ సేకరణ తుది సర్వే పనులకై రూ.28.24 లక్షలు, ధరూల్-తాండూరుల మధ్య 20.64 కి.మీ.ల 3వ రైల్వే లైన్ సర్వేకై రూ.41.28 లక్షలు, చిట్‌గిడ్డ, వికారాబాద్‌ల మధ్య 9.93 కి.మీల 3వ రైల్వే లైన్ సర్వేకై రూ.19.86 లక్షలు, నవాన్దిగీ-మల్‌ఖైడ్‌రోడ్‌ల మధ్య 29.50 కి.మీల 3వరైల్వేలైన్ సర్వేకై రూ.59 లక్షలు, సికింద్రాబాద్-సనత్‌నగర్‌ల మధ్య 19.18 కి.మీ.ల 3వ రైల్వే లైన్‌సర్వేకై రూ.38.36లక్షల రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది. వెరసి మొత్తం సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ముఖ్యమైన 05 రైల్వే సెక్షన్లకు సంబంధించి మొత్తం 93.37 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గాలకు తగిన ప్రాధాన్యత నిచ్చి రూ.01,86,74000లను రైల్వే బోర్డుమంజూరు చేసింది. అలాగే సికింద్రాబాద్-ఖాజీపేట సెక్షన్‌లో రఘునాథపల్లె-ఆలేర్‌లమధ్య 28 కి.మీ.ల 3వ రైల్వే లైన్ సర్వే పనులకై రూ.56లక్షలు, భువనగిరి-బీబీనగర్‌లమధ్య 15కిమీ.ల డబ్లింగ్ రైలు మార్గానికి సంబంధించిన సర్వే పనులకై రూ.38 లక్షలు, పోకనరసింహ-గంగాఖేర్‌ల మధ్య 19 కి.మీ.ల డబ్లింగ్ రైలు మార్గం సర్వేకై రూ.38 లక్షలు, గంగాఖేడ్-వడ్గావన్నిల మధ్య 15 కి.మీల డబ్లింగ్ రైలు మార్గం సర్వేకై రూ.30 లక్షలు, వడ్గావున్నిల-పర్లీలమధ్య 17 కి.మీల డబ్లింగ్ రైలు మార్గం సర్వేకై రూ.34 లక్షలు, వికారాబాద్ రైల్వే స్టేషన్లలో 03 కి.మీ బైపాస్ రైల్వేలైన్ సర్వేకై రూ.06 లక్షలు, గుంతకల్లు-బళ్లారి రైలు మార్గాన్ని అనుసంధానం చేసే నంచెర్ల 21 కి.మీ.ల బైపాస్ రైల్వే లైన్ సర్వేకై రూ.42 లక్షలు, పడమటి గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య నూతనంగా నిర్మించనున్న 12 కి.మీల ఫ్లైఓవర్ సర్వేకై రూ.24 లక్షలు, పర్లీ వైద్యనాథ్‌లో 3 కి.మీల బైపాస్ రైల్వే లైన్ సర్వేకై రూ.6లక్షల చొప్పున మొత్తం 10 పనులకు సంబంధించి 152 కిలోమీటర్ల సర్వే పనులకై 03.04 కోట్ల రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది. ఈ సర్వే పనులు తగిన ప్రాధాన్యతనిచ్చి త్వరిత గతిన పూర్తి చేయాల్సిందిగా రైల్వే బోర్డు ఈ మేరకు ఆదేశించింది.

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇసి చర్యలు తీసుకోవాలి

### ఎఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**మర్రిగూడ, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్‌లు ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తూ ఓటర్లకు డబ్బు, మద్యం పంచుతూ ఎన్నికలు నిబంధనలు ఉల్లంఘించడంపై ఆ పార్టీ అభ్యర్థులను ఎన్నికల నుండి డిస్‌క్వాలిఫై చేయాలని ఎఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జీకెఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు విడుదలైన నాటి నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల కమీషన్ పూర్తి నిఘా ఏర్పాటు చేసి మీడియాలో వచ్చే కథనాలతో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలపై చర్యలు తీసుకోవాలన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి 19 మంది ఎమ్మెల్యేలుగా గెలిస్తే 12 మందిని అధికార టిఆర్ఎస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసిందని ఆరోపించారు. అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి విషయంలో ఎలాంటి ప్రకటన చేయకుండా గ్రామాల్లోని నాయకులను, ఓటర్లను సంతలో పశువుల్లాగా కొనుగోలు చేసి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

గత రెండు రోజుల నుండి ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం బిజెపి ఆడించిన నాటకమా లేదా టిఆర్ఎస్ పన్నాగమా అనేది ఎన్నికల కమీషన్ బట్టబయలు చేయాలన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న ఖర్చుతో భూనిర్వాసితులకు న్యాయం చేస్తే ఈ ప్రాంత సమస్యలన్నీ తీరుతాయన్నారు.

కాళేశ్వరం కంటే ముందు చేపట్టిన డిండి ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని, సంవత్సర కాలంలోనే కాళేశ్వరాన్ని పూర్తి చేశారన్నారు. అధికారంలో ఉన్న రెండు పార్టీలు ప్రజా సమస్యలపై మాట్లాడకుండా కేవలం అధికారం కోసమే ఆరాటపడుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మండల ఇంచార్జిలు పటేల్ రమేష్‌రెడ్డి, గజ్జల స్వామి, స్థానిక నాయకులు పాల్వాయి అనిల్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్త

మనుషులకు ఉన్నట్లే రాజ్యాలకు కూడా శైశవ దశ, యౌవనం, వృద్ధాప్యం, మరణం ఉంటాయి.

-లాండర్

# పెరిగిపోతున్న 'అదృశ్యాలు'!


దేశంలో పెరిగిపోతున్న మిస్సింగ్ కేసులపట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు కూడా వెల్లు బుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం మరో కారణంగా చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి తీవ్ర తను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలున్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆఘ మేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇక ఇటీవల చిన్నపిల్లలు పెద్ద ఎత్తున తప్పిపోతున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక చిన్నారి తప్పిపోతున్నట్లు సమాచారం. 2020లో దేశవ్యాప్తంగా దాదాపు లక్షమందికిపైగా చిన్నారులు తప్పిపోయినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. తెలంగాణలో మూడువేల ఏడువందలకుపైగా అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మూడువేల మూడువందల వరకు తప్పిపోయినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే ప్రతి మే నెల25న తప్పిపోయిన చిన్నారుల అంతర్జాతీయ దినంగా జరుపుకుంటున్నారు. ఇలా పిల్లలు తప్పిపోవడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. నగరాలకు వలస వచ్చి పనివెతుక్కోవడంలో పిల్లల భద్రత పట్ల నిరుపేదలు అంతగా శ్రద్ధ చూపలేకపోతున్నారు. మరికొందరు క్లిష్టపరిస్థితుల్లో ఇల్లు విడిచివెళ్లడం, మరికొన్ని సందర్భాల్లో అక్రమ రవాణా దారుల బారినపడడం, అపహరణలు, అల్లర్లు, కుటుంబ కలహాలు తదితర కారణాలతో భయపడి కొందరు పిల్లలు పారిపోతున్నారు. ఇలాంటి వారం దరిని తప్పిపోయిన చిన్నారులుగానే పరిగణిస్తారు. ఇక పిల్లలను అపహరించి అక్రమంగా రవాణా చేసే ముఠాలు కూడా అంతకంతకు పెరిగిపోతున్నాయి. తప్పిపోయిన పిల్లల కేసులకు సంబంధించి ప్రామాణిక, విధివిధానాలు రూపొందించాలని దాదాపు దశాబ్దం క్రితమే సుప్రీంకోర్టు ఆదేశించింది. జువైనల్ జస్టిస్ చట్టం 2015వంటి చట్టాలు బాధిత చిన్నారుల సంరక్షణకు కొంతమేరకు తోడ్పాటు ఇస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ పరంగా కూడా ట్రాక్‌చైల్డ్, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలు తప్పిపోయిన పిల్లల స్థితిగతులు గుర్తించేందుకు శక్తిమేరకు కృషి చేస్తూనే ఉన్నాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు తప్పిపోయిన పిల్లలను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. పిల్లలను తల్లి దండ్రుల చెంతకు చేర్చేందుకు తెలంగాణ పోలీసులు ప్రత్యేక యాప్‌ను రూపొందించి కృషి చేస్తున్నారు. ఇక చిన్నపిల్లలే కాదు ఎంతోమంది పెద్దలు కూడా ఆకస్మికంగా అదృశ్యమైపోతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఏమి జరగదని మరొకపక్క నమ్మకం పెరిగిపోతున్నది. ఇది పోలీసులకు ఇబ్బందికరమైన పరిస్థితే. అదృశ్యమైన కుటుంబ సభ్యులు కూడా దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో లేక ఇతర కారణాలతోనో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడిలో ఆ బాధను మరిచిపోతుంటారు. ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు, పిండప్రదానాలు చేస్తుంటారు. ఇక కొందరు పెద్దలు, ప్రముఖులు, నాయకులు తదితరులు అయితే వర్ధంతి కార్యక్రమాల పేరుతో సభలు, సమావేశాలు పెట్టి వారి తీపిజ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. కానీ ఆకస్మికంగా అదృశ్యమైపోతే, నెలలతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను మాటల్లో వర్ణించలేం. ఇక పిల్లలు అయితే ఆ తల్లిదండ్రుల గర్భశోకం తీర్చలేనిది, మాటలకు అందదు. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. బతికిఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు? ఎప్పటికైనా తిరిగి వస్తారో, రారో తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలుగురాష్ట్రాల్లో కూడా యేటా వేలాది మంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండా పోతున్నది. కుటుంబ సభ్యులు గుళ్లు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. అంజనం వేసి జాడచెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. అందుకు ఎంతో డబ్బు ఖర్చు అవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో అందులోనూ తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ అదృశ్యం అటునుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేస్తారనే భయంతో ఫిర్యాదులు కూడా చేయడం లేదు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసుశాఖలో దీనికో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.



నెపోలియన్

ప్రజలు మంచి పనులు చేయడానికి సులభంగానూ, చెడు పనులు చేయడానికి క్లిష్టంగానూ ఉండేదే మంచి ప్రభుత్వం.



గ్లాడ్‌స్టన్

## ప్రజావాక్కు

### ట్రస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేకపోయినందుకు, ప్రస్తుత పాలకులకు భిన్నంగా బ్రిటన్ ప్రధాని లిజ్‌ట్రస్ కేవలం నలభైఐదు రోజులకే పదవికి రాజీనామా చేయడం మానవతావాదులనుఆలోచింపచేసింది. ఎన్నికలముందు అలవికాని హామీలను అమలుచేయలేమని తెలిసినాఓటర్ల బలహీనతలను అడ్డుపెట్టుకొని అధికార పగ్గాలు చేపట్టాలని ఉవ్విళ్లూరే రాజకీయ నాయకులు 'ట్రస్'ను ఆదర్శంగా తీసుకోవలసిన అవశ్యకత ఎంతైనాఉంది. విదేశీబ్యాంకుల్లోఉన్న మననల్లధనం తీసుకువస్తాం, ఆదాయపు పన్ను పరిమితి ఐదు లక్షలకు పెంపు, ఏటా కోటి ఉద్యోగాలంటూ కేంద్రం, జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాల పూరింపు, మద్యపాన నిషేధం అమలు వంటి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంప్రజలను మోసగించడం కేంద్ర, రాష్ట్రాలకు ఆనవాయితీగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రం, వివిధరాష్ట్రాలు ట్రస్‌నిఆదర్శంగా తీసుకోవాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### దాడులను అరికట్టాలి

ప్రపంచంలో అత్యధిక సురక్షిత దేశాలలో ఒకటిగా పేరు పొందిన కెనడా దేశంలో ఇటీవల భారతీయులపై హిందువు ఆలయాలపై జరుగుతున్న వరుస దాడులు అక్కడి ప్రవాస భారతీయులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఇటీవల స్వామినారాయణ మందిరంపై జరిగిన దాడిలో 20మంది భారతీయులు గాయపడిన ఘటనతో ఈ దాడుల తీవ్రత తెలుస్తోంది. గత ఆరునెలల్లో జరిగినదాడులలో ఖలిస్థాన్ ఉగ్రవాదుల హస్తం ఉందని రుజువులు లభించినా అక్కడి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. ఈ నేపథ్యంలో అక్కడి భారతీయులు జాగ్రత్తగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించి ఊరుకుంటే సరిపోదు. తక్షణం అక్కడి ప్రభుత్వంతో సంప్రదించి భారతీయుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకునేలా చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆలోచించుకోవాలి

ఈ మధ్యకాలంలో కొందరు ఒంటరిగా బస్టాప్‌లలో ఉన్న ఆడ వాళ్లతో అసభ్యంగా ప్రవర్తిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఎవరైనావారిని వారించబోతే దాడులకు తెగబడుతున్నారు. ఇలా ఆడవాళ్లను వేధించేవాళ్లు ఇలాంటి పరిస్థితి తమ తోబుట్టువులు, కుటుంబ సభ్యులకు ఎదురైతే ఎలా ఉంటుందో వాళ్లుఎంత మానసిక క్షోభని అనుభవిస్తారో ఒక్కసారి ఆలోచిస్తే ఇటువంటి తప్పు చేయరు.

-నిమ్మగడ్డ కృష్ణా, హైదరాబాద్

### జనరిక్ మందులను వాడాలి

దైనందిన జీవితంలోమందుల వినియోగం నానాటికీ పెరిగిపోతోంది. రోజువారీమందులువాడే దీర్ఘకాలిక రోగాలు పెరుగుతున్నాయి. మందుల ధరాభారం రోగుల కుటుంబాల ఆర్థికస్థితిగతులను మార్చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అతి తక్కువ ధరకు లభించే జనరిక్ మందులు సాధారణ మందులు లానే పనిచేస్తాయని చెప్పే వైద్యులు కరవయ్యారు. కంపెనీలు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తిపడి బ్రాండెడ్ మందులు మాత్రమే వాడాల్సిందిగా రోగులను ప్రేరేపిస్తున్నారు. ఫలితంగా తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలకు బ్రాండెడ్ మందులు కొని జనాలు జేబులు గుల్లచేసుకుంటున్నారు. జన్ ఔషధ్ కేంద్రాల పనితీరు మెరుగుపరిచి ప్రతీ మండల కేంద్రంలో కనీసం ఒక జనరిక్ మందుల దుకాణం ఉండేలా చర్యలుతీసుకోవాలి. ప్రైవేట్ ఆస్పత్రికి అనుసంధానంగా ఏర్పాటు చేసుకుంటున్న ప్రతీ మందుల దుకాణంలో జనరిక్ మందులు అందుబాటులో ఉంచి ఇక్కడ జనరిక్ మందులు లభ్యమగును అని బోర్డు కూడా ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళంజిల్లా

### ఉద్యోగులకు న్యాయం జరిగేనా?

సిపిఎస్ విధానం అనేదిఉద్యోగుల జీవితంలో చాలా మెసపూరితమైంది. 2003 డిఎస్సీకి ఇది శాపంగా మారింది. ఆరోజు విడుదలైన నోటిఫికేషన్‌లో సిపిఎస్ విధానం గురించి అందులోలేదు. ఉపాధ్యాయుల స్వార్థాన్ని అడ్డంపెట్టుకొని రాజకీయ నాయకులు ఆడిన ఆటలో సమిధులయ్యారు 2003 డిఎస్సీ ఉద్యోగులు. ఏయే రాష్ట్రాలు 2004 కంటే ముందు ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇచ్చి,పరీక్షలు నిర్వహించినా ఫలితాలు ప్రకటించి రాజకీయ కారణాలచే ఆలస్యమై నియామకాలు జరగనప్పుడు వారందరికీ పాత పెన్షన్ వర్తింపచేయాలని మనదేశ అత్యున్నత న్యాయస్థానం రాష్ట్రాలను ఆదేశించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దానికనుగుణంగా ఉద్యోగులసమాచారాన్ని సేకరించినా నేటికీ ఇంకా రాష్ట్రప్రభుత్వాలు ఈవిషయాన్ని పట్టించుకోకుండా కాలయాపన చేస్తోంది.

-సి.శేఖర్, పాలమూరు

### సకాలంలో వేతనాలు ఇవ్వాలి

ప్రతినెల సకాలంలో జీతాలురాక ప్రభుత్వ ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారు. దాదాపుగా పదిహేను తారీఖు వరకు జీతాలు జమవుతున్నపరిస్థితి. రావలసిన బకాయిలు ఎప్పుడు వస్తాయోతెలియని అయోమయం. ప్రభుత్వం స్పందించి జీతాలు 1వతేదీన ఇచ్చేలా చర్యలు చేపట్టాలి.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, సిద్దిపేట

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రహసనంగా మారుతున్న ప్రజాస్వామ్యం!

**పోలీసులన్నా, చట్టాలన్నా ఏమాత్రం భయ భక్తులు లేకుండాపోయాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటం, వీటన్నింటికంటే ప్రధానంగా కొందరు పోలీసు అధికారులతో సహా సీనియర్ అధికారులు మరికొందరు రాజకీయనేతలతో మమేకం కావడమే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు.**

దామెర్ల సాయిబాబా

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదన్నట్లుగా ఉంది రాజకీయ నాయకుల పరిస్థితి. ఎన్నికల్లో నిబంధనల పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు,మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా తెలుసు. కానీ అవి లేకుండా ఎన్నికల్లో విజయం సాధించలేమనే వాస్తవం కూడా వారికి తెలియకపోలేదు. రాజ్యం వీరభోజ్యం అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని మన నేతలు తు.చ తప్పకుండా అమలు చేస్తున్నారేమోననిపిస్తున్నది. ఎన్ని అక్రమాలకు పాల్పడినా, మరెన్ని అడ్డదారులు తొక్కైనా మద్యం పారించో, డబ్బులు వెదజల్లో, గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార విద్యలన్ని ప్రదర్శించి విజయలక్ష్మిని దక్కించుకోవాలనే ఏకైక లక్ష్యంగా రాజకీయ నేతలు వ్యవహరిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులేకాదు నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయం కాకపోయినా రానురాను శృతిమించి పరాకాష్టకు చేరుకోవడం ఆవేదనేకాదు ఆందోళన కలుగుతున్నది. తెలంగాణలో గురువారం జరగనున్న మునుగోడు ఉప ఎన్నిక ప్రచార సెగలు, పొగలు గ్రామాలను చుట్టుముట్టేశాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అన్ని మార్గాలను అవలంబిస్తున్నారు. ఆపద మొక్కులు మొక్కుతున్నారు. ఆ ఉప ఎన్నికలో పంపిణీ చేస్తున్న డబ్బు, ఏరులైపారుతున్న మద్యం, ముఖ్యంగా కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదులకే విస్మయం కలిగిస్తున్నది. అసలు ఇది ప్రజాస్వామ్యమా?పైసల స్వామ్యమా! అనే అనుమానం కలుగుతున్నది. కొందరు చోటామోటా నాయకులను వారివారి స్థాయిలను బట్టి ధర నిర్ణయించి కొనుగోలు చేసే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. బుజ్జగింపుల పర్వంలోనే కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు వార్తలు అందుతున్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలుగా రికార్డు సృష్టించబోతున్నట్టు చెపుతున్నారు. ఇప్పటికే ఇరువైకోట్ల రూపాయల నగదుకు పైగా పట్టుబడింది. వెదజల్లుతున్న దాంట్లో ఇదిఅత్యంత స్వల్పంగా చెబుతున్నారు. మద్యం, మాంసం అమ్మకాలు మూడు నాలుగు రెట్లు పెరిగిపోయాయి. అక్కడ అయిదువందలు,రెండువేలనోట్లు తప్ప వంద,రెండువందల నోట్లు కన్పించడంలేదు. చిల్లరకు కొరత ఏర్పడింది. నోట్లకట్టలు విప్పినంత సేపు కూడా ఉండడం లేదని ఓ నాయకుడు వాపోతున్నాడు. ఎన్నికల ప్రక్రియపూర్తి అయ్యేసరికి దాదాపు అన్ని పార్టీలు కలిపి దాదాపు ఐదువందల కోట్ల రూపాయలు వెచ్చించవచ్చని అంచనా. ఎన్నికల సంఘం ఎన్ని హెచ్చరికలు చేసినా, మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెడుతున్నా ఇవేమీ ఆగడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా ఏమాత్రం భయ భక్తులు లేకుండాపోయాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటం, వీటన్నింటికంటే ప్రధానంగా కొందరు పోలీసు అధికారులతో సహా సీనియర్ అధికారులు మరికొందరు రాజకీయనేతలతో మమేకం కావడమే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనేఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగాతెలంగాణ రాష్ట్రంలో మొత్తంపదహారువందల నలభై తొమ్మిది కేసులు నమోదుకాగా అందులో శిక్షపడింది ఇరవై శాతానికి మించి దాటలేదు. ప్రతి ఎన్నికల సందర్భాల్లో ఇదే పునరావృతం అవుతున్నది. చట్టాల్లో కొన్ని లోపాలు ఉన్నమాట వాస్తవమే కావచ్చు. మారిన కాలానుగుణంగా చట్టాలను కూడా మార్చాల్సిన అవసరం ఉంది. ఉన్న చట్టాలను ఏమాత్రం అమలు చేస్తున్నారు?సభలు నిర్వహించాలంటే ఇప్పుడు ఖర్చు కోట్లల్లోకి చేరింది. ఇప్పుడు తాజాగా తెలంగాణలో బుధవారం రాత్రి నలుగురు ఎమ్మెల్యేలను కొనేందుకు దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలు వెచ్చించేందుకు సిద్ధమైన బాగోతం ఒకటి వెలుగుచూసింది. అయితే ఇందులో నిజానిజాలు తేలాల్సి ఉంది. వీటన్నింటికంటే మించి లోపభూయిష్టంగా ఉన్న ఫిరాయింపుల చట్టాన్ని సమగ్రంగా మార్చాల్సిన అవసరం ఉంది. మూకుమ్మడిగా

### ఒక్క మాట

కాని, ఒకరిద్దరుగా పార్టీమారినా అంతకు ముందున్న పార్టీ ద్వారా ఎన్నికైనా, లభించిన పదవులన్నింటికి రాజీనామా చేయాలి. అంతేకాదు ఐదేళ్ల కాలపరిమితికి ఎన్నికైన పదవికి మధ్యలో రాజీనామ చేస్తే ఆ నేతను ఐదేళ్లో, పదేళ్లో ఏపదవికి పోటీచేయడానికి వీల్లేకుండా అనర్హత వేసే విధంగా చట్టం రూపొందించాలి. ఆ ఉప ఎన్నిక నిర్వహణకు అయ్యే ఖర్చు ఆయన వద్ద నుండే వసూలు చేయాలి. అంతేకాదు పార్టీ ఫిరాయింపులలో స్పీకర్ నిర్ణయం కీలకంగా మారింది. అందులో కూడా మార్పులు తీసుకురావాలి. ఇలాంటి కఠినతరమైన చట్టాలు తేస్తే తప్ప ఈ కప్పదాట్లను నిరోధించలేం. ప్రస్తుతం వెలుగుచూసిన ఎమ్మెల్యేల కొనుగోళ్ల డ్రామా వ్యవహారం పరిశీలిస్తే రాజకీయాల్లో నైతిక విలువలు ఎంతటి పతనావస్థకు చేరుకున్నాయో అర్థంఅవుతాయి. అన్నింటికంటే ముఖ్యంగా దర్యాప్తులో డొల్లతనం,పోలీసువ్యవస్థ సామర్థ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఎందరో న్యాయనిపుణులున్నారు, సలహాదారులు న్నారు. నేరం రుజువు చేయలేకపోతే పోయారు. అందుకు ఎన్నో కారణాలుండవచ్చు. విచారణలో జాప్యం,సాక్ష్యాలు సహకరించకపోవడం, కొన్ని సందర్భాల్లో ఫిర్యాదుదారుడే నిందితులతో రాజీపడడం లాంటి కారణాలు ఎన్నో ఉండవచ్చు. రిమాండ్ రిపోర్టే చట్ట పరిధిలో లేకపోతే ఏమనుకోవాలి?ఎవరిని నిందించాలి.?లోపం ఎక్కడ ఉంది?ఎమ్మెల్యేల కొనుగోళ్ల ఆరోపణ కేసులో నిందితులను రిమాండ్‌కు పంపడానికి న్యాయమూర్తి నిరాకరించారంటే ఎంత అస్తవ్యస్తంగా రిమాండ్ రిపోర్టు తయారు చేశారో అర్థం అవుతుంది. ఇక ఆ విషయం అలా వదిలిపెడితే ఇంత బాహాటంగా ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తూ అటు ఓటర్ల, ఇటు నాయకుల అమ్మకాలు, కొనుగోళ్లు జరుగుతుంటే ఎలక్షన్ కమిషన్ ఏంచేస్తుందనే ప్రశ్న ఉదయించక తప్పదు. ఒక్క మునుగోడేకాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా అదేపరిస్థితి. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలుప్రాణం వంటివి. కానీ వాటిని రాను రాను ఇలా ఖరీదైన వ్యాపారంగా మార్చివేశారు. సంపన్నుల గుత్తసొత్తుగా రూపాంతరం చెందాయి. ఓట్లకు, నేతలకు వెలకట్టి ఇచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. అందుకే మన పెద్దలు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలో చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ప్రచారం ఎలా చేయాలి? ఎంత ఖర్చుపెట్టాలి? ఎన్నివాహనాలు వాడాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? తదితర విషయాలు స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. ఇంత పకడ్బందీగా నియమావళి ఉందన్న విషయం చాలా కాలం వరకు దేశంలో అధికశాతం ప్రజలకు తెలియదు. కానీ చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌గా శేషన్ నియామకం జరిగిన తర్వాత కమిషన్‌కు ఎక్కడలేని గుర్తింపు ప్రాముఖ్యత వచ్చింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా, నీతి నిజాయితీతో నిర్భయంగా వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంత పకడ్బందీగా చేయవచ్చునో ఆయన మాటలతో కాకుండా చేతల్లో చూపించారు. కొమ్ములు తిరిగిన నాయకులకు చెమటలు పట్టించారు. కొందరి నాయకులకు అయితే పగటిపూటే కలలు తెప్పించారు. కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితి. ఏతప్పు చేస్తే ఏమూల నుండి కనిపెట్టిచర్యలకు ఒడిగడతారో అనే భయం అభ్యర్థులతోపాటు వారిని బలపరుస్తున్న అనుచరుల్లో నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోకపోతే తమ ఉద్యోగాలకే ముప్పు వస్తుందనే భయం అధికారులకు కూడా కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రాజకీయ నేతలపై చర్యలు తీసుకోవడానికి ఇదే అధికారులు ఆనాడు వెనుకాడలేదు. అయితే శేషన్ తర్వాత అంత తీవ్రస్థాయిలో వ్యవహరించలేకపోయినా క్రమేపీ తగ్గుతూ పాత పరిస్థితిని తెచ్చిపెట్టారేమోననిపిస్తున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాజకీయ వ్యవస్థమీదనే విరక్తి కలుగుతుంది. పరిపాలనా వ్యవస్థపై అవిశ్వాసం పెరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. ●

# నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్న పాఠశాలలు


కామిడి సతీష్‌రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని పాఠశాలల ఖాతాల్లో నిల్వ ఉన్న నిధులను విద్యాశాఖ వెనక్కి తీసుకోవడంతో ప్రధానోపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సంవత్సరాలుగా పాఠశాలల ఖాతాల్లో ఉన్న నిధులను గత విద్యాసంవత్సరం మార్చి, ఏప్రిల్ చివరిలో విద్యాశాఖ వాపసు తీసుకుంది. వీటిని వినియోగించుకునే అవకాశం లేకపోవడంతో వెనక్కుపంపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో విద్యాశాఖ అధికారులు రూ.వందల కోట్ల నిధులు వాపసు చేశారు. అధిక ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత నిధులు నిరుపయోగంగా ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. పాఠశాలలు ప్రారంభమై సుమారు ఐదు నెలలు అవుతున్నా నిధుల కేటాయింపు విషయంపై స్పష్టత రాకపోవడంతో ప్రధానోపాధ్యాయులు బడి నిర్వహణపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని జిల్లాల్లో వేలాది ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలున్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు,ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిల్లో లక్షలాదిమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. బడుల నిర్వహణకు ప్రతియేటా రెండు విడతల్లో ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేస్తుంది. అన్నిజిల్లాలో రెండు సంవత్సరాలకు సంబంధించిన నిధులు వినియోగించని పాఠశాలలకు గ్రాంటు మొత్తాలు ఖాతాలో పడి ఉండడంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలుతీసుకుంది. బ్యాంకుల్లో నిల్వఉన్న నగదు మొత్తానికి వడ్డీకూడా జమచేస్తారు. ఈ లెక్కన అన్ని జిల్లాల్లోని అన్ని పాఠశాలలకు కలిపి రూ.వందల కోట్లు ఉన్నట్లు సమగ్రశిక్ష అధికారులు గుర్తించారు. ఏళ్లుగా నిధులు ఉన్నా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నా అధిక పాఠశాలలో వినియోగానికి నోచుకోలేదు. కొన్ని చోట్ల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీచైర్మన్లు, సభ్యుల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయనీ ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఒకటో తరగతి నుంచి పదో తరగతివరకు ఉన్న పాఠశాలలకు గ్రాంటువిడుదల చేస్తుంది. ఒకటి నుంచి 30లోపు విద్యార్థులున్న పాఠశాలలకు రూ. 12,500. 31 నుంచి 250 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 25వేలు. 251 నుంచి 500 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 50వేలు. 501 నుంచి 750 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 75వేలు. 751కి పైబడి విద్యార్థులున్న పాఠశాలలకు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం గ్రాంటు విడుదల చేస్తుంది. ప్రతి విద్యాసంవత్సరం నవంబరు మాసంలో మొదటి విడత, మార్చి మాసంతో రెండవ విడత గ్రాంటు మంజూరు అవుతుంది. ప్రభుత్వం ప్రతియేడాది విడుదల చేసినగ్రాంటును వినియోగించుకోవడానికి అవసరమైన మార్గదర్శకాలను సూచించింది. ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు అవసరమైన చాక్‌పీసులు, డస్టర్లు, రిజిష్టర్లు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం లెక్కల జిరాక్సులు,రిపబ్లిక్ డే, స్వాతంత్ర్య దినోత్సవం, ఇతర జాతీయ దినోత్సవాల సందర్భంగా ఉత్సవాలు నిర్వహణకు, పాఠశాలకు అవసరమైన సందర్భాల్లో సున్నాలు వేయడం,చిన్న చిన్న మరమ్మతులకు సంబంధిత గ్రాంటునుంచి నిధులు వినియోగించుకునే అవకాశాలున్నాయి. విద్యాసంవత్సరం చివర్లో నిధులు విడుదల చేయడంతో కొన్ని పాఠశాలల్లో ఖర్చు చేయలేకపోతున్నారు. నిధులు వచ్చిన తర్వాత తీసుకోవచ్చులే అని ముందుగా ప్రధానోపాధ్యాయులు సొంత డబ్బులు వెచ్చిస్తున్నారు. నిధులువచ్చిన తర్వాతవాటిని తీసుకోవాలని అనుకుంటే కొందరు ఎస్ఎంసి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాఠశాల నిర్వహణకు అవసరమైన నిధులవ్యయం ప్రధానోపాధ్యాయులకు కష్టతరంగా మారుతోంది. దీనికితోడు ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో గల పాఠశాలగ్రాంటు నిర్వహణ బ్యాంకు ఖాతాలకు ప్రధానోపాధ్యాయుల, ఎస్ఎంసి చైర్మన్లు రద్దు చేసుకున్నారు. కొత్త ఖాతాలను తెరవడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో ఎక్కువగా కెనరా బ్యాంకులో ఈసారి ఖాతాలు తెరిచారు. ప్రభుత్వపాఠశాలల నిర్వహణకు అవసరమైన గ్రాంటు సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి. గ్రాంటు లేకపోవడం వల్ల ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల నిర్వహణ కష్టతరంగామారుతోంది. చిన్న చిన్న సమస్యలకు నిధులవ్యయం తలనొప్పిగా తయారైంది. ప్రస్తుత విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం గ్రాంటుమంజూరు చేయలేదు. అనేక జిల్లాల్లోని పాఠశాలల్లో గత యేడాది కెనరా బ్యాంకులో ప్రధానోపాధ్యాయులు, యస్ఎంసి చైర్మన్‌తో సంయుక్తంగా ఖాతా తెరవడానికి ఫొటోస్, అప్లికేషన్స్ సమర్పించారు. డబ్బులు మాత్రం జమకాలేదు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జేబులనుండి సొంత డబ్బులుఖర్చుపెడుతూ ఉన్నారు. ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో బ్యాంక్ అకౌంట్ తెరచిన వారి అకౌంట్‌లో డబ్బులు జమచేయాలి. ●

# గవర్నర్ వ్యవస్థ కేంద్రం చేతిలో కీలుబొమ్మ?

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

భారత రాజ్యాంగం ప్రకారం గవర్నర్ వ్యవస్థ కేవలం నామమాత్రపు అధికారాలు గల అలంకార ప్రాయమైన పదవి మాత్రమే. ముఖ్యమంత్రి అధ్యక్షతనగల మంత్రి మండలి సలహాల ప్రకారమే గవర్నర్ నడుచుకోవాలి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఇతర శాసనసభ సభ్యులు ప్రజల ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు. వారు ఉభయ సభల్లో ప్రజల సంక్షేమానికి ఉద్దేశించి బిల్లులను ప్రవేశపెట్టి, చర్చలుజరిపి మెజారిటీ సభ్యుల ఆమోదంతో పాస్ చేసిన వాటిని గవర్నర్ సంతకం కోసం పంపినప్పుడు, వాటిని గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించవలసిందే. ఏమైనా సందేహాలు వుంటే గవర్నర్ వాటిని నివృత్తి చేసుకోవచ్చు. లేదా తగిన సూచనలతో తిరిగి పునర్ విచారణ జరపమని శాసనసభకు తిప్పి పంపవచ్చు. సవరణలతో గానీ లేదా యధాతథంగా గానీ తిరిగి బిల్లును శాసనసభ ఆమోదిస్తే విధిగా గవర్నర్ ఆమోదం తెలపవలసిందే. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వారధిగా ఉండవలసిన ఉన్నత రాజ్యాంగంపదవి తరచుగా ఇలా వివాదాస్పదం కావడం శోచనీయం. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన చట్టం రాజ్యాంగ బద్ధంగా లేకపోతే కోర్టులు అవి చెల్లవని తీర్పులు ఇస్తాయి. అంతేగానీ గవర్నరు రాష్ట్ర ప్రభుత్వ బిల్లులపై తీర్పులు చెప్పడం తన విధికాదు. గవర్నర్ నేరుగా రాష్ట్రపతికి బాధ్యత వహిస్తాడు. అంతేకానీ కేంద్ర హోంమంత్రికో, ప్రధానమంత్రికో బాధ్యత వహించడు. కానీ ప్రస్తుత గవర్నర్లు పూర్వాశ్రమంలో తమ రాజకీయ పార్టీకి చెందిన వారే కావడంతో వారు స్వతంత్రంగా, స్వేచ్ఛగా పార్టీ విధేయతతో సంబంధం లేకుండా వ్యవహరించలేకపోతున్నారు. అందుకే గవర్నర్లు కేంద్ర హోం మంత్రిని, ప్రధానమంత్రిని కలిసి తగిన సూచనలతో, సలహాలతో నడుచుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ పార్టీ ప్రయోజనాల కోసం గవర్నరు వ్యవస్థను ప్రభుత్వ ఏజెంట్లుగా వాడుకుంటుంది. గవర్నర్ల నియామకం రాజకీయ పార్టీలకు అతీతంగా జరగాలి. ఆయా రంగాలలో సమాజ సేవకులను, మేధావులను, శాస్త్రవేత్తలను నియమించాలి. వారు నిష్పాక్షికంగా, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. ఉన్నత వ్యక్తిత్వంతో రాష్ట్ర ప్రథమ పౌరుడిగా నడుచుకోవాలని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గతంలోనే సూచనలు చేసింది. గవర్నర్లు రాజకీయ పునరావాసం కోసం, వృద్ధనాయకులను తమ ఏజెంట్లుగా కేంద్రం నియమిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెద్దనోరుతో పెడబొబ్బలు పెడుతూ గవర్నరు ఏకపక్ష నిర్ణయాలను విమర్శించిన



వారే తాము కేంద్రంలో అధికారంలోకి రాగానే గవర్నరు వ్యవస్థను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో గల రాష్ట్రాలను ఇబ్బందులు పెడుతున్నారు. తాజాగా కేరళలో ఎల్.డి.యఫ్.ప్రభుత్వం రూపొందించిన శాసన సభ ఆమోదించిన 'విశ్వవిద్యాలయ చట్ట సవరణ బిల్లు'పైసంతకం చేయకుండా, పునర్ సమీక్ష కోసం సభకు తిరిగి పంపకుండా తీవ్ర జాప్యం చేయడం, పైగా తన చర్యను ప్రశ్నిస్తే గవర్నర్ ఆరీఫ్ మహ్మద్‌ఖాన్ మంత్రులపై చర్య తీసుకుంటానని బెదిరిస్తున్నారు. నిజానికి రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆయనకు అలాంటి అధికారం లేదు. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఈ విషయం తెలియదా? తెలంగాణలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ శాసనసభ ఆమోదించిన 8 బిల్లులు సంతకం పెట్టకుండా గత ఆరువారాలుగా పెండింగ్‌లో పెట్టడం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. గతంలో కూడా తాను తలచుకుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టగలనని, తనకు విస్తృత అధికారాలు ఉన్నాయని వ్యాఖ్యానించడం 'ఇగో'ల సమస్యగా కనపడుతుంది. 1983లో ఆనాడు ఎన్టీరామారావును పదవి నుండి తొలగించి గవర్నర్ రామ్‌లాల్ అబాసుపాలు అయ్యాడు. అలాగే 2005లో బీహార్‌లో 'బూటాసింగ్' జార్ఖండ్‌లో 'సిబ్తైరజీ' తమకు లేని అధికారాలను ఊహించుకొని గవర్నర్ వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. అలాగే గత కొంతకాలంగా గోవా, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, ఉత్తరాఖండ్, కర్ణాటక, మేఘాలయ, బీహార్ గవర్నర్లు తీసుకున్న నిర్ణయాల పట్ల అనేక విమర్శలు వచ్చాయి. పశ్చిమబెంగాల్‌లో మమతాబెనర్జీకి ఆనాటి గవర్నర్ 'జగదీప్ ధన్ ఖడ్' వివాదాలు అందరికీ తెలిసిందే. నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేకు గవర్నర్ 'భగత్‌సింగ్ కోశ్యారీ' మధ్య తలెత్తిన వివాదం గవర్నరు పనితీరుపై విమర్శలువచ్చాయి. ఇప్పుడు తమిళనాడు, పంజాబ్ ముఖ్యమంత్రులు కూడా ఆయా రాష్ట్రాల గవర్నర్లతో నిత్య వివాదాలతో మునిగితేలుతున్నారు. కేంద్ర,రాష్ట్ర సంబంధాలలో కీలక పాత్ర వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నరు రాజ్యాంగబద్ధంగా నడుచుకొంటేనే ప్రజాస్వామ్యం గౌరవంగా మనగలుగుతుంది. గతంలో గవర్నర్ వ్యవస్థ పనితీరుపై అనేక సంస్థలు అనేక విలువైన సూచనలను చేశాయి. వాటిని ఆచరణలో పెట్టడంమంచిది. ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉన్నత అధికారులు విధిగా ప్రొటోకాల్ పాటించాలి. గవర్నరుకు ఇవ్వవలసిన గౌరవాన్నిచ్చితీరాలి. రాజ్యాంగపరమైన మర్యాదను,విధి,విధానాలను పాటించాలి. ముఖ్యమంత్రి రాష్ట్రపాలనకు సంబంధించిన రిపోర్టులను తప్పక గడువులోగా సమర్పించాలి. పదవులు, హోదాలు శాశ్వతం కాదు. పరస్పర గౌరవం, మానవతాసంబంధాలు ఎవరైనా పాటించాల్సిందే. ●

# మంత్రిగారూ ఇక ఆపండి..
# చింతన్ శివిర్‌లో హార్యానా 'హోం'పై
# అమిత్‌షా అసహనం

**చండీగర్, అక్టోబర్28:** పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్న సమావేశంలో హరియాణా హోంమంత్రి అనిల్ విజ్ ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నారు. మీ ప్రసంగం ఇక ఆపండి అని స్వయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయను హెచ్చరించాల్సి




వచ్చింది. విజన్ 2047కి సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేయడమే ప్రధాన అజెండాగా హరియాణ్యాలోని సూరజ్‌కుండ్‌లో కేంద్ర హోంశాఖ నేతృత్వంలో చింతన్ శివిర్‌ను నిర్వహిస్తున్నారు. దీనికి పలు రాష్ట్రాలు ముఖ్యమంత్రులు, హోంమంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రం తరపున మంత్రి అనిల్ విజ్ ప్రసంగించారు. ఆయనకు ఇచ్చిన సమయం అయిదు నిమిషాలు. అయితే ప్రసంగం ప్రారంభమైన కొద్దిసేపటికే అది కాస్త దారి మళ్లింది. హరియాణా చరిత్ర, హరిత విప్లవం, ఆటల్లో ఆ రాష్ట్రం సాధించిన విజయాలు, ఆయన ప్రతివారం నిర్వహించే గ్రీవెన్స్ డే గురించి మాట్లా డుకుంటూ పో యారు. ఆయనకు కొంచెం దూరంలో కూర్చున్న అమిత్ షా ఆయన మాటలను జాగ్రత్తగా విన్నారు. కానీ అప్పటికే గడువు ముగిసి పోయింది. దాంతో ఇక ముగించాలని ఆయనకు సూచించారు. కానీ అనిల్ మాత్రం మాట్లాడుతూనే ఉన్నారు. తర్వాత షా మైక్ తట్టి శబ్దం చేశారు. అయినా లాభం లేకపోయింది. అనిల్ జీ మీకిచ్చిన అయిదు నిమిషాలు పూర్తయింది. మీరు ఇప్పటికే ఎనిమిదిన్నర నిమిషాలు మాట్లాడారు. మీ ప్రసంగాన్ని ముగించండి. సుదీర్ఘంగా మాట్లాడేందుకు ఇది వేదిక కాదు అని కాస్త గట్టిగానే చెప్పారు. అయితే రాష్ట్ర మంత్రి మరికొంచెం సమయం అడిగారు. అందుకు అనుమతివ్వగానే విజయాల చిట్టా మొదలుపెట్టారు. దీంతో కేంద్ర మంత్రి అసహనానికి గురయ్యారు. అనిల్‌జీ నన్ను క్షమించండి. ఇది సరికాదు. ముగించండి అని చెప్పారు. అయినా ప్రసంగాన్ని కొనసాగించారు. దీంతో ఇకచాలు ఇక ముందుకెళ్దాం అని మరో అవకాశం ఇవ్వకుండా అమిత్ షా ఆయన ప్రసంగాన్ని కట్ చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని హరియాణా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అప్రమత్తమయ్యారు. ఆయనకిచ్చిన సమయంలో కేవలం మూడు నిమిషాలు మాత్రమే వినియోగించుకున్నారు.

# వన్‌నేషన్ వన్ పోలీస్ యూనిఫాం



## రాష్ట్రాలపై ఏకపక్షంగా రుద్దబోం
## చింతన్-శిబిర్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దేశవ్యాప్తంగా పోలీస్ శాఖకు ఒకే యూనిఫామ్ ఉండాలన్న లక్ష్యంతో వన్ నేషన్ వన్ యూనిఫాం విధానం అమలుకు తీసుకురావాలని ప్రధానిమోడీ సూచించారు. విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఫరీదాబాద్‌లో జరుగుతున్న చింతన్‌శివిర్ సమావేశాల్లో వర్చువల్‌గా ప్రసంగించిన మోడీ నక్సలిజం ఏరూపంలో ఉన్నా నిర్మూ లించాల్సిందేనని, నక్సల్స్ తుపాకులు, అవసరమైతే పెన్నులు కూడా పట్టుకోవచ్చన్నారు. యువతను నక్సలైట్లు తప్పుదారిపట్టిస్తున్నారన్నారు. దేశ సమైక్యతకు భంగం వాటిల్లచేసే శక్తులను సమైక్యంగా మట్టుబెట్టాల్సిన అవసరం ఉందని, యువత భావజాలాన్ని తప్పుదోవ పట్టించేశక్తులపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. రాష్ట్రాలు ఎక్కడ ఏ సంఘటన జరిగినా తక్షణమే పరిశీలించాలని సూచించారు. న్యాయం, రాజ్యాంగం, చట్టం వంటి వాటిపై పూర్తి అవగాహనను పెంపొందించాలన్నారు. సెక్యూరిటీ దళాలు అలాంటిశక్తులను గుర్తించి తక్షణమే ఏరిపారేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఇకపై వన్‌నేషన్ వన్ పోలీస్ యూనిఫాం ఉండాలని సూచించారు. రాష్ట్రాలు ఇందుకు సంబంధించి కసరత్తులుచేయాలని, అయితే కేంద్రం భావాలను రాష్ట్రాలపై రుద్దలేమని ఆయన అన్నారు. పోస్ట్‌బాక్స్ తరహాలో ఒకే గుర్తింపు ఉండాలన్న లక్ష్యంతోనే పోలీస్ యూనిఫాంలు కూడా అంతర్జాతీయంగా గుర్తింపుపొందాలని అన్నారు. సోషల్ మీడియాను తక్కువ అంచనా వేయవద్దని మోడీ తెలిపారు. బోగస్ వార్తలవల్ల అలజడిపెరుగుతుందని అన్నారు. రిజర్వేషన్ల సమస్యల్లో ఇలాంటి బోగస్ వార్తలు హింసను ప్రేరేపించిన అంశాన్ని గుర్తుచేసారు. పదివనరులనుంచి వార్తాసేకరణ జరిపేముందు పరిశీలనచేయాలని కోరారు. బోగస్ వార్తల సమాజాన్ని కట్టడిచేసేందుకు సాంకేతిక విజ్ఞాన వ్యవస్థను పెంపొందించాలనికోరారు. ఉగ్రవాదంపై పోరుపరంగా మోడీ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడిచట్టం మంచి ఫలితాలిచ్చిందని, ఉగ్రవాదంపై పోరునకు దర్యాప్తు సంస్థలకు ఎంతోమేలు జరుగుతోందన్నారు. అభివృద్ధిపరంగా దేశంలో ఎన్నోసవాళ్లను ఎదుర్కొంటున్నదని, కొన్ని శక్తులు ముందు నిన్ను పరిహాసిస్తాయని, అయినా కూడా మీరు ప్రగతిపథంలో వెళితే వారంతా నిన్ను శత్రువులా చూడటం ప్రారంభిస్తారన్నారు. వీరంతా కూడా ఉత్పత్తిరంగంలోకాని, మరే ఇంతర రంగంలోకానీ భారత్ అభివృద్ధిచెందడం ఓర్వలేరని అన్నారు. ఇపుడు వారంతా ఆలోచించుకోవాలని, భారత్ ఒక ఉత్పత్తిరంగ హబ్‌గా మారుతున్నదని గుర్తుచేసారు. ఇపుడు మన ఉత్పత్తులు అన్నీ కూడా ఎక్కడకు వెళుతున్నాయి? ఇలాంటి శత్రువుల వల్ల ప్రగతికి ఎట్టిపరిస్థితుల్లోను ఆటంకాలు రాకూడదని అన్నారు.

## ప్రపంచదేశాల్లో ఆగని కరోనా వ్యాప్తి
## 63.47 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు
### 65.89 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 28:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ విస్తరిస్తోంది. రోజురోజుకూ కొత్తకేసులు నమోదవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 63.47 కోట్లమందికికరోనాసోకి వారిలో 65.89 లక్షలమంది చనిపోయారు. మరో 36,157 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.39 లక్షలమంది చనిపోయారు. మరో 7732 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.66 కోట్లమందివరకూ కోలుకోగా మరో 55.12 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.77 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.51 లక్షలమంది చనిపోయారు. మరో 7762 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.31 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 30.25 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.33 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.86 లక్షలమంది చనిపోయారు. మరో 9515 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.69 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.66 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.32 లక్షలమందిచనిపోయారు. మరో 10,147 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,27,974 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,57,795 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,08,796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో ఇప్పటివరకూ 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,560 మందిచనిపోయారు. మరో 1.23 కోట్లమందిరికవరీకాగా 2,44,055 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు.

## మోడీ గొప్ప దేశభక్తుడు
## ప్రశంసించిన రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, అక్టోబరు 28:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీపై ప్రశంసల జల్లు కురిపించారు. నరేంద్ర మోడీ దేశభక్తుడని, ఆయన నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. భారత ప్రధాని మేకిన్ ఇండియా ఆలోచన ఆర్థికంగా, నైతికంగా ఎంతో గర్వించదగినదని, మోడీ గొప్ప విజన్ ఉన్న నాయకుడు అంటూనే భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనుసరిస్తున్న స్వతంత్ర విదేశాంగ విధానాన్ని ప్రశంసించారు. నరేంద్రమోడీ ప్రధాని అయినప్పటి నుంచి భారత్ అన్ని రంగాల్లో శక్తివంతం అవుతుందన్నారు. మాస్కోలో జరిగిన ఒక కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ, అనేక అంశాలపై స్పందించారు. ప్రపంచ రాజకీయాల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. బ్రిటీష్ కాలం నుంచి ఆధునిక రాజ్యంగా మారడంలో విపరీతమైన పురోగతిని సాధించిందని అన్నారు. భారత్‌లో రష్యాకు ఎలాంటి సమస్య లేదని, అన్ని విషయాల్లో పరస్పరం సహకరించుకుంటున్నట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కోరినట్లుగా ఎరువుల సరఫరాను పెంచామని, ఇది భారత్‌లో వ్యవసాయ రంగ ప్రగతికి ఎంతోఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం భారత్‌కు 7.6 రెట్లు అదనంగా ఎరువులు అందిస్తున్నామన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్‌ఎంతో గర్విస్తోందని, ఆ దేశ భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉంటుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. భారత్‌తో రష్యాకు ప్రత్యేకమైన బంధాలున్నామని పుతిన్ పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య బలమైన స్నేహం ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య ఎప్పుడూ ఏ సమస్య కూడా రాలేదని, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ఇరు దేశాలు సహకరించు కుంటున్నాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా రెండు దేశా లు ఇదే అనుబంధాన్ని కొనసాగిస్తాయని పుతిన్ అన్నారు. ఉక్రెయిన్‌పై అణ్వాస్త్రలను ప్రయోగించాలన్న ఉద్దేశం తమకు లేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పష్టం చేశారు. ప్రపంచంపై ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు పశ్చిమ దేశాలు సాగిస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఉక్రెయిన్ సంక్షోభం తలెత్తిందన్నారు. ఇతర దేశాలపై తమ పెత్తనం సాగించేందుకు ప్రమాదకరమైన, క్రూరమైన ఆట ఆడుతున్నాయంటూ అమెరికా సహా దాని మిత్రపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జి 20 సదస్సు సైడ్‌లైన్స్‌లో
## మోడీ, రిషి సునాక్ ప్రత్యేక భేటీ ఖరారు

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ప్రధాని నరేంద్రమోడీతో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ భేటీ ఖరారైంది. ఇండోనేషియాలోని బాలిలో నవంబర్‌లో జరగనున్న జి 20 లీడర్‌షిప్ సదస్సు సందర్భంగా సైడ్‌లైన్స్‌లో ప్రత్యేకంగా భేటీ కావాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. దీనిపై బ్రిటన్ ప్రధానమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ీ గొప్ప ప్రజాస్వామ్య దేశాలైన భారత్, బ్రిటన్‌లు ప్రపంచ ఆర్థిక శక్తులుగా బలోపేతమయ్యేందుకు కలిసికట్టుగా పని చేయాలని అధినేతలు అంగీకరించారు.



ఇండోనేషియాలో జరిగే జి 20 సదస్సులో వీరిరువురూ చర్చలు జరుపుతార్ను అని ఆ ప్రకటన పేర్కొన్నది. బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రధాని మోడీ గురువారం ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఫోన్ సంభాషణలో ఇరువురు నేతలు ఇరు దేశాల వ్యూహాత్మక సంబంధాలపై చర్చించుకున్నారు. ఇరు దేశాల మధ్య ీ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ల్(ఎఫ్‌టిఎ) విషయంలో విధి, విధానాల ఖరారుపై త్వరగా ఓ తుది నిర్ణయానికి రావాల్సి ఉందని ఇరువురు నేతలు అంగీకరించారు.

ఈ ఒప్పందం దీపావళికి ముందే జరగాల్సి ఉండగా, బ్రిటన్‌లో రాజకీయ నాయకత్వం విషయంలో అస్థిరత నెలకొనడంతో ఆ దిశగా జరగాల్సిన కసరత్తు నిలిచిపోయింది.



## దక్షిణ ఫిలిప్పీన్స్‌లో వరదల బీభత్సం
## 31 మంది మృతి, మరికొందరి ఆచూకీ గల్లంతు

**కోటాబాటో(ఫిలిప్పీన్స్,అక్టోబరు 28:** దక్షిణ ఫిలిప్పీన్‌ప్రావిన్స్‌లో సంభవించిన ఆకస్మిక వరదలు, కుంభవృష్టి వర్షాల కారణంగా 31 మంది చనిపోయారు. మరో తొమ్మిది మంది ఆచూకీ గల్లంతయింది. ఇప్పటికీ కొందరు నివాసితులు తమ ఇళ్లపైకప్పులపైనే నివసిస్తున్నట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. వరదనీటి ఉధృత ప్రవాహానికి కొందరు కొట్టుకునిపోయారని తేలింది. అలాగే కొండచరియలు విరిగిపడటం, బురద మట్టిచరియలు పడటం వల్లకూడా కొందరు ఆచూకీ గల్లంతయిందని తేలింది. అంతర్గత వ్యవహారాల మంత్రి ఐదు ముస్లిం స్వయంప్రతిపత్తి ప్రావిన్స్‌ల చీఫ్ అయిన నాగుయిబ్ సినారింబో మాట్లాడుతూ మాగ్యూందానావ్ ప్రావిన్స్‌లో మరింత నష్టం వాటిల్లిందని అన్నారు. రాత్రికి రాత్రే వరదనీరు ఉధృతంగా వచ్చిపడిందని, పర్వతశ్రేణుల దిగువప్రాంతాల్లో భారీ ప్రవాహంతో నదులు పొంగి ప్రవహించాయని సినారింబో తెలిపారు. శుక్రవారం ఉదయంనుంచి వర్షాలు కొంత తగ్గుముఖం పట్టాయని కొన్ని పట్టణాల్లో వరదలు కూడా తగ్గుముఖం పట్టినట్లు తెలిపారు. మేయర్లు, గవర్నర్లనుంచి వచ్చిన ఫిర్యాదులమేరకు 26మంది చనిపోయారని, ఇరుగుపొరుగు కోస్తా పట్టణాల్లోనే సంభవించినట్లు తెలిపారు. దాతు ఓడిన్ సినసువాత్, దాటు బ్లాహ సిన్‌సువాత్ మరో ఇతర ప్రాంతాల్లో ఈ మరణాలు సంభవించాయి. ఈ ప్రాంతాలన్ని కూడా మాగ్యూయిన్‌దానావ్ ప్రావిన్స్‌లోనే ఉన్నాయి. లోతటు ప్రాంతాల గ్రామాల్లో వరదనీరు మరింత ఉధృతంగా ప్రవహిస్తున్నదని, ప్రజలు తమ ఇళ్లపైకప్పులపైకి చేరుకుని రక్షణకోసం అల్లాడుతున్నారని తెలిపారు. వీరందరినీ ఆర్మీ, పోలీస్, వలంటీర్లు రక్షించారని సినారింబో చెప్పారు. 180 కిలోమీటర్ల వేగంతో తుపాను సంభవించింది. ఉత్తర సమర్‌ప్రావిన్స్‌లో గంటకు 85 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచినట్లు వాతావరణశాఖప్రకటించింది. రాజధాని మనీలాలోని కొన్ని ప్రాంతాల్లోకూడా తుపాను ప్రభావం కనిపించింది. చేపలవేట, రవాణా పడవలు వెళ్లేందుకు వీలులేదని ఆదేశాలు జారీచేసారు.

## భిల్వారాలో ఆడపిల్లల వేలంపై మహిళా కమిషన్ ఫైర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** అప్పుల చెల్లింపులకు ఆడపిల్లలను వేలం వేసిన ఉదంతం రాజస్థాన్ భిలావర్ జిల్లాలో వెలుగు చూసింది. ఈ ఉదంతంపై వచ్చిన ఆరోపణలతో రంగంలోకి దిగిన జాతీయ మహిళా కమిషన్ చెల్లింపుల పేరుతో నిర్భంధంలో ఉన్నవారిని విడుదల చేయించింది. భిల్వారాలో చాలా చోట్ల రుణాల చెల్లింపుకు ఆడపిల్లలను వేలం వేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయని మీడియా వెల్లడించిందని మహిళా కమిషన్ పేర్కొంది. అమ్మాయిల అమ్మకాలు స్టాంప్ పేపర్ల ద్వారా జరుగుతున్నాయని వివిధ రకాల నివేదికలు వెల్లడించాయన్నారు. కొన్ని కేసుల్లో అయితే కులపంచాయతీల్లో వారి తల్లులపై అత్యాచారం చేసేందుకు కూడా సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్నారు. ఇంతటి భయంకరమైన వివాదంపై మహిళా కమిషన్ రెండు బృందాలు పరిశీలన చేపట్టాయని,దారుణమైన ఈ నేరంపై తక్షణమే స్పందించాలని జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖా శర్మ రాజస్థాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి లేఖ రాసారు. ఈ దారుణ సంఘటనపై పూర్తి వివరాలతో పాటు ఈ ఉదంతాలపై ఎటువంటి చర్య తీసుకుంటున్నారో పూర్తి వివరాలతో నాలుగు వారాలతో లోపు నివేదిక ఇవ్వాలని రాజస్థాన్ ప్రభుత్వ కార్యదర్శిని జాతీయ మానవహక్కుల కమిషన్ ఆదేశించింది. గ్రామపంచాయతీలు, పంచాయతీరాజ్ చట్టాలు మహిళలు, బాలికల హక్కులకు ఎటువంటి భరోసా కల్పిస్తున్నాయో రాష్ట్ర ప్రభుత్వం తెలపాలని కమిషన్ పేర్కొంది. ఈ వివాదాలకు పాల్పడిన నిందితులపై సంబంధిత సెక్షన్‌ల ప్రకారం తక్షణమే అరెస్టు చేసి వారిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని కమిషన్ రాజస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను ఆదేశించింది. అదేవిధంగా ఈ వివరాలతో ఒక కాపీని భిల్వారా సూపరింటెండెంట్ పోలీస్‌కు కూడా పంపించినట్లు చెప్పారు. బాలల హక్కుల రక్షణ, బాలల హక్కుల జాతీయ కమిషన్ చైర్‌పర్సన్ ప్రియాంక కనూంగో ఈ వివాదాలపై పూర్తి స్థాయి సమీక్షకు నవంబర్ 7న భిలావర్‌లో పర్యటిస్తారన్నారు. ఈ వివాదాలతో ఎన్నో గ్రామాలు, అనేక మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనుంగో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆడపిల్లల అమ్మకాల వివాదాన్ని రాజస్థాన్ మంత్రి ప్రతాప్ ఖచారియావాస్ ఖండించారు. ఆడపిల్లలను వేలం వేసి అమ్మటం రాష్ట్రంలో జరగలేదని, ఈ విషయంపై నిజాలు తేలాల్సి ఉందని ఖచారియా అన్నారు. ఈ వివాదాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ మొదట పోలీసులతో విచారించాలన్నారు. అప్పుల చెల్లింపు లావాదేవీలకు సంబంధించి 8 నుండి 18 ఏళ్ల వయసు ఆడపిల్లలను వేలం వేసి అమ్ముతున్నారన్న ఉదంతాన్ని ఒక హిందీ దినపత్రిక అక్టోబర్ 25 న వెల్లడించింది. అందుకు నిరాకరించిన వారి తల్లులపై అత్యాచారాలు జరగడాన్ని కుల పంచాయతీల్లో సెటిల్మెంట్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయని కూడా ఆ పత్రిక పేర్కొంది.

వేలంలో కొన్న ఆడ పిల్లలను ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్, ముంబయి, ఢిల్లీలకు తరలించడమే కాక విదేశాలకు కూడా పంపి స్తున్నారని పత్రికలో ప్రత్యేక కథనం వెలుగు చూడటంతో ఈ వివాదం మరింత రాజుకుంది.



### దీపావళి బాణసంచాతో
## పెరిగిన కాలుష్యం

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దీపావళిరోజున దేశంలో వాతావరణ కాలుష్యం అంచనాలు దాటేసింది. పిఎం.2.5 కాలుష్యం వల్ల సిఒ, ఎన్‌హెచ్3, ఎన్ఒ, ఎన్ఒ2, ఎస్ఒ2 స్థాయిలు మరింతగాపెరిగాయని కాలుష్య నివారణ మండలి అంచనావేసింది. ఇప్పటికే దీపావళిరోజున వివిధ బాణాసంచాల కాల్పులపై నిషేధం, కొన్ని రాష్ట్రాల్లో కఠిన అంక్షలు కూడా అమలుచేసారు. భారత్‌లోని ఉత్తర ప్రాంతాల్లోని నగరాలు, దక్షిణ,పశ్చిమ రాష్ట్రాల్లోరికార్డుస్థాయిలో వాతావరణ కాలుష్యం పెరిగిందని అంచనాలునానయి. 2016లోనే చెస్ట్ రీసెర్చి ఫౌండేషన్ దీపావళి సామగ్రి కాల్చడంపై వచ్చే వాతావరణ కాలుష్యంపై పరిశోధనలుచేసి హెచ్చరికలు కూడా చేసింది.

వీటివల్ల ఛాతి, ఊపిరి తిత్తులసమస్యలు కూడా పెరుగుతాయని తేల్చింది. అంతేకాకుండా ఇప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో జైలుశిక్షలు వంటి కఠిన శిక్షలు అమలవుతున్నా, 25వేలవరకూ జరిమానాలు విధిస్తున్నా సాంప్రదాయ వేడుకల్లో ఈ బాణాసంచాల కాల్పులు ఇప్పటికీ ఆగడంలేదు. జరిమానావేస్తే చెల్లిస్తాం అన్నట్లుగా వారి భావన పెరిగింది. మతసాంప్రదాయాలకు అనుగుణంగా కాలుస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంచూపిస్తున్నట్లు పరిశోధనల్లో తేలింది. మరింత కఠిన కార్యాచరన అవసరమని వివిధ రాష్ట్రాల కాలుష్యనివారణ మండళ్లకు కేంద్రం సూచనలు జారీచేసింది.

## యుపిలో విషాదం.. టీ తయారీలో పొరపాటు వల్ల ఐదుగురి మృతి

**మెయిన్‌పురి, అక్టోబరు28:** ఉత్తర్‌ప్రదేశ్ మెయిన్ పురిలోని ఓ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. టీ తయారు చేయడంలో జరిగిన ఓ పొరపాటు వల్ల ఐదుగురు చనిపోయారు. ఇంట్లో టీ తాగిన తర్వాత తీవ్ర అస్వస్థకు గురై ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి చెందిన ఘటన నాగ్లాకన్హాయి గ్రామంలో జరిగింది.

జిల్లా ఎస్‌పి కమలేశ్ దీక్షిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఘటనలో శివానందన్(35), ఆయన కుమా రులు శివంగ్(6), దివ్యాన్ష్(5), మామ రవీంద్ర సింగ్(55), పొరుగింటి వ్యక్తి సోబ్రాన్(42) చని పోయారు. టీ తాగిన అనంతరం వీరు ఐదుగురు అస్వస్థకు గురి కాగా, వీరందరినీ ఆస్పత్రికి తరలించారు.

అప్పటికే రవీంద్రసింగ్, శివాంగ్, దివ్యాన్ష్ ప్రాణాలు విడిచారు. సోబ్రాన్, శివానందన్‌లు చికిత్స పొందుతూ చనిపోయారు. శివానందన్ భార్య రమామూర్తి ఇంట్లో టీ చేస్తుండగా, ఆమెకు సహాయకుడిగా వెళ్లిన ఆమె కుమారుల్లో ఒకరు పొరపాటున టీ పొడికి బదులు పొలంలో పిచికారీ చేసే క్రిమిసంహారకాన్ని అందు లో వేశాడు. దాంతో, టీ విషపూరితమై ఈ విషా దానికి కారణమైనట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిం దని ఎస్‌పి తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2199, మృతులు 3
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,49,088

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2199 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,49,088కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,00,691 మంది కోలుకోగా 19,398మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,999కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,30,866కి చేరగా,79,80,696మంది వరకు కోలుకున్నారు.1,48,382మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,20,906కి చేరింది.అందులో 67,46,082మంది కోలుకున్నారు.71,370మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,388కి చేరింది.అందులో 40,26,177మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు.



## గిల్గిట్ బాల్టిస్తాన్, పిఒకెలు భారత్ పరిధిలోకి రావాల్సిందే
### జమ్ములో రక్షణమంత్రి రాజ్‌నాధ్ సింగ్

**జమ్ము, అక్టోబరు 28:** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తోపాటు గిల్గిట్ బాల్టిస్టాన్‌లు భారత్ పరిధిలోకి వచ్చినతర్వాతనే 1994 ఫిబ్రవరి 22వ తేదీన భారతపార్లమెంటులో చేసిన తీర్మానానికి సార్ధకత చేకూరుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ఇపుడు ఈసాహసయాత్రను చేపట్టామని, ఈ ప్రాంతాలన్నీ భారత భూభాగంలోకి వచ్చినతర్వాతనే వీటన్నింటినీ భారత్ తమభాగాలుగా ప్రకటించినప్పుడే ఆనాటి తీర్మానానికి సార్థకత చే కూరుతుందని తెలిపారు. పిఒకెతోపాటు గిల్గిట్‌బాల్టిస్టాన్ ఇతర ప్రాంతాలు ఆనాటి పాక్ గిరిజన దాడుల్లో హస్తగతంచేసుకుని అక్కడి భారతీయులపై హింసాకాండను నేటికీ కొన సాగిస్తున్నాయని, జమ్ముకాశ్మీర్‌పై మొసలి కన్నీరు కారుస్తూ, మానవహక్కుల ఉల్లంఘన అంటూ ప్రసంగిస్తున్న పాకిస్థాన్ వాస్తవానికి ఈ ప్రాంతంలోనే హక్కుల ఖననంచేస్తోందని రాజ్‌నాథ్ విమర్శించారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఇప్పటికీ ప్రజలు హింసకు లోన వుతున్నారని, ఈప్రాంతంలో అరాచక బీజాలను పాక్ నాటిందని అవి ఇప్పటికీ కొనసాగు తున్నాయన్నారు.

## జపాన్ ఆర్థికవ్యవస్థకు 200 బిలియన్ డాలర్ల ప్యాకేజి
### ప్రకటించనున్న ప్రధాని కిషిడా



**టోక్యో,అక్టోబరు 28:** జపాన్ కేబినెట్ భారీ ఆర్థిక ప్యాకేజిని ప్రకటించింది. 29 లక్షలకోట్ల యెన్‌లు అంటే సుమారు 200 బిలియన్‌డాలర్ల ప్యాకేజిని ప్రకటించింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణంను అధిగమించేందుకుగాను జపాన్ ప్రభుత్వం ఈప్యాకేజిని ప్రకటించింది. ధరల కట్టడి, ప్రజల జీవన వ్యయాలను తగ్గించడం వంటి వాటితోపాటు జపాన్ కరెన్సీ యెన్‌ను కట్టడి చేసేందుకు సైతం ఈ ప్యాకేజిని అమలుచేస్తోంది. జపాన్‌ప్రధాన మంత్రి కిషిడా ఇందుకు సంబంధించి సమగ్ర ప్రకటన చేయనున్నారు. జపాన్‌లో ద్రవ్యోల్బణం భారీ స్థాయికి పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగానే జపాన్‌లో కూడా ధరలు పెరిగాయి. డాలరుతో యెన్ చెలామణి మరింత క్షీణించింది. దీనితో దిగుమతులకు డాలర్ చెల్లింపులు కూడా భారం అయ్యాయి. కుటుంబీకులకు సబ్సిడీలు వంటివి ఈ ప్యాకేజిలో ఉన్నాయి. మసకబారుతున్న ప్రతిష్టను మరింత పెంపొందింపచేసుకునేందుకు కిషిడా ఈ ప్యాకేజిలో గృహావసరాలకు కేటా యింపులు ఎక్కువ పెంచారు. అధికార లిబరల్ డెమొక్రటిక్‌పార్టీ దక్షిణ కొరియా ఆధారిత యూనిఫికేషన్ చర్చి వంటి వాటితో సన్నిహిత సంబంధాలు కొన సాగించడంద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకతను తెచ్చుకుంది. దీనికితోడు మాజీ ప్రధాని షింజో అబే హత్యతర్వాత జులైనుంచి ద్రవ్యోల్బణం పెరుగుతూ వచ్చింది. ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను కట్టడి చేసేందుకు ప్రభుత్వ వ్యయంపై కోత విదించింది. కేంద్ర బ్యాంకులు ప్రపంచ వ్యాప్తంగా కూడా వడ్డీరేట్లు భారీగా పెంచు తున్నాయి. దశాబ్దాల గరిష్టస్థాయి ద్రవ్యోల్బణం కట్టడి పైనే అన్ని ప్రపంచ బ్యాంకులు దృష్టి పెట్టాయి. జపాన్ ద్రవ్యోల్బణం రేటు కూడా మూడుశాతంపెరిగింది. బ్యాంక్ ఆఫ్ జపాన్ తన బెంచ్‌మార్క్ వడ్డీరేట్లను 0.1శాతంగా ఉంచింది. 2016నుంచి ఈ విధానం అమలు చేస్తోంది. మొత్తం ప్యాకేజిలో ప్రైవేటు సెక్టార్ ఫండింగ్, ఆర్థిక ఉద్దీపనలు వంటివి 71.6 లక్షలకోట్లవరకూ ఉన్నాయి. అంటే 490 లక్షలకోట్ల డాలర్లవరకూ ఉన్నట్లు కిషిడా చెప్పారు.

45వేల యెన్‌లు అంటే 300 డాలర్లు చొప్పున ఒక్కొక్క కుటుంబానికి విద్యుత్, గ్యాస్ బిల్లులు, లక్ష యెన్‌లు అంటే 680 డాలర్లవరకూ గర్భిణీలకు కూపన్లు వంటివి అఈందించాలనినిర్ణయించింది. 200 బిలియన్ డాలర్ల వ్యయప్యాకేజి సప్లిమెంటరీ బడ్జెట్‌లో భాగమేనని, పార్లమెంటు అంగీకరించాల్సి ఉంటుందని తెలుస్తోంది. సత్వరమే కిషిడా తన బెయిలౌట్ ప్యాకేజిని ఆమోదింపచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆయనకు మద్దతురేటింగ్‌కూడా జులైనుంచి తగ్గుతోంది. ప్రజల్లో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీర్ఘకాలంగా యూనిఫికేషన్ చర్చితో ఉన్న సంబంధాలపై ధ్వజమెత్తుతున్నారు. ఈ సంస్థలకు భారీ ఎత్తున విరాళాలు ఇవ్వడంవల్లకూడా ఆర్థికపరమైన సమస్యలు ఎదురవుతున్నాయని, కుటుంబాలు విచ్ఛిన్నం కూడా అవుతున్నట్లు చెపుతున్నారు.

# ప్రభుత్వ సారథులే చట్టాలను అతిక్రమిస్తున్నారు

- మాజీ పిసిసి చీఫ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య
- కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీలకు చెందిన నేతలు



**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ప్రభుత్వాన్ని నడిపే వాళ్లే చట్టాలను అతి క్రమిస్తున్నారని, ప్రజాస్వామ్య విలువలు మంట గలుపుతున్నారని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా సిపిఎం నాయకుడితోపాటు మల్లేశంతో పాటు పలువురు నేతలు పార్టీలో చేరారన్నారు. చేరికలు ఉమ్మడి జిల్లా నుంచే కాదు, ప్రజల్లో వస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. ప్రభుత్వాన్ని నడిపే వాళ్లే చట్టాలను అతిక్రమి స్తున్నాన్నారు. ఫిరాయిం పులు మేము చేసి ఉంటే ఈ పార్టీలు పుట్టేవా అనానరు. ఇలాంటి రాజకీయ శక్తులను బొంద పెట్టాలన్నారు. రాజ్యాంగ బద్దంగా బడుగులకు అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎన్నికల సందర్భంలో ఈ ఎనిమిది సంవత్సరాలలో చేసిన పనుల గురించి ఎప్పుడైనా ఈ రాజకీయ పార్టీలు ఏమైనా మాట్లాడుతున్నాయా అని ప్రశ్నించారు. రాజకీయాలు మార్పు చెందాయని ఏడు ఎనిమిది రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు తిరిగిపోవడం ఎప్పుడు జరగలేదన్నారు. ఎన్నికల సమయంలో గుడిలో దండం పెట్టుకోవడం ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకోవడం తప్ప ఏం లేదన్నారు. ఆ పార్టీ ఈ పార్టీ డబ్బులు ఇస్తున్నారని వాస్తవాలను ప్రజలను తెలియాల్సింది, ఇవ్వాల్సింది, చేయాల్సింది చర్చకు రావడం లేదన్నారు. ఎన్నికల ప్రణాళికపై చర్చకు రావడం లేదన్నారు. దేశంలో బిజెపిని రాష్ట్రాల్లో ఏ విధంగా తీసుకురాగలిందని? 2014లో కాంగ్రెస్‌లో ఉన్న ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ ఏవిధంగా తీసుకోగలింది? 2018 తరువాత కాంగ్రెస్ ఎమ్మెల్యేల్యేలను టిఆర్ఎస్ ఏవిధంగా తీసుకున్నారో తెలుసు, వీళ్ల రాజకీయ చరిత్ర అందరికి తెలుసు అని, బిజెపి, టిఆర్ఎస్ దొంగ డ్రామాలు బయటకు రావాలన్నారు. సిబిఐకి ఇవ్వండి, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు ఇప్పుడు కీలుబొమ్మల్లా మారాయన్నారు. తాము వాస్తవాలను చెబుతున్నామన్నారు. భారత్ జోడోయాత్ర దేశ, ప్రపంచ పరిస్థితులను అవగాహన చేసుకొని అగ్రగామిగా ఉండటం కోసమే అన్నారు.




## మహిళా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మహిళలు ఎదుర్కొంటున్న న్యాయ పరమైన సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతలక్ష్మారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మహిళా కమిషన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ జిల్లాల వారీగా తరచూ సమా వేశాలు నిర్వహించి మహిళల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అదే సమయంలో కమిషన్ సిఫార్సులను అమలు చేసే దిశగా అధికారులను సమాయుత్తం చేయడమే కాకుండా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరణ తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖల వద్ద పలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆస్తుల వివాదాలు, కోర్టు కేసులు కమిషన్ పరిధిలోకి రావని, వాటి విషయంలో సంబంధిత శాఖలను ఆశ్రయించాలని తెలిపారు. అత్యాచారాలకు గురైన బాధిత మహిళలకు పెండింగ్‌లో ఉన్న పరిహారం తక్షణమే విడుదలయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు షహీన్ అఫ్రోజ్, కె ఉమాదేవి, జి పద్మ, ఎస్ లక్ష్మి, కె రేవతిరావు, కార్యదర్శి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లిన కారు

### నలుగురు మృత్యువాత

**కేసముద్రం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** వ్యవసాయబావిలో కారు పడి అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు సహా నలుగురు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక చిన్నారిసహా మరో ఇద్దరు బతికి బయటపడ్డారు. ఖమ్మం జిల్లా టేకులపల్లి శివారు గోల్యాతండాకు చెందిన బానోతు భద్రు(45), బానోతు అచాలి (38), మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన తల్లీకొడుకులు గుగులోతు లలిత (36), సురేష్(13) మృతుల్లో ఉన్నారు. గోల్యాతండాకు చెందిన గులోతు భిక్కు కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి శుక్రవారం వరంగల్ జిల్లా అన్నారం షరీఫ్‌లో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. మార్గ మధ్యంలోని కేసముద్రం వద్ద మహబూబాబాద్ బైపాస్‌రోడ్డుపై కారు అదుపుతప్పి వ్యవసాయబావిలోకి దూసుకొని వెళ్లింది. పక్కనే మైదానంలో ఆడుకుంటున్న పలు వురు విద్యార్థులు ప్రమాదాన్ని గమనించి బావి వద్దకు పరుగెత్తి బావిలో పడ్డవారిని రక్షించే ప్రయత్నం చేసారు. ఈ ప్రయత్నంలో కారు డ్రైవర్ భిక్కు, ముందు సీట్లో కూర్చున్న మాలోతు సుమలతతోపాటు ఆమె కుమారుడు చిన్నారి తనూజ్‌లను బావిలో నుండి బయటకు తీశారు. ఈలోగా అక్కడి చేరుకున్న పోలీసులు, పట్టణ వాసులు సహాయకచర్యలు చేపట్టి కారుతో సహా మిగిలినవారిని బయటకు తీసినప్పటికీ అప్పటికే నలుగురు మృతి చెందారు.

## ప్రభుత్వ, ప్రైవేటురంగ బ్యాంకులపై ఫిర్యాదుల వెల్లువ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులపై ఫిర్యాదులు పెరుగుతున్నాయి. నెట్ బ్యాంకింగ్ విషయంలో ప్రభుత్వ బ్యాంకులు విఫలం కాగా, అధికచార్జీల మోతతో మోగించాయంటూ ప్రైవేటు బ్యాంకులపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఎటిఎం, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులు తదితర సేవలకు సంబంధించి గరిష్ట సంఖ్యలో బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ విషయంలో ప్రభుత్వ, ప్రైవేటు, విదేశీ అన్ని బ్యాంకుల పరిస్థితి దాదాపు ఒకే విధంగా ఉంది. మొబైల్, నెట్ బ్యాకింగ్ విషయాల్లో ప్రభుత్వ రంగ బ్యాంకులపై ఫిర్యాదులు ఉన్నాయి. కాగా నగదు, డెబిట్, క్రెడిట్ కార్డులపై ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకుల ఖాతాదారుల నుండి 49,268, ప్రైవేటు బ్యాంకులకు సంబంధించి 37,884 ఫిర్యాదులు వచ్చాయి. అదేవిధంగా ఖాతాదారులకు ఎటువంటి సమాచారం చేకుండా వివిధ చార్జీలు వసూలు చేశారని ప్రైవేటు బ్యాంకులపై 11,577 ఫిర్యాదులు రాగా, ప్రభుత్వ రంగ బ్యాంకుల నుండి 7,789 ఫిర్యాదులు, మొబైల్ బ్యాకింగ్ విషయంలో ప్రభుత్వ రంగ బ్యాంకులపై 27,436 ఫిర్యాదులు, ప్రైవేటు బ్యాంకులపై 12,647 ఫిర్యాదులు అంబుడ్స్‌మెన్‌కు వచ్చాయి.

## స్వాములతో దొంగ పనులు చేయిస్తారా!

- దమ్ముంటే పిఎం మోడీ వచ్చి ప్రమాణం చేయాలి
- డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ వైస్‌చైర్మన్ మహేందర్‌రెడ్డి సవాల్

**యాదగిరిగుట్ట అక్టోబరు 28, ప్రభాతవార్త:** స్వాములతో దొంగ పనులు చేయించి ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన బిజెపి నాయకులు యాదాద్రి దేవస్థానానికి వచ్చి ప్రమాణం చేస్తాననడం సిగ్గు చెటని అన్నారు. సరైనది కాదని యాదాద్రికి వచ్చి ఆలయ పవిత్రతకు భంగం కలిగించొద్దని అన్నారు. దమ్ముంటే ప్రధాని నరేంద్ర మోడీ యాదాద్రి కి వచ్చి ప్రమాణం చేయాలని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్టలో టిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఆధ్వర్యంలో బండి సంజయ్, రఘునందన్ రావు దిష్టి బొమ్మల శవయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద దిష్టిబొమ్మను దగ్ధం చేసి గో బ్యాక్ బండి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దమ్ముంటే నరేంద్ర మోడీ యాదాద్రి కి వచ్చి ప్రమాణం చేసి నిరూపించాలని అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ అధికారులకు రావాలని బిజెపి చూస్తుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర, కర్ణాటకలో ఎమ్మెల్యేలు కొనుగోలు చేసింది వాస్తవం కాదని యాదాద్రి పాదాల వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా దేవేందర్ గౌడ్ జెడ్పిటిసి అనురాధ రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, మోత్కుపల్లి ప్రవీణ్ తదితరులున్నారు నల్లజెండాలు పట్టుకొని యాదగిరిగుట్ట ప్రధాన వీధులలో దిష్టిబొమ్మలతో అంతకుముందు భారీ ప్రదర్శన నిర్వహించారు బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




## నేడు దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఫేజ్ సీట్ల కేటాయింపు

### సీటు పొందిన వారు 31లోపు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలం గాణ(దోస్త్)-2022 భాగంగా దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ కౌన్సెలింగ్ శుక్రవారం) ముగి సింది. నేడు(శనివారం) వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సీట్ల కేటాయింపు చేయ నున్నారు. ఈ నెల 25 నుంచి 28 వరకు రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి మాత్రమే స్పెషల్ డ్రైవ్‌లో అవకాశమిచ్చారు. 26 నుంచి నిన్నటి(శుక్రవారం) వరకు వెబ్ ఆప్షన్లకు అవ కాశం కల్పించారు. నేడు సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీట్లు పొందిన వారు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి నేటి నుంచి 31 వరకు అవకాశం కల్పించారు. సెల్ఫ్ రిపోర్ట్ చేసిన వారు 31న నేరుగా కాలేజీలో చేరాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు అన్ని ఫేజ్‌ల్లోనూ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారందరూ కూడా 31 లోపు ఆయా కాలేజీల్లో నేరుగా చేరాల్సి ఉంటుంది. ఒకవేళ కాలేజీల్లో నేరుగా చేరకపోతే సీటు రద్దయ్యే అవకాశం ఉంది.

## శాలివాహన విద్యుత్ పిపిఎ సందిగ్ధం

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణలోని శాలివాహన పవర్ ప్లాంట్ మూసివేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీపీఏ) ఈ ఏడాది డిసెంబర్ నెలతో ముగియనుండడంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ కొత్తగా అగ్రిమెంట్ చేసుకునే విషయంపై సందిగ్ధత నెలకొంది. గ్రీన్ ఎనర్జీ, బయోమాస్ ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న ఈ పవర్ ప్లాంట్‌తో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 20 ఏళ్ల కాలానికి పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకోగా, అది ఈ ఏడాది డిసెంబర్‌తో ముగుస్తోంది. దీన్ని తిరిగి పునరిద్ధరింప చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపినా స్పందన రావడం లేదని తెలియవచ్చింది. దీంతో ఈ పవర్ ప్లాంట్ యాజమాన్యం దీన్ని మూసివేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఊక కొరత ఉందని గత మూడు నెలలుగా ఈ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసినట్లు ఉద్యోగులు చెబుతున్నారు.

## 38 కోట్ల చేప పిల్లలు పంపిణీ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** చేప పిల్లల పంపిణీ కింద తెలంగాణలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 15 వేల నీటి వనరుల్లో 38 కోట్లను విడుదల చేశారు. అలాగే దాదాపు 5 లక్షల రొయ్య పిల్లలను వదిలారు. అధికంగా మెదక్ జిల్లాలో 80 లక్షలు, నాగర్‌కర్నూల్‌లో 75 లక్షల చేప పిల్లలను వదిలారు. రాష్ట్ర వ్యాప్తంగా 26,778 నీటి వనరుల్లో 88.52 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేయాలని మత్స్య శాఖ అధికారులు లక్ష్యంగా కలిగి ఉన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

**శంషాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమా నాశ్రయంలో కస్టమ్స్ అధికారులు శుక్రవారం 228 గ్రాముల బంగారాన్ని పట్టుకున్నారు. దుబా య్ నుండి వచ్చిన ప్రయాణికుడు బంగారాన్ని పేస్టు రూపంలో తయారు చేసి పాదరక్షల లోపలి భాగంలో దాచి తీసుకొని వస్తుం డగా కస్టమ్స్ అధికా రులు గుర్తిం చారు. వెంటనే ఆ ప్రయాణిడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న 228 గ్రాముల పేస్ట్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ దాదాపు 12లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు.




## పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు గోల్డ్ మెడల్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్సార్) కింద నిర్వహించిన మల్టీ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహణకు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్-1కు గోల్డ్ మెడల్ లభించింది. ఈ మేరకు ఈ గోల్డ్ మెడల్‌ను శుక్రవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పవర్‌గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ శ్రీవాస్తవ అవార్డును అందుకున్నారు. కాగా సామాజిక బాధ్యత కింద తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో పవర్‌గ్రిడ్ పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా కురుపాలెం గ్రామంలో వైద్యశిబిరాలను నిర్వహించారు. అలాగే చిత్తూరు జిల్లాలో బ్లడ్ బ్యాంక్ నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఈ గోల్డ్ మెడల్‌ను పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు బహూకరించారు. దీన్ని పురస్కరించుకుని పవర్ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీవాత్సవ మాట్లాడుతూ ఈ అవార్డు తమ నిబద్ధత, సామాజిక బాధ్యతలకు కట్టుబడి ఉన్న సంస్థగా రూపొందించడానికి చేసిన ప్రయత్నాలకు సాక్ష్యంగా ఉందన్నారు. సామాజిక బాధ్యతా కార్యక్రమాలను రెట్టింపు చేయడానికి ఈ అవార్డు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని వెల్లడించారు.

## యరుగండ్లపల్లిలో కాంగ్రెస్ ప్రభంజనం

### ములుగు ఎమ్మెల్యే సీతక్క

**మర్రిగూడ, అక్టోబరు 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యరుగండ్లపల్లి గ్రామంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ప్రభంజనం గావించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా బిజెపి, టిఆర్ఎస్ అభ్యర్థుల నుండి యరుగండ్లపల్లి గ్రామంలో అభివృద్ధి సాగిన ఆనవాళ్లు లేవని పలువురు బహిరంగ సభలో మాట్లాడారు. అనంతరం ములుగు ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆడబిడ్డలం కాదు పులి బిడ్డలమని ప్రతి ఆడబిడ్డ గుర్తించి హస్తం గుర్తుకు ఓటు వేసి పాల్వాయి స్రవంతిని అసెంబ్లీకి పంపించాలని యరుగండ్లపల్లి గ్రామ మహిళలను, ఓటర్లను, నాయకులను, గ్రామస్తులు, వృద్దులను ప్రాధేయపడ్డారు. ఉప ఎన్నికలు రావడానికి కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి పార్టీన పంచన చేరి రూ. 18 వేల కోట్లకు అమ్ముడుపోయిన రాజగోపాల్‌రెడ్డిని ఓడించాలని ఆమె కోరారు. అధికార పార్టీకి చెందిన నాయకులు, ఎమ్మెల్యేలు ఈ గ్రామంలో అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు.

మునుగోడు మాజీ ఎమ్మెల్యే పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే అడుగడుగునా కనిపిస్తున్నాయని ఆమె మరోసారి గుర్తు చేశారు. అయితే పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కూతురుగా తన తండ్రి అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి కనిపించే విధంగా గుర్తు చేసేందుకే ఆమె పోటీ చేస్తుందని, ఈ ఒక్కసారి ఆమెను మునుగోడు ఎమ్మెల్యేగా గెలిపించి మునుగోడు, ములుగు ఆడబిడ్డలను అసెంబ్లీలో పులిబిడ్డలుగా చూడాలని ఆమె గ్రామస్తులను కోరారు.

మునుగోడు నియోజకవర్గంలో, మండలంలో, గ్రామంలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డికే దక్కిందని ఆమె మరోసారి గుర్తు చేశారు. యరుగండ్లపల్లి గ్రామ చౌరస్తా నుండి గ్రామంలో ర్యాలీలో భాగంగా అడుగడుగునా మహిళలు సీతక్కకు నీరాజనాలు పలికారు. యువకులు పురుషులు 2 వేల మందికి పైగా యరుగండ్లపల్లి, అజలాపురం, నర్సింహాపురం, తిరుగండ్లపల్లి, కొండూరు, మర్రిగూడ గ్రామాల ప్రజలు సీతక్కకు అండదండగా నిలిచారు. కాంగ్రెస్ నాయకుల ప్రభంజనం కనీవిని ఎరుగని రీతిలో బిజెపి, టిఆర్ఎస్ నాయకులకు బెదురు పుట్టించింది.

ఈ కార్యక్రమంలో యరుగండ్లపల్లి గ్రామ ఇంచార్జి రాగిని లక్ష్మారెడ్డి, మండల ఇంచార్జి పటేల్ రమేష్‌రెడ్డి, సీనియర్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి నరేందర్‌రెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డి, పాల్వాయి అనిల్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ నాయకులు ఎండి ఇబ్రహీం, వెంకటరమణగౌడ్, వెంకటేష్, శ్రీనివాస్, మల్లేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, కురంపల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫాంహౌజ్‌లో రోహిత్‌రెడ్డి మంచి డ్రామా ప్లే చేశారు

### మాజీమంత్రి షబ్బీర్ అలీ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర వ్యవహారంలోపై మాజీ మంత్రి షబ్బీర్ అలీ స్పందించారు. ఫాంహౌజ్‌లో టిఆర్ఎస్ ఎమ్మెల్యే మంచి డ్రామా ప్లే చేశారని షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మీడియా నుంచి కవరేజ్ లేకుండా చేసేందుకు టిఆర్ఎస్, బిజెపిలు కుట్ర చేశాయన్నారు. ఇప్పటి వరకు సిఎం కెసిఆర్ 33 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని మండిపడ్డారు. బిజెపి కూడా దేశవ్యాప్తంగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిందన్నారు. బిజెపి, టిఆర్ఎస్‌లు దొంగ పార్టీలేనని అన్నారు. సిఎం కెసిఆర్ డైరెక్షన్‌లోనే ఈ డ్రామా అంతా జరిగిందన్నారు. నేరం జరిగినప్పుడు విచారణకు పిలిచి ప్రశ్నించాలని, ఎమ్మెల్యేలను విచారించకుండా ప్రగతిభవన్‌లకు ఎలా తీసుకుని వెళ్తారని షబ్బీర్ అలీ ప్రశ్నించారు.

## విజయ డెయిరీకి పాల కొరత

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ విజయ డెయిరీ పాల కొరతను ఎదుర్కొంటోంది. ప్రైవేటు డెయిరీల పోటీకి ధీటుగా కార్యకలాపాలను నిర్వహిం చడంలో వెనుకబడిపోతోందనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్రంలో విజయ డెయిరీకి పాలు పోసేందుకు రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. పాలు పోసినందుకుగాను రైతులకు చెల్లించాల్సిన ప్రోత్సాహక సొమ్ము రెండేళ్లుగా పెండింగ్‌లో ఉండిపోయింది. రైతులను ప్రోత్స హించేందుకు లీటరుకు 4 రూపాయల చొప్పున ఇస్తున్నట్లు ప్రకటించినా దాదాపు 100 కోట్ల రూపాయల మేర బకాయిలు పెండింగ్‌లో ఉండిపోయాయి. అంతేకాకుండా పాడి పశువును కొనుగోలు చేసిన రైతులకు 10 వేల రూపాయల రాయితీకి కూడా దిక్కు లేకుండా పోయింది. అలాగే పశువు మరణిస్తే బీమా పరిహారం విషయంలో కూడా మొండి చెయ్యి మిగులుతోంది. ఈ నేపథ్యంలో విజయ డెయిరీకి పాలు పోసేందుకు రైతులు ముందుకు రాకపోగా, ఆ మేరకు ప్రైవేటు డెయిరీలకు సరఫరా చేస్తున్నారు. రోజుకు 3.60 లక్షల లీటర్ల మేరకు పాలు అవసరం కాగా, రాష్ట్రంలోని రైతుల నుండి 2.50 లక్షల లీటర్లు సేకరించగలుగుతోంది. మిగిలిన పాల కోసం కర్నాటక రాష్ట్రంపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.

## రైతులకు ఉచిత కరెంట్ ఇస్తే అపహాస్యం చేస్తారా?

- కార్పొరేట్లకు లబ్ధి కోసమే విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులకు ఉచిత కరెంట్ ఇస్తుంటే .. కొంతమంది ఉచితాలు అంటూ అపహాస్యం చేస్తున్నారని సాగుచేసి చూస్తే వారికి వ్యవసాయం అంటే ఎంటో తెలుస్తుందని.. కార్పొరేట్లకు కొమ్ముకాసేవారికి రైతుల బాధలు ఏం తెలుస్తాయని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కేంద్రం తెచ్చిన విద్యుత్ సవరణ బిల్లు 2022కు వ్యతిరేకంగా పవర్ ఇంజనీర్స్ జేఏసీ ఆధ్వర్యంలో మింట్‌కాంపౌండ్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి.. అనంతరం ఖైరతాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవన్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. దీనికి వినోద్ కుమార్‌తోపాటు జాక్ జాతీయ చైర్మన్ శైలెంద్ర దూబే, ఆలిండియా కిషన్ సభ నుంచి హోమన్‌శర్మ, సాగర్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లా డుతూ ప్రజాస్వామ్య విలువలకు దూరంగా కేంద్రప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని దేశంలోని కార్పొరేట్ సంస్థలకు లబ్ది చేకూ ర్చేందుకే ప్రైవేటీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చిందని అన్నారు. విద్యుత్ సంస్థలపై రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు ఇద్దరికి హక్కులు ఉన్నప్పటికీ రాష్ట్రాలకు సంబంధం లేకుండా మార్చాలని చూస్తున్నారన్నారు. 75ఏళ్లలో ఇంత అన్యాయం ఎన్నడూ జరగలేదన్నారు. అసలు సబ్సిడీలు లేకుంటే వ్యవసాయం ఉండదని ..70శాతం మందిని వ్యవసాయంపై మళ్ళించడం జరిగిందన్నారు. దీన్ని మోడీ ఉచితాలు అంటూ అపహాస్యం చేయడాన్ని ఖండిస్తు న్నామన్నారు. జాక్ జాతీయ చైర్మన్ శైలేంద్రదూబే మాట్లాడుతూ అసెంబ్లీలో విద్యుత్ బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మాణం చేయడం అభినందనీమన్నారు. విద్యుత్ రంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమాన అధికారాలు ఉన్నప్పటికీ కేంద్రం ఒంటెద్దు పోకడలు పోతుందన్నారు. పుదుచ్చేరి లాభాల్లో నడుస్తున్నప్పటికీ దాన్ని ప్రైవేట్‌కు అప్పజెప్పడం వెనక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వతీరుకు నిరసనగా నవంబర్ 23న ఢిల్లీలోని రాంలీలామైదానంలో తలపెట్టిన చలో ఢిల్లీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జేఏసీ చైర్మన్ సాయిబాబు అధ్యక్షతన జరిగిన ఈసదస్సుకు కన్వీనర్ రత్నాకర్‌రావు, కోచైర్మన్ శ్రీధర్, కోకన్వీనర్ పి.బిసిరెడ్డి, సదానందం, అనిల్‌కుమార్, శ్యామనోహర్, వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తండ్రిని కత్తితో పొడిచిన కొడుకు

**కాటారం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని ధర్మసాగర్ గ్రామానికి చెందిన పర్శవేని ఓదెలును తన కుమారుడు అనిల్ కత్తితో పొడిచి పారిపోయాడు. గాయపడ్డ ఓదెలును భూపాలపల్లి జిల్లా అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. కాటారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మసాగర్ గ్రామానికి చెందిన ఓదెలు కొన్నేళ్లుగా భార్య లక్ష్మి, కుమారుడు అనిల్‌తో కలసి ఒడిపిలవంచ గ్రామంలో ఉంటు న్నారు. తండ్రి ఓదెలుకు గల భూమి తనకు పట్టా చేయించాలని కుమారుడు అనిల్ పలుమార్లు కోరటంతోపాటు అమ్మి డబ్బులు ఇవ్వాలని గత కొంతకాలంగా ఒత్తిడి చేస్తున్నాడు. ఓదెలు భూమిని అమ్మకపోవడమే కాక డబ్బులు ఇవ్వటం లేదని కోపంతో గురువారంరాత్రి కత్తితో దాడిచేసి గాయపరిచాడు. బాధితుడు సోదరి పోశక్క పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓదెలు

# సర్కారు రక్షణ కోసం సైన్యం సాయం కోరారు

● మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై ఐఎస్ఐ చీఫ్ ధ్వజం



**ఇస్లామాబాద్, అక్టోబరు 28:** మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై పాక్ గూఢచారి సంస్థ అధినేత సంచలన ప్రకటన చేసారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఐఎస్ఐ చీఫ్ మీడియా ముందుకువచ్చారు. ఇమ్రాన్ తన సర్కారు కాపాడుకోడానికి రాజ్యాంగ విరుద్ధంగా సైన్యం మద్దతు కోరారని ఐఎస్ఐ చీఫ్ లెఫ్టినెంట్‌జనరల్ నదీమ్ అంజుమ్ ఆరోపించారు. ప్రధాని పీఠంనుంచి తనను తొలగించడానికి ప్రతిపక్షాలతో సైన్యం చేతులు కలిపిందని ఇమ్రాన్ విమర్శిస్తున్న నేపథ్యంలో ఐఎస్ఐ చీఫ్ వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టించాయి. చట్టవ్యతిరేక లేదా రాజ్యాంగ విరుద్ధమైన చర్యలకు సైన్యం సైన్యాధిపతి నిరాకరించడంతో ఆయన విమర్శలుచేసారని ఆరోపించారు. రాజకీయాలకు దూరంగా ఉండాలని సైన్యం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుందని, అందువల్ల ఇమ్రాన్ ఖాన్ నిరంతర అభ్యర్థనలను తిరస్కరించిందని అంజుమ్ వెల్లడించారు. అయితే ఇమ్రాన్‌ఖాన్ ఎటువంటి మద్దతుకోరారు, ఎలాంటి సాయం చేయమన్నారు అనే విషయాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. కానీ ఐఎస్ఐ చీఫ్ ఆరోపణలను ఇమ్రాన్‌పార్టీ నేత అసద్ ఉమర్ ఖండించారు. ఇదిలా ఉండగా పాకిస్తాన్‌లో సైన్యం అత్యంత శక్తివంతమైనదని, స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఈ ఏడుదశాబ్దాల్లో 30 ఏళ్లకుపైగా అక్కడ ప్రత్యక్షంగా సైనికపాలన కొనసాగిందని, ప్రజాస్వామ్యంగా ఏర్పడిన ప్రభుత్వాలు ఉన్నా రక్షణ విదేశాంగవిధానంలో సైన్యం జోక్యం జరుగుతోంది సత్యమన్నారు. 2018 ఎన్నికల్లో ఇమ్రాన్ విజయం సాధించి ప్రధాని పగ్గాలుచేపట్టడం వెనుక సైన్యం హస్తం ఉందనే వాదన. పదవిలోనుంచి దిగిపోయేనిముందువరకూ అటు ఇమ్రాన్ ఇటు సైన్యం ఈ ఆరోపణలను నిలకడగా ఖండించారు. గతంలో సైన్యం తప్పులుచేసినదని అంగీకరించిన అంజుమ్ రాజకీయాలకు దూరంగా ఉండాలని ఇటీవల సంస్థాగత నిర్ణయం తీసుకుందని అన్నారు. ఏప్రిల్‌లో ఇమ్రాన్‌పై విపక్షాలు ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గడంతో ఆయన పదవీచ్యుతిపొందారు. తీవ్ర అవమానానికి లోనయిన ఇమ్రాన్ సైన్యంపై విమర్శలుచేస్తున్నారని ఆయన అన్నారు. లాహోర్‌నుంచి ఇస్లామాబాద్‌కు ఈనెల 28న ఎన్నికలు నిర్వహించాలని లక్ష్యంతో భారీ ర్యాలీనికూడా చేపట్టారు. అయితే షెడ్యూలుప్రకారమే ఎన్నికలుజరుగుతాయని ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించింది. సైన్యానికి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరగడంతో ఐఎస్ఐ చీఫ్ బహిరంగంగా మాట్లాడాల్సి వచ్చిందని ఇది అసాధారణ చర్య అని పాక్ మిలిటరీ అధికారప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ బాబర్ ఇఫ్తికర్ వ్యాఖ్యానించారు. ఉద్రిక్తతలనుంచి తగ్గించేప్రయత్నంలో ఇమ్రాన్‌ఖాన్‌ను ఆర్మీచీఫ్ జనరల్ క్వామర్ జావేద్ బాజ్వా కలుసుకున్నారని అంజుమ్ చెప్పారు. సైనికచీఫ్‌ను చీకటిలో కలుసుకుని మర్నాడు అదే వ్యక్తులపై ఇమ్రాన్ దాడిచేస్తారని అంజుమ్ ధ్వజమెత్తారు. ఖాన్‌ప్రభుత్వంపై విపక్షాల ఒత్తిడి పెరుగుతుండటంతో జీవితకాలం పాటు బాజ్వాను ఆర్మీచీఫ్‌గా కొనసాగించాలనినిర్ణయించినా బాజ్వా అందుకు నిరాకరించా రన్నారు.

## రాజస్థాన్‌లో ప్రపంచంలోనే ఎత్తయిన

# మహాశివుని విగ్రహం

**జైపూర్, అక్టోబరు 28:** ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన శివుని విగ్రహాన్ని రాజస్థాన్‌లో శనివారం ప్రారంభించనున్నారు. రాజసమంద్ జిల్లాలోని నాథ్ ద్వారా పట్టణంలో 369 అడుగుల ఎత్తయిన భారీ శివుడి విగ్రహం ఏర్పాటుచేసారు. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ అసెంబ్లీ స్పీకర్ సిపిజోషి ఇతరుల సమక్షంలోప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త మొరారి బాబు ప్రారంభిస్తారు. ఉదయ్‌పూర్‌కు 45 కిలోమీటర్ల దూరంలోని నాథ్‌ద్వారాలో ఈవిగ్రహాన్ని తాట్ పదమ్ సంస్థాన్ నెలకొల్పింది. సంస్థాన్‌ట్రస్టీ మిరాజ్ గ్రూప్ ఛైర్మన్ మదన్‌పలివాల్ మాట్లాడుతూ విగ్రహావిష్కరణ సందర్భంగా అక్టోబరు 29నుంచి నవంబరు ఆరువరకూ తొమ్మిది రోజుల పాటు పలు మతపరమైన ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామ కథను ఈ తొమ్మిదిరజులూ మొరారి బాపు గానం చేయనున్నారు. శ్రీనాథ్‌జీ నగరంలో ఏర్పాటుచేసిన ఈ అద్భుతమైన శివుని విగ్రహం మతపరమైన పర్యాటకానికి కొత్త అర్థం ఇస్తుందని పలివాల్ అన్నారు. సుమారు 17 ఎకరాల విస్తీర్ణంలో కొండపైన ఏర్పాటుచేసిన ఈ విగ్రహం ధ్యానభంగిమలో ఉంటుంది. 20 కిలోమీటర్ల దూరంనుంచి కనిపిస్తుంది. ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంవల్ల రాత్రిపూట కూడా విగ్రహాన్ని స్పష్టంగాచూడవచ్చని సంస్థాన్ ప్రతినిధి జయప్రకాష్ మాలీ తెలిపారు. లోపలినుంచి నాలుగు లిఫ్టులు, మూడుమెట్ల మార్గాలున్నాయని తెలిపారు. మూడువేల టన్నుల ఉక్కు, 2.5 లక్షల క్యాబిక్‌టన్నుల కాంక్రీటు ఇసుకను వినియోగించారు. విగ్రహనిర్మాణానికి పదేళ్లుపట్టింది. 2012 ఆగస్టులో సిఎం అశోక్ మొరారి బాపులు శంకుస్థాపనచేసారు. 250 కిలోమీటర్ల వేగంతో శక్తివంతమైన గాలులు వీచినా చెక్కుచెదరనంతబలంగా 250 ఏళ్లునిలిచేలా విగ్రహ నిర్మాణం సాగిందని మాలీపేర్కొన్నారు. ఈ విగ్రహం రూపకల్పనకు సంబంధించిన విండ్ టన్నెల్‌పరీక్ష ఆస్ట్రేలియాలోజరిగిందన్నారు.



# మిస్ శ్రీలంక పోటీల్లో ఘర్షణలు

**న్యూయార్క్, అక్టోబరు 28:** న్యూయార్క్‌లోని స్టాటెన్ ఐలాండ్‌లో తొలిసారిగాజరిగిన శ్రీలంక అందాలపోటీలో ఘర్షణలు నెలకొన్నాయి. శుక్రవారం జరిగిన పార్టీలో పలువురు గొడవపడి ఒకరినొకరు తోసుకున్నారు. 300మందికిపైగా అతిథులు హాజరైన ఈ కార్యక్రమంలో రెండుగ్రూపులకు చెందిన వ్యక్తులుఘర్షణ పడ్డారు. కొంతమంది అబ్బాయిలు, అమ్మాయిలు ఒకరినొకరు నెట్టుకోవడంతో పిడిగుద్దులు గుద్దుకున్నారు. అయితే గొడవకు కారణమేంటనేది మాత్రం స్పష్టంగా తెలియదు. అయితే ఈ గొడవలో అక్కడున్న పరికరాలు దెబ్బతిన్నాయి. దీనికి సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. స్టేట్ ఐలాండ్‌లో అమెరికాకు వలసవచ్చిన శ్రీలంక వాసులు నివసిస్తుంటారు. ఆ చద్వీపదేశానికి సాయంచేయాలనే ఉద్దేశ్యంతో ఈకార్యక్రమం నిర్వహించాలని భావించారు. ఇందుకోసం 14 మంది పోటీదారులలో ఎవరూ ఈ గొడవలో పాల్గొనలేదని నిర్వాహకుల్లో ఒకరైన సుజనీ ఫెర్నాండో తెలిపారు. ఏవో చిన్నపాటి మనస్పర్థల వల్ల వివాదం తలెత్తిందని ఆమె అన్నారు. చిన్నపిల్లల తగువు అని కొట్టిపారేసారు. అయితే సోషల్‌మీడియాలో ఈవిడియోలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ఎలంక అందాలపోటీలు సాధారణంగా గొడవలతోముగుస్తాయని ఒకరు వ్యాఖ్యలపెట్టగా మరొకరు ఇది చాలా ఉల్లాసంగా ఉందన్నారు. ఇది చాలా అవమాన కరంగా ఇబ్బందికరంగాకూడా ఉందని కొందరు వ్యాఖ్యానించారు. కాగా ఈ గొడవకు సంబంధించి కొంతమందిని పోలీసులు అరెస్టుకూడాచేసారు.



## ఎపి అధికార భాషాసంఘం

# అధ్యక్షునిగా పి.విజయబాబు



**విజయవాడ, అక్టో బరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అధికార భా షా సంఘం అధ్యక్షుని గా సీనియర్ పాత్రికే యుడు,ఏపీ సమాచార శాఖ మాజీ కమిషనర్ పి.విజయబాబు నియ మితులయ్యారు.ఈ పదవిలో ఆయన రెండేళ్ల కొనసాగుతారు. విజయవాడకు చెందిన విజయబాబు సుదీర్ఘకా లం పాత్రికేయ రంగంలో పనిచేసారు. ఒక దిన పత్రికకు సంపాదకునిగా ఉన్న సమయంలో ఆయన ఏపీ సమాచారశాఖ కమిషనర్‌గా నియ మితులై ఆ పదవిలో సుదీర్ఘకాలం కొనసా గారు. రాష్ట్రం నుంచి తెలంగాణ వేర్పాటయిన తరువాత స్థానిక రాజకీయ పరిణామాలపై నిర్మాణాత్మక విశ్లేషణ చేస్తున్నారు. ఏపీ మేధో సంఘనాయ కునిగాను గుర్తింపును పొందారు. తెలుగుభాష పట్ల అపార ప్రేమాభిమానం ఉన్న విజయ బాబు భాషప్రయోజిత అంశాల అమలుకు కృషి చేసారు.పాలన వ్యవస్థలోను, న్యాయవ్యవస్థ లోను తెలుగు వినియోగానికి సంబం ధించి ఆయన అపార కృషిని చేసారు. ఇటీవల యార్ల గడ్డ లక్ష్మీప్రసాద్ అధికార భాషా సంఘానికి రాజీనామా చేసారు.దాంతో ఈ పదవిలో నందమూరి లక్ష్మీపార్వతిని నియమిస్తు న్నారనే ప్రచారం జరిగింది.అయితే సీఎం జగన్ అనుహ్యాంగా విజయబాబును అధికార భాషాసంఘ అధ్యక్షునిగా నియమించారు.ఆయన నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతి వ్యవహారాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ్ ఉత్తర్వులు జారీ చేసారు. విజయబాబుకు విద్యార్థి దశనుంచి రాజకీయ నేపథ్యం ఉంది. విజయవాడలో ఆయన విద్యార్థి దశలో ఎన్ఎస్ యుఐ నాయకునిగా మంచి గుర్తింపును పొందారు.

# నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ కీ

## క్వాలిఫైయింగ్ మార్కులు లేవు: టిఎస్‌పిఎస్సీ
## 1:50 రేషియోలో మెయిన్స్‌కి ఎంపిక

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కీని నేడు(శనివారం) విడుదల చేయనున్నారు. అభ్యంతరాలను స్వీకరించడానికి నవంబర్ 4 వరకు అవకాశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 16న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ఏప్రిల్ 26, 2022న నోటిఫికేషన్ నంబర్ 04-2022ను జారీ చేశారు. అందులో భాగంగా ఈ నెల 16న నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 3,42,954 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన కీని నేడు విడుదల చేయనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ బి జనార్దన్‌రెడ్డి తెలిపారు. మెయిన్స్ పరీక్షలను ఇప్పటికే నోటిఫి కేషన్‌లో ప్రకటించినట్టు ఫిబ్రవరిలోనే నిర్వహిస్తామని తెలిపారు. తేదిలను త్వరలో ప్రకటించనున్నారు. ప్రిలిమినరీ పరీక్ష అనేది కేవలం ఒక స్క్రీనింగ్ పరీక్ష మాత్రమేనని టీఎస్‌పీఎస్‌సీ ఇప్పటికే స్పష్టం చేసింది. జోన్‌లలో ఉన్న ఖాళీలు, రిజర్వేషన్ల ఆధారంగా మొత్తం ఉన్న పోస్టులలో ఒక్కో పోస్టుకు 50 మందిని చొప్పున షార్ట్‌లిస్టు చేపట్టనున్నారు. ఇందుకోసం ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించినట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. కేవలం మెయిన్స్‌కు షార్ట్‌లిస్టు చేయడాకికే ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించినట్టు ప్రకటనలో తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష జరిగిన రోజు ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో ఆలస్యంగా పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. వారి ఓఎంఆర్ షీట్స్ కూడా వాల్యూయేషన్ చేస్తామని చెప్పిన తరువాతనే అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. అయితే వారి ఓఎంఆర్ షీట్స్‌ను వాల్యూయేషన్ చేస్తారా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శనివారం ప్రిలిమినరీ కీని టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించిన అనంతరం నవంబర్ 4 వరకు కీ పై అభ్యంతరాలను స్వీకరించ డానికి అవకాశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. అలాగే అభ్యర్థుల ఓఎంఆర్ షీట్స్‌ను శనివారం లేదా సోమవారం రోజున కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచే అవకాశం ఉన్నట్టు తెలిసింది.


**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client M/s. Shriram City Union Finance Limited, Bhongir Branch, Yadadri-Bhongir District is dealing with financing business. In the course of business, **Smt. Deshapaka Sanjana W/o Kishan,** aged about 21 years, Occupation: Housewife, R/o. H.No.4-144, SC Colony, Gokaram Village, Valigonda Mandal, Yadadri-Bhongir District, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property **SCHEDUE OF PROPERTY:-** All that the piece and parcel of Residential House bearing No.2-30, constructed with brick walls and RCC Roof built up area 429 square feet total area (including built up and open place) 208.0 square yards or its equivalent to 173.88 square meters, Situated at Pahilwanpur Village and Grampanchyat, Valigonda Mandal, Yadadri-Bhongir District and bounded by:- North: C.C. Road, South: House of Dubba Yadagiri, East: C.C.Road, West: C.C. Road, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

**M. VANAMA RAJU**
**ADVOCATE, HYDERABAD,**
**Mobile: No.9963874156**



**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Pannala Ganesh S/o Chinna Sathaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the house Plot, in Survey No.1235, admeasuring 327 yards or equivalent to 273.37 Sq.Mtrs, Situated at Ward No.7, Block No.8, Srinagar Colony, Arjalabai, Nalgonda Town and Mandal, Nalgonda District and Bounded as followes:- North: Plot of K.Kona Reddy, South: Plot of K.Kona Reddy, East: Plot of G.Veeraiah and others, West: 25-0 Wide Road, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039.
Cell: **9948104019**


## రాష్ట్రంలో తాజా కేసులు-77

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 28:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 77 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,994పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 8417 మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటి వరకు రాష్ట్రం లో 3,79,06,013మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.

# ఎమ్మెల్యేల కొనుగోలుపై సిబిఐతో విచారణ జరిపించాలి

## ఇసికి కేంద్రమంత్రి రాజీవ్‌చంద్రశేఖర్ వినతి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం రోజురోజుకు వేడెక్కుతుంది. టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు సంబంధించిన ఆడియో టేపులు బయటకు రావడంతో తెలంగాణ రాజకీయం వాడీవేడిగా మారింది. శుక్రవారం కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, బిజెపి ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్, మీడియా వ్యవహారాల ఇంచార్జ్ అనిల్ బలూనీ, ఓ పాఠక్ బృందం ఎన్నికల కమిషన్‌ను కలిసింది. ఎమ్మెల్యేల కొనుగోలు అంశాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుని వచ్చారు. తమ పార్టీ పరువును దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్నారంటూ ఈసికి ఫిర్యాదు చేసింది. మునుగోడు ఉప ఎన్నికలు జరుగుతున్న సమయంలో తప్పుడు ఆరోపణలతో తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారన్నారు. తప్పుడు ఆరోపణలతో పసలేని అంశాలతో సృష్టించిన ఆడియో క్లిప్పులను సోషల్ మీడియాలో విడుదల చేసి అధికార టిఆర్ఎస్ ఉప ఎన్నికలలో లబ్దిపొందాలని చూస్తుందన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈసికి ఫిర్యాదు చేసిన తరువాత బిజెపి నేతలు మీడియాతో మాట్లాడారు. 2023లో జరిగే ఎన్నికల్లో పూర్తి స్థాయి మెజారిటీతో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై సిబిఐ దర్యాప్తు జరిపించేలా ఆదేశాలు ఇవ్వాలని ఈసిని కోరామన్నారు. మునుగోడులో టిఆర్ఎస్ ఓడిపోతుందని అందుకే ఇలాంటి తప్పుడు మార్గాన్ని ఎంచుకుందన్నారు. ఆడియో టేపులను ఓటర్లను ప్రభావితం చేయాలని చూస్తుందన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఉన్న వ్యక్తులతో బిజెపికి సంబంధం లేదన్నారు. ఆడియో టేపుల్లో ఎవరు ఎవరిపేరైనా చెప్పొచ్చు అన్నారు. బిఎల్ సంతోష్ పేరు చెప్పినంత మాత్రన దీని వెనుక బిజెపి ఉన్నట్లు కాదు అన్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ పేరు కూడా చెప్పొచ్చునని, అంత మాత్రన నిజం అవుతుందా అంటూ బిజెపి నేతలు ప్రశ్నించారు.

# విశాఖలో టెన్షన్..టెన్షన్

**పోలీసుల వలయంలో రుషికొండ**
**ఎక్కడికక్కడ టిడిపి నేతల అరెస్టులు, గృహనిర్బంధాలు**
**రుషికొండ నుంచి బీచ్ రోడ్‌వైపు వెళ్లే పలు మార్గాలను మూసివేసిన వైనం**



శుక్రవారం రుషికొండ వెళ్లే టిడిపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** విశాఖ నగరంలో శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తెల్లవారునుంచే టీడీపీ నేతలు అరెస్టులతో పరిస్థితి టెన్షన్ టెన్షన్‌గా మారింది. ఉత్తరాంధ్ర సమస్యలపై పోరుబాట పేరుతో విశాఖ రుషికొండపై అక్రమ నిర్మాణాలపై టిడిపి నిరసనకు పిలుపునిచ్చింది. సందర్శన నిమిత్తం తెలుగుదేశం తలపెట్టిన పోరుబాటపై పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. నేతలెవ్వరూ విశాఖరాకుండా ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడే పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగానే గృహ నిర్బంధాలు చేశారు. విశాఖలో ఉన్న నాయకుల కదలికలపైనే నిఘా ఉంచి. వారు తమ కనుస న్నల్లోనే ఉండేలా చర్యలు చేపట్టారు. కీలక నేతలు చాలామందిని హౌస్ అరెస్ట్ చేశారు. కొందరిని బలవంతంగా స్టేషన్లకు తరలించారు. పోలీసులతో టిడిపి శ్రేణులు వాగ్వాదానికి దిగాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా కనిపించింది. పోలీ సుల చర్యలను నిలదీసిన టీడిపి శ్రేణులు రుషికొండలో తవ్వకాలు, అక్రమ కట్ట డాలు, దసపల్లా భూములు, పేదల స్థలాల ఆక్రమణ వంటి అంశాలపై పోరాటం చేస్తున్న తమపై పోలీసులు దాడులు చేయడం ఏంటని టీడీపీ శ్రేణులు పోలీ సులను నిలదీశారు. విశాఖలోని మొత్తం ఆరు చోట్ల నిరసనకు టీడీపీ పిలుపు నిచ్చింది. దీంతో విశాఖ సహా ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులు నిరసనల్లో పాల్గొ నకుండా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ముందస్తు చర్యల్లో భాగంగా విశాఖలోని తెలుగుదేశం నాయకుల కదలికలపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు పలువురు టిడిపి నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. టిడిపి పార్టీ కార్యాలయంతో పాటు రుషికొండ వద్ద పోలీసులు భారీగా మోహా రించారు. రుషికొండకు వెళ్లేమార్గాల్లో పోలీస్ చెకింగ్‌లు ఏర్పాటు చేశారు. గాయత్రి గీతం విద్యాసంస్థలు సెలవు ప్రకటించారు. విద్యార్థులను కూడా అటు వైపుగా వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. రుషికొండ నుంచి బీచ్ రోడ్ వైపు వెళ్లే పలు మార్గాలను పూర్తిగా మూసివేశారు. పోలీసుల వల యంలో రుషికొండ..విశాఖలోనిరుషికొండ పోలీసులవలయంలోకి వెళ్లిపోయింది. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రుషికొండ బీచ్‌రోడ్‌లో ఎవరిని అనుమతించడంలేదు. అదే సమయంలో విశాఖలోని తెదేపా కార్యాలయంతో పాటు ఆ పార్టీ నేతల ఇళ్ల వద్ద నిఘా పెంచారు. నేతలు బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు. పెద్దఎత్తున పోలీసులతో ఆయా నేతల ఇళ్ల వద్ద పహారా కాస్తున్నారు. తెదేపా కార్యాలయం వద్ద 100 మందికిపైగా పోలీసులను మోహరించారు. కార్యాలయం ముందు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలపై ఆంక్షలు విధించారు. అవసరమైతే అరెస్టులకు 3 భారీ వాహనాలను సిద్ధం చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ రామారావు, తెదేపా నేత పల్లా శ్రీనివాస్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పలువురు తెదేపా కార్పొరేటర్లు గృహ నిర్బంధంలో ఉన్నారు. తెలుగుదేశం నాయకుడు బండారు అప్పలనాయుడును పోలీసులు స్టేషన్‌కు తరలించారు. మేనత్త ఆస్పత్రి లో ఉందని చెప్పినా వినకుండా తీసుకెళ్లారు. తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత, భైరెడ్డి పోతన్నరెడ్డి తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.



శుక్రవారం గీతం వర్సిటీలో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవంలో పాల్గొన్న కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్

# సుపరిపాలన ద్వారా ప్రజలకు మెరుగైన జీవనం

## ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 28, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా స్వర్గీయ నం దమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలసీతారామన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు సంక్షేమం-సుపరిపాలన అనే అంశంపై ఎన్టిఆర్ స్మారక ఉపన్యాసం చేశారు. అభివృద్ధిలో ముందెన్నడు వివిధ పథకాలను అమలుచేస్తోందని ఆమె తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అటల్ పెన్షన్ యోజన ద్వారా బీమా మొత్తాన్ని అందించగలిగామని అలాగే వివిధ వర్గాల ప్రజలకు కావలసిన రాయితీలు అం దించామని తెలిపారు. పాతకాలం నాటి 1500కు పైగా చట్టాలు దుర్వినియోగం కాకుండా రద్దు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన ద్వారా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఉచిత పథకాలు రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పొందు పరచే సమ యం లో అంత నిధులు ఆ రాష్ట్రం లేదా కేంద్ర ప్రభుత్వం భరించ గలిగే స్థితిలో ఉందా లేక అప్పులతో సం క్షేమ పథకాలు అమలుచేసే ఆలోచన చేస్తోందా ప్రజలు గమనించాలన్నారు. అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పన్ను చెల్లింపుదారుల ప్రతి రూపాయిని ఆలోచించి ప్రజాప్రయోజనాలకే ఖర్చు చేస్తుందని తెలిపారు. లోకసత్తా వ్యవస్థాపకుడు జయప్రకాష్‌నారాయణ్ మాట్లాడుతూ స్వర్గీయ నందరమూరి తారకరామారావు దీర్ఘకాలిక ప్రయోజనాలతో నాడు సంక్షేమ పథకాలు అమలు చేసారని ప్రజల భాగస్వామ్యం సాధికారికత ద్వారా పథకాలు విజయవంతం కావాలని భావించేవారని తెలిపారు. నేటి ప్రభుత్వాలు ఓట్లు దండుకోవడానికే సంక్షేమ పథకాలు అప్పుచేసి మరి అమలుచేయడం విచారకరమన్నారు. ప్రభుత్వాలు తాము చేయాల్సిన పనులనుపూర్తిగా మరిచిపోయి వృధా ఖర్చుఎక్కువ చేయడంతోపాటు ప్రజలపై మోపలేని రుణభారాన్ని పెంచుతున్నాయన్నారు. కుహనా సంక్షేమ పథకాలు ప్రజల అభివృద్ధి చెం దకుండా బానిసలుగా ఓటు బ్యాంకుగా మారుస్తున్నాయన్నారు. రుణాలు ద్వారా సేకరించే మొత్తాన్ని అభివృద్ధి కార్యక్రమాలకే ఉపయోగించాలన్నారు. రానున్న ఎన్నికల అభివృద్ధి సంక్షేమ పథకాల రాజ కీయ హామీలు మధ్య పరీక్షవంటివన్నారు. కేంద్రమాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సంక్షేమం-సుపరిపాలన స్వర్గీయ నందమూరి తారకరామారావుతోనే ఆంధ్రప్రదేశ్‌లో ఊపిరిపోసుకుందన్నారు.

# సంబంధం లేదు

>>స్వామి వద్ద ప్రమాణం చేశారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే కొనుగోలు వ్యవహారంలో తమకు గాని, తమ బిజెపి నేతలకు గానీ ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. తమ ఇలవేల్పు అయినా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని, టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బిజెపి నేతలకు ఎలాంటి సంబంధం లేదంటూ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ప్రతినిధులు బండి సంజయ్ కి ఘన స్వాగతం పలికారు. యాదాద్రి ప్రధానాలయంలో ప్రమాణం చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు విషయం కెసిఆర్ ఆడుతున్న పెద్ద డ్రామా అని ఆయన ఆధ్వర్యంలో పోలీసులు ప్లే చేసిన వీడియో ఆడియోలు సినిమా అట్టర్ ప్లాప్ కావడంతో ప్రజల ముందు దోషిగా మిగిలిపోయాడని అన్నారు. ట్విట్టర్ టిల్లు కెటిఆర్ ఆడిన సినిమా డ్రామాకు ఐటెం సాంగ్ జోడించినట్టుగా కొత్త కథలు అల్లినప్పటికీ కోర్టు ముందు నిజా నిజాలు తేలిపోయాయి అన్నారు. పూర్తి ఆధారాలు ఉండగా ముగ్గురిని అరెస్టు చేసిన సమయంలో అట్టి ఆధారాలు కోర్టులో ఎందుకు ఇవ్వలేకపోయారని మూడు రోజుల తప్పుడు సాక్షాలతో మరోసారి ప్రజలకు దిరికిపోయారని అన్నారు సోషల్ మీడియాలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు కేటీఆర్ ఇతర మంత్రులు ఎమ్మెల్యేల తీరును తీవ్రంగా విమర్శిస్తున్నారని అయినవారిలో మార్పు రావడంలేదని అన్నారు. మొయినాబాద్ ఫామ్ హౌస్ సంఘటనలో ఉన్న ముగ్గురు వ్యక్తులకు బిజెపి పార్టీకి సంబంధం లేదని తెలిపారు. కేవలం ఫోటోలు ఉన్నంత మాత్రాన పార్టీకి సంబంధం ఉందనడం ఎంతవరకు సమంజసమని, టిఆర్ఎస్ పార్టీ నేతలతో సదరు వ్యక్తులకు వ్యాపార సంబంధాలే ఉన్నాయని తెలిపారు. పోలీసులు తెలిపిన ప్రకారం పట్టుకున్న డబ్బు ఎక్కడుందని, ఆ సమయంలో గన్ మెన్ లు ఎక్కడికి వెళ్లిపోయారని, ఎన్నికల ప్రచారాన్ని వదిలి హైదరాబాదులో నలుగురు ఎమ్మెల్యేలు రావడం ఏమిటని ప్రశ్నించారు. మునుగోడు డ్రామా హైదరాబాద్ కు అక్కడినుండి ఢిల్లీకి ముఖ్యమంత్రి కేసీఆర్ డ్రామాలు చేరుకున్నాయన్నారు. కోర్టులో హాజరు పరచాల్సిన ఆడియో టేపులు రెండు రోజుల తర్వాత బయటకు రావడంతో అవి ఫేక్ ఆడియో లని స్పష్టమైపోయిందన్నారు. మునుగోడులో గెలవలేక అడ్డదారులు తొక్కుతూ బిజెపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారని ఆయన విమర్శించారు .చిన్నచిన్న అంశాలకు వెంటనే మీడియా ముందుకు వచ్చే పోలీసులు ఇప్పటివరకు సరైన ఆధారాలు చూపకపోవడం అనుమానాన్ని రేకెత్తిస్తుందని చెప్పారు. అరెస్టు సమయంలో కోర్టుకు చూపాల్సిన ఆధారాలు రెండు రోజుల తర్వాత బయట పెట్టడం ఏమిటని ప్రశ్నించారు .ఫామ్ హౌస్, ప్రగతి భవన్ సీసీ ఫుటేజీలను ఢిల్లీకి బయలుదేరిన ముఖ్యమంత్రి అక్కడ బస చేసిన వివరాలను, ముఖ్యమంత్రి చాంబర్ లోని ల్యాండ్ ఫోన్ వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# టి20 ప్రపంచకప్‌కు వరుణుడి శాపం



| POS | TEAM | NET RR | POINTS |
|---|---|---|---|
| 1 | NEW ZEALAND | +4.450 | 3 |
| 2 | ENGLAND | +0.239 | 3 |
| 3 | IRELAND | -1.169 | 3 |
| 4 | AUSTRALIA | -1.555 | 3 |
| 5 | SRI LANKA | +0.450 | 2 |
| 6 | AFGHANISTAN | -0.620 | 2 |

## ఒకేరోజు రెండు మ్యాచ్‌ల రద్దు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ 2022లో వర్షం ఆధిపత్యం కొనసాగుతోంది. వరుణుడి ఆటంకంతో దిగ్విజయంగా నాలుగోమ్యాచ్ కూడా మిగిలిపోయింది ఒక్కరోజే రెండు మ్యాచ్‌లు రద్దుచేయించాడు. ఆస్ట్రేలియా ఇంగ్లండ్ జట్ల మ్యాచ్ ఒకటి అయితే ఆఫ్ఘనిస్తాన్ ఐర్లాండ్ జట్లమధ్య జరగాల్సిన మ్యాచ్‌లు వర్షం కారణంగా ఒక్క బంతి పడకుండానే రద్దయ్యాయి. మెల్‌బోర్న్ వేదికగానే జరగాల్సిన ఈరెండు మ్యాచ్‌లు వర్షానికి తోడు నిర్వాహకులు అలసత్వం కారణంగా జరగలేకపోయాయని క్రికెట్ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ఈప్రపంచకప్‌ను వర్షం శాసిస్తోందని, ఇలా వర్షం కారణంగా ఇన్ని మ్యాచ్‌లు రద్దవడం ఇదే తొలిసారని అభిమానులు కామెంట్‌చేస్తున్నారు. ఒక్కగ్రూప్‌వన్‌లోనే మూడు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దవడంతో గందరగోళం నెలకొంది.

ముఖ్యంగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు సెమీస్ అంచుకు చేరుకోలేని పరిస్థితి ఉంది. అంతేకాకుండా ఐర్లాండ్ వంటి చిన్నదేశాలకు మార్గం సులువయింది. మూడుమ ఆ్యచ్‌లు రద్దవడంతో గ్రూప్‌వన్‌లో మూడు జట్లు ఏడేసి పాయింట్లతో సూపర్12ను ముగించే అవకాశం ఉంది. దాంతో సెమీస్ చేరేజట్లు మెరుగైన రన్‌రేట్‌సాధించడం కీలకమైంది. ప్రస్తుతం గ్రూప్‌వన్‌లో కివీస్ మూడు పాయింట్లతో టాప్‌లో ఉంటే ఇంగ్లండ్, ఐర్లాండ్, ఆస్ట్రేలియా తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఈ నాలుగు జట్లు ఒక్కో విజయం సాధించడంతోపాటు రద్దయిన మ్యాచ్‌లుకారణంగామరోపాయింట్ సాధించాయి. రెండుపాయింట్లతో శ్రీలంక ఐదోస్థానంలో ఉండగా ఆఫ్ఘన్ రెండుమ్యాచ్‌లు రద్దవడంతో చివరిస్థానంలో ఉంది. వర్షం కారణంగా మూడు మ్యాచ్‌లు రద్దవడం కారణంగా సెమీస్ ఛాన్స్‌లు న్యూజిలాండ్ ఆసీస్‌లకే ఎక్కువ ఉన్నాయి. కివీస్‌కు 61శాతం, ఆసీస్‌కు 37శాతం శ్రీలంకకు 34శాతం ఉంది. కివీస్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో శ్రీలంక, ఇంగ్లండ్, ఐర్లాండ్‌లతో ఆడుతుంది. ఈమూడుజట్లలో ఇంగ్లండ్‌తో కివీస్‌కు గట్టిపోటీ ఉంది. ఈ మూడు మ్యాచ్‌ల్లో మెరుగైన రన్‌రేట్‌తో రెండు గెలిచినా కివీస్‌కు ఛాన్స్ ఉంటుంది. ఒకటికంటే ఎక్కువ ఓడినా రద్దయినా ఇంటిదారిపడుతుంది. ఇంగ్లండ్ న్యూజిలాండ్, శ్రీలంకతో ఆడుతుండగా ఈరెండు మ్యాచ్‌లను భారీ తేడాతో గెలవాల్సి ఉంది. వర్షంకారణంగా కివీస్‌తో మ్యాచ్‌రద్దవడంతో ఆసీస్ అన్యూహ్యంగారేసులోకి వచ్చింది. కీలక ఇంగ్లండ్‌తో ఆడాల్సిన మ్యాచ్ వర్షంతో రద్దయింది. ఇకపై మ్యాచ్‌లు ఐర్లాండ్, ఆఫ్ఘన్‌లతో తలపడుతుంది. ఈరెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలుసాధిస్తే ఆసీస్‌కు తిరుగుండదు. గ్రూప్‌వన్‌లో సేఫ్‌గా ఉన్న జట్టు కివీస్ అయితే ఇంగ్లండ్, ఆస్ట్రేలియాకు ఛాన్స్ ఉంది. ఎలంక అనూహ్య విజయాలుసాధిస్తే రేసులోకి వస్తుంది.





## ఇలాగే ఉంటే సెమీస్‌కు కూడా చేరలేం

### పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ నిర్వేదం

**పెర్త్:** టి20 ప్రపంచకసప్ 2022 రసవత్తరంగా సాగుతోంది. మద్యమద్యలో వర్షం అడ్డుపడుతున్నప్పటికీ ఆజోష్ మాత్రం తగ్గట్లేదు. ప్రత్యేకించి చిన్నజట్లు తడాఖా చూపుతున్నాయి. గతంలో ఐర్లాండ్ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించగా ఇప్పుడిక జింబాబ్వే వంతువచ్చింది. టైటిల్ హాట్‌ఫేవరేట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిన పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. ఈ రెండు విజయాలు టి20 ప్రపంచకప్ 2022 దశదిశను మార్చేసాయి. వర్షం కూడా దీనికి తోడు కావడంతో పాయింట్ల పట్టిక తలకిందులైంది. పాకిస్థాన్‌కు జింబాబ్వే ఇచ్చిన షాక్ మామూలుస్థాయిలో లేదు. తేరుకోలేకపోతోంది బాబర్ ఆజమ్‌సేన.వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన ప్రభావం జట్టుపై తీవ్రంగాపడింది. భారత్ చేతిలో పరాజయాన్ని చవిచూడటం ఒక ఎత్తయితే జింబాబ్వేను గెలవలేకపోవడం మరోఎత్తుగా ఉంది. ఓటమిని జీర్ణించుకోలేకపోతోంది. జట్టు మొత్తాన్ని నిరుత్సాహానికి గురిచేసింది ఈ పరాజయం. ఓటమి మిగిల్చిన నిరాశ ఆవరించింది ఆజట్టుకు డ్రెస్సింగ్‌రూమ్‌లో. ఈస్థితిలో పాక్ తన తదుపరిమ్యాచ్‌ను 30వ తేదీ ఆడుతోంది. మధ్యాహ్నం 12.30 గంటలకు ఆరంభం అవుతుంది. పెర్త్‌స్టేడియంలో నెదర్లాండ్స్‌ను ఢీకొడుతోంది. టి20 ప్రపంచకప్‌లో తనజట్టు ప్రస్థానంపై బాబర్ మాట్లాడుతూ సెమీ ఫైనల్స్‌కు వెళ్లలేమని అది కష్టం అని తేల్చిచెప్పేసాడు. నిజాయితీగా ఒప్పుకుంటున్నట్లు తెలిపాడు. సెమీస్ చేరే అవకాశాలు లేవన్నాడు. టోర్నమెంట్‌లో ముందడుగు వేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి ఉందని దానికోసం కష్టపడుతున్నామని వరుస ఓటములు తమను నిరాశకు గురిచేశాయనే విషయం అంగీకరిస్తున్నట్లు బాబర్ చెప్పాడు.

## చీటింగ్ చేసినా గెలవలేకపోయిన పాక్





**మెల్‌బోర్న్:** భారత్‌తోజరిగిన ఉత్కంఠపోరులో చివరి బంతికి ఓడిన పాకిస్థాన్ జింబాబ్వేపైనా చివరి బంతికి ఓటమి పాలయింది. తొలిమ్యాచ్‌లో టార్గెట్‌ను కాపాడుకోలేకపోయిన పాక్ రెండోమ్యాచ్‌లో లక్ష్యాన్ని ఛేదించడంలో తడబడింది. జింబాబ్వేపై ఆరుబంతుల్లో పాక్ విజయానికి 11 పరుగులు అవసరం కాగా తొలి బంతికి మూడు రెండో బంతికి నాలుగు మూడో బంతికి ఒకపరుగు వచ్చాయి. మూడు బంతుల్లో 3 పరుగులుచేస్తే పాక్‌దే విజయం. నాలుగో బంతి డాట్‌బాల్‌కావడంతో ఐదో బంతికి మిడాఫ్ మీదుగా భారీ షాట్ ఆడేందుకుయత్నించి నవాజ్ క్యాచౌట్ అయ్యాడు. ఒత్తిడికి లోనయిన పాక్ చివరి బంతి విజయానికి మూడు పరుగులు అవసరం అయ్యాయి. ఎలాగైనా రెండుపరుగులుతీసి మ్యాచ్‌ను టైగా ముగించాలని పాక్ బ్యాటర్లు భావించారు. షాహీద్ ఆఫ్రదీకి బౌలర్ బంతిని వేయడానికిముందే నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న మహ్మద్ వసీం జూనియర్ క్రీజ్‌వదిలి రెండుగజాల దూరం ముందుకువెళ్లాడు. షాహీన్ షాట్ ఆడగానే వసీం వేగంగాపరుగుపూర్తిచేసి మరో రన్‌కోసం వెనుదిరిగాడు. ఫీల్డర్ బంతిని స్ట్రైకర్ ఎండ్‌కు విసరడంతో షాహీన్ రనౌట్ అయ్యాడు. ఒక్కపరుగు తేడాతో మ్యాచ్ జింబాబ్వే సొంతం అయింది. గతంలో ఇంగ్లీష్ బ్యాటర్‌ను భారత క్రికెటర్ దీప్తిశర్మ మన్కడింగ్‌ద్వారా రనౌట్‌చేస్తే పాక్‌మాజీలు అభిమానులు ఆమెను తప్పుపట్టారు. ఇపుడు మాత్రం విజయం కోసం పాక్‌బ్యాటర్‌క్రీజ్‌వదిలి ముందుకు వెళ్లినా ఎవరూ నోరుమెదపడంలేదు. అదే మన అశ్విన్‌చేసి ఉంటే ఎన్ని విమర్శలు చేసేవారో చెప్పలేమని భారతఫాన్స్ ధ్వజమెత్తుతున్నారు.





## పాక్ బ్యాడ్ కెప్టెన్ బాబర్


### షోయబ్ అక్తర్ ధ్వజం

**మెల్‌బోర్న్:** జింబాబ్వేచేతిలో ఒకే ఒక్క పరుగుతేడాతో ఓటమి చవిచూసిన పాక్‌జట్టుపై ఆదేశ అభిమానులు మాజీ క్రికెటర్లు ధ్వజమెత్తుతున్నారు. కెప్టెన్ బాబర్‌ఆజమ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. బాబర్ తీరు వల్లేతమ జట్టు ఓడిందని ఆరోపిస్తున్నారు. జింబాబ్వే చేతిలో ఓటమి తనను తీవ్రంగా బాధించిందన్నాడు. పాకిస్థాన్ సెమీస్ చేరే అవకాశాలు మూసుకుపోయాయయని అక్తర్ అభిప్రాయపడ్డాడు. జట్టులో యావరేజ్ ఆటగాళ్లు ఉన్నందువల్లే ఇలాంటి ఫలితం వచ్చిందన్నాడు. అలాంటి వాళ్లను పక్కనపెట్టాలని తాను రెండునెలలముందే సూచించినప్పటికీ మేనేజ్‌మెంట్ వినిపించుకోలేదన్నాడు. పాకిస్థాన్‌కు ఓ బ్యాడ్‌కెప్టెన్ ఉన్నాడు. ఆతడి సారథ్యంలో నిలకడగా విజయాలు సాధించలేమని అక్తర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. ఫకర్‌జమాన్‌లాంటి ఆటగాడిని ఓపెనర్‌గా రానీయకుండా బాబర్ పక్కనపెట్టాడని అక్తర్ ఆరోపించాడు. నవాజ్‌చివరిబౌలింగ్ వేసిన మూడు మ్యాచ్‌ల్లోను పాక్ ఓడిందని అక్తర్ గుర్తుచేసాడు.

## రెండుదేశాల జట్లలో ఆడిన రిప్పన్ రికార్డ్

**మెల్‌బోర్న్:** న్యూజిలాండ్‌క్రికెటర్ మైకేల్ రిప్పన్ అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. రెండుదేశాలు అంటే న్యూజిలాండ్, నెదర్లాండ్స్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. మైకేల్ రిప్పన్ దక్షిణాఫ్రికాలోజన్మించాడు. చిన్నతనంలోనే కటుంబం నెదర్లాండ్స్‌కు వలసవెళ్లింది. ఇక రిప్పన్ నెదర్లాండ్స్‌లోక్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. 2012లో తొలిసారి కౌంటీ క్రికెట్ ఆడిన మైకెల్‌రిప్పన్ 2013లో నెదర్లాండ్స్‌తరపున అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. డచ్ జట్టుతరపున తొమ్మిది వన్డేలు, 18 టి20 మ్యాచ్‌ల్లోప్రాతినిధ్యం వహించాడు. అయితే ఇటీవలే కుటుంబంతో న్యూజిలాండ్‌లో స్థిరపడిన మైకెల్ రిప్పన్ స్కాట్లాండ్‌తో మ్యాచ్ సందర్భంగా కివీస్ తరపున డెబ్యూమ్యాచ్ ఆడాడు.

## జింబాబ్వే వికెట్ల కింగ్ సికిందర్ రజా





**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో జింబాబ్వే ఎవరూ ఊహించని టాలెంట్‌చూపిస్తోంది. క్వాలిఫయర్ మ్యాచ్‌ల్లో ఐర్లాండ్, స్కాట్లాండ్‌లపై గెలిచి సూపర్12కు అర్హత సాధించిన జింబాబ్వే పెద్దజట్లకు షాకిచ్చే ఆటతీరు కనబరుస్తోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దుకాగా పాకిస్థాన్‌పై ఒక్క పరుగు తేడాతో గెలుపొంది సంచలనం సృష్టించింది. జింబాబ్వే విజయాల్లో కీలకపాత్ర ఆజట్టు స్పిన్ ఆల్‌రౌండర్ సికందర్‌రజాది. టి20 ప్రపంచకప్‌లో జింబాబ్వే గెలిచిన మూడు మ్యాచ్‌ల్లో సికందర్ రజానే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో 48బంతుల్లో 82 పరుగులుచేసిన సికందర్ జింబాబ్వే 174/7 చేయడంలో కీలకపాత్రపోసించాడు. ఆమ్యాచ్‌లో మూడు ఓవర్లు బౌలింగ్‌చేసి 22 పరుగులిచ్చిన రజా ఒక వికెట్ తీసాడు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో జింబాబ్వే ఓడినప్పటికీ రజా మూడు వికెట్లు తీసాడు. బ్యాటర్ల వైఫల్యంతో మ్యాచ్‌చేజారింది. స్కాట్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో నాలుగుఓవర్లలో 20 పరుగులిచ్చి ఒక వికెట్‌తీసిన రజా బ్యాటింగ్‌లోనూ అదరగొట్టాడు. 23 బంతుల్లో 40 పరుగులుచేసి జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు. రజా దూకుడుగా ఆడటంతో 133 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే 18.3 ఓవర్లలో ఛేదించింది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో రజా డకౌట్‌కాగా ఆమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ విఫలం అయినా వరుస బంతుల్లో షాదాబ్, హైదర్ ఆలీని పెవిలియన్‌చేర్చిన సికిందర్ మరుసటి ఓవర్‌లో తొలిబంతికి షాన్‌మసూద్‌ను ఔట్‌చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

# వాణిజ్యం

## మారుతి సుజుకి నికర లాభం రూ.2,062 కోట్లు

**ముంబై, అక్టోబరు 28:** భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి బంపర్ లాభాలను సాధించింది. ఈ యేడాది రెండవ త్రైమాసికంలో నికర లాభం నాలుగు రెట్లు పెరిగి రూ.2,062 కోట్లకు చేరుకుంది. రూ.1,935 కోట్ల అంచనాలను అధిగమించింది. త్రైమాసికంలో ఆదాయం దాదాపు 46శాతం పెరిగి రూ.29,931 కోట్లకు చేరుకుంది. అనుకున్న అంచనాల కంటే రూ.29,558 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. త్రైమాసికంలో మొత్తం అమ్మకాల పరిమాణం మునుపటి సంవత్సరం కంటే 36శాతం ఎక్కువగా ఉంది. అంటే నికరంగా 5,17,395 యూనిట్లు పెరిగింది. వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచన కంటే ముందు ఆదాయాలు మూడు రెట్లు పెరిగి 2,770 కోట్ల రూపాయలకు చేరుకోవడంతో కార్యాచరణ పనితీరు పూర్తిగా మెరుగుపడింది. అయితే ఈ యేడాది సమీక్షిస్తున్న త్రైమాసికంలో





ఆపరేటింగ్ మార్జిన్ 509 బేసిస్ పాయింట్లు 9.25 శాతానికి పెరిగింది. త్రైమాసికంలో కంపెనీ నిర్వహణ పనితీరులో కూడా మంచి మెరుగుదల కనిపించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ మార్జిన్లు మంచి జంప్‌ను నమోదు చేశాయి. త్రైమా సిక ఫలితాల తర్వాత స్టాక్‌లో కూడా కొనుగోళ్లు కనిపించాయి. చివరి గంట ట్రేడింగ్‌లో ఈ షేరు 3శాతానికి పైగా పెరిగింది. అమ్మకాల శాతం ప్రకారం ముడిసరుకు ధర సంవత్సరానికి 390 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఇతర ఖర్చులు 190 బిపిఎస్ తగ్గాయని కంపెనీ తెలిపింది. మెరుగైన వినియోగం, లాభదాయకత మెరుగుపడిన డిమాండ్ కారణంగా పెరిగిన విక్రయాలతో మంచి లాభాలను అందుకున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,746.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 203.01 పాయింట్లు పెరిగి 59,959.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 49.85 పాయింట్లు లాభపడి 17,786.80 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, కోటక్ మహీంద్ర బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టాటా స్టీల్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టపోయాయి. భవిష్యత్తుపై సానుకూల వృద్ధి అంచనాల నేపథ్యంలో నారాయణ హృదయాలను





షేరు ఇంట్రాడేలో 9శాతానికి పైగా పెరిగింది. చివరకు 4.77 శాతం లాభపడి 766 రూపాయల వద్ద నిలిచింది. ఇన్ఫీబీమ్‌కు పేమెంట్స్ లైసెన్స్ ఇవ్వడానికి ఆర్‌బిఐ అంగీకరించింది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 19.72 శాతం పెరిగి 17.30 రూపాయలకు చేరింది. సెప్టెంబరు త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించిన టాటా కెమికల్స్ షేరు 4.73 శాతం క్షీణించి 1,132 రూపాయల వద్ద స్థిరపడింది.

## నిరాశపరచిన అమెజాన్ ఫలితాలు

**ముంబై, అక్టోబరు 28:** అమెరికాకు చెందిన ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లో మార్కెట్ అంచనాలను అందుకోలేకపోయింది. అలాగే నాలుగో త్రైమాసికంలో స్వల్ప వృద్ధిని అంచనా వేసింది. దీంతో మార్కెట్ అనంతర ట్రేడింగ్‌లో ఆ కంపెనీ షేరు విలువ 13 శాతం మేర పడింది. ఈ క్రమంలో నియామకాలను కూడా తగ్గించుకోవాలని ఆ కంపెనీ చూస్తోంది. అమ్మకాల్లో క్షీణత,





మాంద్యం భయాల నేపథ్యంలో ఆ కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా సంస్థలు నియామకాలను తగ్గించుకుంటామని ప్రకటించడం విశేషం. మూడ త్రైమాసిక ఫలితాల్లో అమెజాన్ 127.10 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ప్రకటించింది. ఆదాయం 19శాతం వృద్ధిని నమోదు చేసినప్పటికీ, వాల్‌స్ట్రీట్ అంచనాలు అందుకోలేకపోయింది. దీనికి తోడు నాలుగవ త్రైమాసికంలో రెవెన్యూ 140 బిలియన్ డాలర్ల నుంచి 148 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని కంపెనీ అంచనా వేసింది. అనలిస్టుల 155.15 బిలియన్ డాలర్లు అంచనాలకు ఇది దూరంగా ఉండడం నిరాశపరిచింది. దీంతో షేరు విలువ కుంగింది. ఈ క్రమంలోనే కొన్ని వ్యాపారాల్లో నియామకాలను నిలిపివేయాలని అమెజాన్ నిర్ణయించింది. మూడు త్రైమాసికంలో మధ్యస్థాయి అమ్మకాలు నమోదు కావడం, విదేశీ కరెన్సీ ద్వారా ఎదురవుతున్న సవాళ్లు నాలుగో త్రైమాసికంపై ప్రభావం చూపనున్నాయని అమెజాన్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ బ్రెయిన్ ఒల్సావ్స్కి చెప్పారు.

## ట్విట్టర్ మాజీ సిఇఒకు రూ.3.37 లక్షల కోట్లు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ప్రపంచ బిలియనీర్, ఎలాన్ మస్క్ మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌ను సొంతం చేసుకున్నారు. అయితే ఈ డీల్‌ను పూర్తి చేసిన వెంటనే కీలక ఎగ్జిక్యూటివ్‌లపై వేటు వేయడం సంచలనం సృష్టించింది. 44 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.3.37 లక్షల కోట్లు టేకోవర్ డీల్ తర్వాత ట్విట్టర్ మాజీ సిఇఒ పరాగ్ అగర్వాల్, సిఎఫ్‌ఓ నెడ్ సెగల్, చీఫ్ లీగల్ ఆఫీసర్ విజయ గద్దె తొలగింపు తర్వాత భారీ మొత్తం అందుకోబోతున్నారు. ముఖ్యంగా భారత సంతతికి చెందిన పరాగ్ అగర్వాల్‌కు సుమారు 42 మిలియన్ డాలర్ల అత్యధిక చెల్లింపును అందుకోబోతోన్నారు. మొత్తంగా తొలగించిన టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు 88 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఐఐటి బాంబే, స్టాన్‌ఫోర్డ్ పూర్వ విద్యార్థి పరాగ్ అగర్వాల్ 2011లో ట్విట్టర్‌లో చేరారు. 2017 నుంచి ట్విట్టర్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసరుగా ఉన్న ఆయనకు గత యేడాది నవంబర్‌లో సిఇఒ నియమించింది కంపెనీ. 2021 నాటికి పరాగ్ మొత్తం పరిహారం 30.4 మిలియన్ డాలర్లు. కాగా ట్విట్టం స్వాధీనం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ట్విట్టర్ సిబ్బందిలో 75శాతం లేదా 5,600 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు గతంలో నివేదికలు పేర్కొన్నాయి. ట్విట్టర్ పునర్వ్యవస్థీకరణతో పాటు, ఉద్యోగులపై వేటు తప్పదనే అంచనాలొచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని ఇటీవల ట్విట్టర్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా మస్క్ ట్విట్టర్ ఉద్యోగులతో హామీ ఇచ్చారు. అయితే మస్క్ టేకోవర్, కీలక ఉద్యోగులపై వేటు తర్వాత ఉద్యోగులు ఇప్పటికీ ఆందోళన చెందుతున్నారు.



## 65% మెటా షేర్ల పతనం

**వాషింగ్టన్, అక్టోబరు 29:** సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. కంపెనీ వరుసగా రెండో త్రైమాసికంలోనూ తక్కువ ఆదాయాలను నమోదు చేయడంతో కంపెనీకి కష్టాలు మరింత పెరిగాయి. పైగా కంపెనీ ఆదాయం గతంతో పోలిస్తే 4 శాతం మేర తగ్గింది. ప్రస్తుతం ఇది 27.71 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇటువంటి పరిస్థితుల్లో మెటా షేర్లు వాల్‌స్ట్రీట్‌లో భారీగా పతనం అవుతున్నాయి. ఒక్కరోజే మెటా షేర్ ఏకంగా 25 శాతం పతనమైంది. దీంతో ఈ యేడాది కంపెనీ షేర్లు ఏకంగా 65 శాతం వరకు పతనం అయ్యాయి. కంపెనీ మార్కెట్ విలువ కూడా భారీగా ఆవిరై 67 బిలియన్ డాలర్లకుపైగా విలువ హరించుకుపోయింది. ఈ క్రమంలో మెటావర్స్‌పై కంపెనీ వృధా ఖర్చు చేస్తోందంటూ ఆల్టిమీటర్ కేపిటల్ సిఇఒ బ్రాడ్ గర్ట్నెర్ మార్క్ జుకర్‌బర్గ్‌కు లేఖ రాశారు. దేశంలోని ప్రఖ్యాత ప్రైవేట్ రంగం బ్యాంకు కోటక్ మహీంద్రా హెడ్ ఉదయ్ కోటక్ ఫేస్‌బుక్‌పై తొలిసారిగా ట్విట్టర్‌లో స్పందించారు. కేవలం ఒక్కరోజు షేర్లు 25శాతం పతనమయ్యాయని, అమెజాన్ షేర్లు కూడా ఇదే దారిలో పయనిస్తాయన్నారు.



## ట్విట్టర్‌ను కైవసం చేసుకున్న మస్క్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన నేపథ్యంలో భారతప్రభుత్వం స్పందించింది. యజమానులు ఎవరైనా సరే, దేశ చట్టాలను అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది. యజమానులతో సంబంధం లేకుండా సామాజిక మాధ్యమ సంస్థలు అనుసరించాల్సిన నిబంధనలు, చట్టాలు అలాగే కొనసాగుతాయి అని ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించినట్లు తెలిసింది. అలాగే ట్విట్టర్‌లో నిషేధం ఎదుర్కొంటోన్న వారి గురించి ప్రభుత్వం ఏం ఆలోచిస్తుందని అడగ్గా, మంత్రి పరోక్షంగా స్పందించారు. కొన్ని నెలల సంప్రదింపులు తర్వాత అతిత్వరలో సవరణ చేసిన కొత్త ఐటి నిబంధనలు విడుదల కానున్నాయని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న నకిలీ వర్తాలను ప్రసారం చేసేలా ఉన్న కొన్ని కంటెంట్లను, ఖాతాలను సామాజిక మాధ్యమం నుంచి తొలగించాలని ట్విట్టర్‌ను కేంద్ర ప్రభుత్వం ఈ రెండేళ్లలో పలుమార్లు ఆదేశించింది. అయితే వాటిని తొలగించేందుకు సామాజిక మాధ్యమం అంగీకరించడం లేదని కేంద్రం ఆరోపిస్తోంది. ఇది ప్రభుత్వం, సామాజిక మాధ్యమ సంస్థ మధ్య విభేదాలకు దారితీసింది. కాగా వివిధ పరిణామాల మధ్య ఎట్టకేలకు ఆ సంస్థ కొనుగోలు ప్రక్రియను మస్క్ పూర్తి చేశారు.



## సెంచరీ టెక్స్‌టైల్స్ నికర లాభం రూ.70కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆదిత్య బిర్లా గ్రూప్ కంపెనీ సెంచరీ టెక్స్‌టైల్స్ అండ్ ఇండస్ట్రీస్ ఆకర్షణీయ ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 59శాతం పెరిగి రూ.70కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో కేవలం 44 కోట్ల రూపాయలు ఆర్జించింది. మొత్తం ఆదాయం కూడా 1,034 కోట్ల రూపాయలు నుంచి 1,242 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే మొత్తం వ్యయాలు 972 కోట్ల రూపాయల నుంచి రూ.1125 కోట్లకు చేరాయి. కంపెనీ టెక్స్‌టైల్స్, పల్ప్, పేపర్, రియాల్టీ బిజినెస్‌లను నిర్వహిస్తున్న విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.

# వ్యాధినిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని..



**చిరు ధాన్యాల సాగు మహిళలకి ఆహారభద్రతనీ, ఆర్థిక భద్రతని ఇస్తుందని నమ్మారామె! 'సబల స్వచ్ఛద సంస్థ'ను స్థాపించి 1000 మంది మహిళా రైతులకు ఏకం చేసి, లక్షల్లో వ్యాపారం చేసేందుకు కావాల్సిన ఆత్మవిశ్వాసాన్ని అందిస్తున్నారు విశాఖపట్టానికి చెందిన కొమ్మోజుల సరస్వతి.**


డిగ్రీ తర్వాత.. మహిళా సాధికారతకోసం పనిచేసే ఓ స్వచ్ఛంద సంస్థలో చేరాను. ఆ కార్యక్రమాల్లో భాగంగా.. గృహహింసపై మహిళల్లో అవగాహన తీసుకురావలడానికి విజయనగరం వెళ్లా. కొన్ని ఊళ్లలో వృద్ధులు, చిన్నపిల్లలు తప్ప నడివయసు వాళ్లు లేరు. అడిగితే.. ఉపాధి కోసం వలస వెళ్లారన్నారు. ఇంకా ఆరా తీస్తే.. అక్కడ సరుగుడు, నీలగిరి చెట్లు పెంచుతున్నారే తప్ప ఆహార పంటలు వేయడం లేదు. ఉపాధి అవకాశ్యాలు కరవవ్వడం, వ్యవసాయం లేకపోవడం, పోషకాహారలోపం వంటివి కూడా మహిళలపై కనిపించని హింసకి కారణమవుతున్నాయని గ్రహించాను. ఇక్కడి ప్రజలని ముఖ్యంగా మహిళలని తిరిగి సాగు బాట పట్టించాలనిపించింది. అలా 2002లో సబల స్వచ్ఛంద సంస్థ ఏర్పాటైంది.

**పంటమార్పి....** ఇంటి వంటలో మార్పురావాలంటే. పంటలో మార్పు తేవాలి. చిరుధాన్యాల సాగు భిన్నంగా ఉంటుంది. మనకు తెలికుండానే పొంగల్లపై రకరకాల ఆకుకూరలు పండుతాయి. అవన్నీ వంటింట్లోకి వసే పోషకాహార లేమికి తేలిగ్గా చెకొపెట్టొచ్చు. సేంద్రియ పద్ధతుల్లో పండిస్తే నేలా సారవంతం అవుతుంది. ఈ లక్ష్యంతోనే చిరుధాన్యాలని పండిద్దామని గ్రామస్తులని అడిగా. మొదట్లో ఎవరూ ఒప్పుకోలేదు. రుణాలు రావన్నారు. లాభం ఉండదన్నారు. ఇలా కాదని.. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీతో కలిసి రైతులతో ఒక ఒప్పందం చేసుకున్నా చిరుధాన్యాల సాగుకు ముందుకొచ్చిన రైతులకు ఆర్థిక సాయం చేస్తాం అయితే సేంద్రియ ఎరువులనే వాడాలి. తీసుకున్న డబ్బుని ఏడాదికి రూ.వెయ్యి చొప్పున తిరిగి విత్తనాల రూపంలో చెల్లించాలనే నిబంధనలను పెట్టాం. చాలా కష్టమ్మీద గొల్లలపాలెం, సుంకరపాలెం వంటి ఐదూళ్ల వాళ్లు ముందుకొచ్చారు. 200 ఏకరాల్లో సాగును ప్రారంభించారు. వీళ్లలో ఎక్కువమంది మహిళలు! ఇది మా తొలి విజయంనెమ్మదిగా మిగతా రైతులు తోడయ్యారు. కానీ అందరికీ ఆర్థిక సహకారం అందించలేని పరిస్థితి అందుకే విత్తనాలు మాత్రం సమకూరుస్తామని భరోసా ఇచ్చా. పంట చేతికొచ్చాక ఒక వంతుకి రెండొంతుల విత్తనాలు మాకివ్వాలి. ఇలా విత్తన బ్యాంకుల్ని బలపరిచా. చిరుధాన్యాల చెల్లెళ్ల సంఘాన్ని ఏర్పాటు చేసి.. 'పాత పంటలు-సరికొత్త వంటలు' పేరుతో కార్యక్రమాలు నిర్వహించాం. చిరుధాన్యాలతో ఏమేం చేయచ్చో అవగాహన కల్పించా. నాబార్డ్ సాయంట రైతు క్లబ్బులు ఏర్పాటు చేశాం. బ్యాంకు అధికారులతో మాట్లాడి రైతులకు రుణాలు ఇప్పించాం.

**అడ్డూలు - కిచిడీతో...** నాబార్డ్, వ్యవసాయ పరిశోధన కేంద్రం సహకారంతో రైతులు ప్రగతి బాటపట్టారు. దిగుబడులు బాగా పెరిగాయి. సొంతానికి వాడుకోగా ఇంకా ఉత్పత్తులు మిగిలేవి. కానీ ప్రభుత్వం వీటిని కొనుగోలు చేయదు. మరేం చేయాలి? అందుకే మేమే కొర్రలు, చోళ్లను కొనుగోలు చేసి.. పేదలకు తక్కువ ధరకే విక్రయించాం. తర్వాత చిరుధాన్యాల ఉత్పత్తి దారుల సంఘాన్ని ఏర్పాటు చేసి.. వాళ్లలో వాళ్లే కొనుగోలు చేయడం, నిల్వ ఉంచడం, మార్కెటింగ్ చేసుకోవడం మొదలు పెట్టారు. 90 మంది మహిళలకి చిరుధాన్యాలతో బిస్కెట్లు, కిచిడీ, లడ్డూలు, ఇడ్లీఉ వంటి 30 రకాల ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇచ్చాం. వీళ్లంతా యూనిట్లు ఏర్పాటు చేసుకుని వారి ఉత్పత్తుల్ని విక్రయించుకుంటున్నారు. వీరంతా ఏటా రూ.60 లక్షలకు పైగా వ్యాపారం చేస్తున్నారు. ఈకార్యక్రమాలు 50 గ్రామాల్లో విస్తరించాయి. ఇప్పుడు 900 ఎకరాల్లో చిరుధాన్యాలు సాగవుతున్నాయి. వెయ్యి మంది మహిళా రైతులతో..

35 గ్రామాల్లో మా రైతు క్లబ్బులున్నాయి. ఎవరికి విత్తనాలు కావాలన్నా ఇవ్వడానికి మా సంఘం సిద్ధంగా ఉంటుంది. మా చిరుధాన్యాల చెల్లెళ్ల కలిసి మెగా ప్రాసెసింగ్ యూనిట్‌ని స్థాపించి, వ్యాధినిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని ప్రతి ఒక్కరికీ అందించాలనేది నా కల. ❑

# చర్మానికి తగినట్టుగా..



**రసాయనాలున్న ప్యాక్‌లతో కాకుండా వంటింటి పదార్థాలతోనే ముఖాన్ని మెరిపించవచ్చు అంటున్నారు నిపుణులు. అందుకు కొన్ని మెలకువలు చెబుతున్నారు.**

ఉదయాన్నే పాల ప్యాకెట్ కట్ చేసి గిన్నెలో నింపిన తర్వాత ప్యాకెట్ అంచుల్లో పేరుకొన్న క్రీంను చిన్న గిన్నెలో తీసి విడిగా ఉంచాలి. ఈ క్రీంను అరచేతిలో వేసి ముఖం. మెడ, చేతులకు మృదువుగా రాయాలి. సాధారణ, పొడారే చర్మం ఉన్నవారికి ఇది మంచి మసాజ్ అవుతుంది. రక్తప్రసరణ మెరుగ్గా జరిగి, చర్మం మృదువుగా మారుతుంది. ఓ పావుగంట ఆరనిచ్చిన తర్వాత, ఒక గిన్నెలో రెండు చెంచాల శనగపిండి లేదా పచ్చి పెసరపిండికి పావు చెంచా నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని ముఖానికి రాసి కడిగితే చాలు. వారం రోజులు ఇలా చేస్తే చర్మం మెరుపులీనుతుంది. జిడ్డు చర్మం మెరుపులీనుతుంది. జిడ్డు చర్మం, మొటిమల సమస్య ఉన్నవారు ఈ పచ్చిపాల మీగడను వాడకపోవడం మంచిది.

**జిడ్డు చర్మం వారికి..** కూరగాయలు కోనేటప్పుడు టమాటాల్లో ఓ అరచెక్కను విడిగా తీసి ఉంచాలి. ఈ టమాటా ముక్క మీద రెండు చుక్కలతేనె వేసి ముఖానికి, మెడకు రుద్ది పదినిమిషాలు ఆరనిచ్చి, గోరువెచ్చని నీటితో కడిగితే చాలు. జిడ్డు చర్మం వారికి టమాటా రసం మెరుపునిస్తుంది. సహజసిద్ధ బ్లీచ్‌గా పనిచేసి, చర్మంపై ఉన్న నల్లని మచ్చలను దూరం చేస్తుంది. ఒక బంగాళా దుంపను తురిమి దాన్నుంచి రసం విడిగా తీసి రెండు చుక్కల తేనె కలిపి ముఖానికి, మెడకు రాసి ఆరనివ్వాలి. పావుగంట తర్వాత చన్నీళ్లతో కడిగితే ఇది చర్మంపై బ్లీచ్‌గా పనిచేసి, ముఖచర్మాన్ని కాంతవంతంగా మారుస్తుంది పొడి చర్మం ఉన్నవారు టమాటా, బంగాళాదుంపకు దూరంగా ఉండాలి. లేదంటే మరింత పొడిబారే ప్రమాదం ఉంది.

**పండ్లతో..** బొప్పాయి లేదా అరటిపండును సలాడ్ కోసం కోసినప్పుడు రెండేసి చెంచాల చొప్పున ముక్కలను విడిగా తీసి మిక్సీలో వేయాలి. ఈ మిశ్రమంలో పావుచెంచా తేనె కలపాలి. ముందుగా ముఖాన్ని మురికి లేకుండా శుభ్రపరిచి, ఆ తర్వాత ఈ పండ్ల మిశ్రమాన్ని రాసి, మృదువుగా మర్దనాచేసి పావుగంట ఆరనిచ్చి కడిగితే చాలు. సహజ పోషకాలు చర్మానికి అంది ముఖం కొత్త మెరుపును సంతరించుకుంటుంది. తర్వాత సబ్బు లేదా సున్నిపిండి వంటివి రాయాల్సిన అవసరం లేకుండానే చర్మం శుభ్రపడుతుంది. ఇలా ఓ వారం చేస్తే చాలు. ముఖ సౌందర్యం మెరుగుపడుతుంది. అనుకోకుండా బయటికి వెళ్లాల్సి వచ్చినప్పుడు ఒక క్యారెట్‌ను తురిమి రసం తీసి సమానపాళ్లలో తేనె కలిపి ముఖానికి పట్టించి ఆరనివ్వాలి. చన్నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. ముఖం అప్పటికప్పుడు కాంతివంతంగా కనిపిస్తుంది. ❑

# తళుకులీనుతూ పచ్చందాలు





బంగారు నగల్లో అక్కడక్కడా తళుకులీనుతూ కనిపించే జేడ్‌లు.. ఆభరణాలకి ఎంత నిండుదనం తీసుకొస్తాయో తెలిసిందే. ఇప్పుడు ట్రెండు కాస్త మారింది. జెడ్‌కే అక్కడక్కడా బంగారం తోడై మెరుస్తోంది. అచ్చంగా జేడ్‌తో చేసిన గాజులు, హారాలు, చెవిపోగులు ట్రెండ్‌గా మారాయి.










**చెలి చిట్కా**



నూలు, ఉన్ని దుప్పట్లు మృదువుగా కొత్తవాటిలా మెరవాలంగటే వాటిని జాడించే నీటిలో రెండు కప్పుల వెనిగర్ వేయండి.

# ఆరోగ్య భాగ్యం

## పిల్లల్లో గుండె జబ్బులు-2



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

▸ పాటెంట్ డక్టస్ ఆర్టిరియోసిస్ (పిడిఎ), ఫాలేట్ టెట్రాలజీ ద్వారా చెడు రక్తం మంచి రక్తంలో కలిసిపోయి వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుంది. 8మీ.మి. ఉన్న రంధ్రాలు పుట్టిన 4.5 సంవత్సరాలకు మూసుకొనిపోతే, పెద్ద రంధ్రాల్ని శాస్త్ర చికిత్స ద్వారా నయం చేయవచ్చు.

▸ గుండె యొక్క ప్రధాన రక్తనాళం బృహద్ధమని శ్వాసకోశ సిర పల్మోనపరీ ఆర్డర్ ఇరుకైపోవడం వల్ల కూడా సయానోటిక్ గుండె జబ్బులు ఏర్పడతాయి.

▸ కార్డియోపతి అరుదుగా వస్తుంది. దీని వల్ల గుండె శరీరంలోని మిగిలిన భాగాలకు రక్తాన్ని పంపిణీ చేయడం కష్టం. మయోకార్డిటిస్, వైరస్ ఇన్ఫెక్షన్స్ వల్ల ఒకరి రోగనిరోధక వ్యవస్థ వారిపై దాడి చేసినపుడు సంభవించే అరుదైన పరిస్థితి వుంటుంది. కార్డియాక్ బెంబెక్ బి, లోపంతో వచ్చు వెట్ బెరిబెరి, థయామిన్ లోపం వల్ల కణాల్లో లీక్టిక్ ఆమ్లం ఎక్కువయి, ద్రవాల మోతాదు పెరగడంతో గుండె బలంగా, ఎక్కువ పనిచేయడం వల్ల (90%) గుండె వ్యాధులు వస్తాయి. వ్యాధి తీవ్రతను బట్టి వీటినే మైల్డ్ మరియు తీవ్రమైన గుండె జబ్బులుగా పరిగణించ వచ్చు.

పల్మోదరీ ఆర్టరీ బాండింగ్ ద్వారా నయం చేసుకోవచ్చు. రంధ్రాలు చిన్నవైతే వాటికి చికిత్స అవసరం లేదు. రంధ్రం పరిమాణాన్ని బట్టి శస్త్ర చికిత్స అవసరం ఉండదు. ఆహారం, మందుల ద్వారా నయం చేయవచ్చు. అయోడి



**జాగ్రత్తలు- చికిత్స :** ప్రెగ్నెన్సీ లో ఇష్టానుసారం మందులు వాడరాదు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్లలోపం, రక్త హీనత లేకుండా చూసుకోవాలి. బి.పి షుగర్, థైరాయిడ్ వ్యాధులు కంట్రోల్‌లో ఉండాలి. న్యూమోనియా, ఫ్లూ, రూబెల్లా వ్యాధులకి వాక్సిన్స్ తీసుకోవాలి. గుండె జబ్బుల్ని నెగ్లెక్ట్ చేయడం వల్ల లంగ్స్ పాడయిపోతాయి డాక్టర్ల పర్యవేక్షణలో మందులు, ఆంటి బయాటిక్స్, శస్త్ర చికిత్స క్రాథటరైజేషన్, ఓపెన్ హార్ట్ సర్జరీ, హార్ట్‌లంగ్ మిషన్‌తో

వాడాలి. పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలి. ముందు జాగ్రత్తలు, చికిత్స ద్వారా 30–70% వ్యాధు కంట్రోల్ చేయవచ్చు.

# సరైన సమాధానంతోనే..



**కొందరు అమ్మాయిలు వెళ్లిన ఇంటర్వ్యూలో పాత కొలువు నుంచి బయటకెందుకు రావాలని అనుకుంటున్నావని అడిగితే, సరైన సమాధానం ఇవ్వలేకపోతారు. ఇది వాళ్ల అర్హతలను తారుమారు చేస్తుంది. దాంతో కొత్త కొలువును దక్కించుకోలేకపోయితారు. అందుకు ఇలాంటి ప్రశ్నలు ఎలా ఎదుర్కోవాలో నిపుణులు చెబుతున్నారు.**

కొత్త చోటకు ఇంటర్వ్యూ కెళ్లినప్పుడు పాత కొలువును వదిలి రావడానికి కారణాన్ని చెప్పాల్సి ఉంటుంది. ఈ రెండింటికీ సరైన సమాధానం చెప్పడం అత్యంత ముఖ్యం లేదంటే ఆశించింది దక్కదు. అందుకే సరైన సమాధానం చెప్పడానికి సిద్ధం కావాలి. పాత సంస్థ గురించి తక్కువగా మాట్లాడకూడదు. అలాగే అక్కడి బాధ్యతల్లో అసంతృప్తి కలిగిన కారణమే. ఈ కొత్త కొలువుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పడమూ సరికాదు. ఆచితూచి చెప్పే సమాధానాలే కొత్తచోట అర్హత సాధించేలా చేస్తాయి.

ఇలా చెప్పొచ్చు. గత సంస్థ నుంచి బయటకు రావడానికి కారణాన్ని పలు రకాలుగా చెప్పొచ్చు. పాత సంస్థలో చాలా ఏళ్లగా చేస్తుండటంతో ఎదుగుదల కనిపించడం లేదనొచ్చు. ఆ అనుభవంతో వేరేచోట స్థానాన్ని దక్కించుకొని కొత్త లక్ష్యాలతో ముందుకెళ్లొచ్చని భావిస్తున్నట్లు చెప్పడం బాగుంటుంది. మీ రంగంలో ఆధునిక సాంకేతికతను తెలుసుకొనే అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని చెప్పినా ఫర్వాలేదు. పెరగనున్న ఆదాయంతో ఆర్థికంగానూ ఎదుగుదల ఉంటుందనే ఆలోచనే ఈ అడుగువేసేందుకు కారణమైందనాలి. చదువు పూర్తయ్యాక, తెలిసిన వాళ్లు చెప్పడంతో చేరానని, అయితే అనుకున్న కెరియర్‌కు సంబంధించిన అవకాశాలు ఇక్కడ ఉండటంతో ఇంటర్వ్యూకి వచ్చానని చెప్పాలి. కలలు కన్న లక్ష్యాన్ని సాధించాలంటే ఈ తరహా సంస్థలో అవకాశాలుంటాయన తెలిసిందనాలి. నా నైపుణ్యాలన్నింటినీ వినియోగించే అవకాశం ఉండని పాత ఉద్యోగంలోకన్నా, సవాళ్లను ఎదుర్కొంటూ పనిచేయాలనే అభిప్రాయమే ఈ కొత్త ప్రయత్నమని చెబితే చాలు. ❑

# పొట్ట కనిపించకుండా..



**అందంగా కనిపించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు.** కొందరికి ఏ దుస్తులు వేసుకోవాలన్నా.. పొట్ట కనిపిస్తుందనే బాధ. అలాంటప్పుడు ఈ చిట్కాలు పాటిస్తే సరి. మీరు జీన్స్ వాడితే హైవెయిస్ట్ రకాన్ని ఎంచుకోండి. ఎక్కువ కుచ్చిళ్లు ఉన్న లెహెంగాలకు బదులు బాక్స్ ప్లీటెడ్ తరహాని వేసుకుంటే మీ సమస్య కనిపించదు.

▸ నిలువు గీతలున్న డ్రెస్‌లు పొట్ట కనిపించనివ్వవు సరికాదా.. పొడవుగానూ కనిపించేలా చేస్తాయి. ఆర్గాంజా, బెనారస్ వంటివాటికి బదులు షిఫాన్, జార్జెట్, హ్యాండ్‌లూమ్ రకాలు బాగా నప్పుతాయి. అయితే ఏ లైన్, కలీ డిజైన్లలో కుర్తాల ఎంపిక మేలు.

▸ పొడుగాటి మ్యాక్సీ డ్రెస్ ఎంచుకుంటున్నా, పలాజో వేసుకుంటున్నా ఓ బెల్టు పెట్టుకోవడం మంచిది. అయితే బెల్టులు సన్నగా ఉండేలా చూసుకోండి. రాప్ టాప్‌లు బాగుంటాయి. స్టేట్‌మెంట్ జ్యూయలరీ అంటే పెద్ద చెవి పోగులు, నెక్లెస్ వంటి ధరిస్తే చాలు. అవి ఎదుటిఆరి దృష్టిని ఆకర్షించి.. పొట్ట కనపించకుండా చేస్తాయి. ట్రెండీ లుక్‌తో ఆకటుకోగలరు. ❑

# నాగారాధన



కార్తిక శుద్ధ చవితినాడు నాగవ్రతం చేయాలని 'చతుర్వర్గ చింతామణి' వివరించింది. సంతాన, సౌభాగ్యం కోసం స్త్రీలు సర్ప పూజలు చేస్తారు. నాగదోషం వల్ల సంసారంలో సమస్యలొస్తాయని, పరిహారంగా నాగేంద్రుని అర్చించాలని నమ్ముతారు. సంతానం ఇబ్బందులు ఎదుర్కోకుండా, అపమృత్యువును అధిగమించడానికి నాగప్రతిష్ఠ చేసే ఆచారమూ ఉంది. జానపదులు జీవితాల్లో నాగారాధన ప్రముఖమైంది.జీవావరణ కార్తిక శుద్ధ చవితే నాగులచవితి. అంతుకు ముందురోజే ఆలయాలు, ఊరి వెలుపల పాముల పుట్టల దగ్గర అలికి ముగ్గులు పెడతారు. పండ్లు, చలిమిడి, చిమ్మిరి సిద్ధం చేసుకుంటారు. నాగుల చవితినాడు వేకువ జామునే పుట్ట దగ్గర పూజ చేసినైవేద్యాలు సమర్పిస్తారు. కొందరు వడపప్పు, కోడిగుడ్లు, కాల్చిన తేగలు, తాటి బుర్రగుంజు కూడా నివేదిస్తారు. సంతానం కలగకపోవడం, వినికిడి లోపం, మాటలు సరిగా రాకపోవడం తదితర దోషాల పరిహారానికి నాగారాధన చేస్తారు. పూజ తర్వాత పుట్ట బంగారం పేరుతో మట్టి తీసి చెవులకు అద్దుకుంటారు.



యోగశాస్త్రపంగా.. జ్యోతిష, యోగశాస్త్రాల పరంగానూ ప్రాముఖ్యత సంతరించుకుంది నాగుల చవితి. కుండలినీ యోగ సాధనక పాముపుట్ట నిదర్శనమని, సాధకుడి శరీరం నవరంధ్రాలతో కూడిన పాము పుట్టులాంటిదని చెబుతారు. నాగుపాము, శైవ, వైష్ణవ భేదాలకు అతీతంగా శివుడి మెళ్లో అలంకారంగా, శ్రీమహావిష్ణువుకు పాన్పుగా ఉంది. మన శరీరంలోని జడ, పింగళ నాడులను ఆడ, మగ సర్పాలతో పోలుస్తారు. నాగులకు జన్మస్థానం పాతాళమని పురాణాలు వివరించినప్పటికీ భూమిమీద ప్రకృతి అంటే ముక్కువకొద్దీ ఇక్కడికొచ్చి సంచరిస్తాయంటారు. దేవ గంధర్వ, యక్ష, పితృ, రాక్షస గణాల వరుసలో సర్పగణమూ ఉంది. ఒంటినిండా సర్పాలు, తలమీద పడగ, ఒడిలో పిల్లవాడతో ఉన్న మనాసాదేవి సుపరిచితమే. ఆ దేవిని చకట్టు పుట్ట–గుట్ట రూపంలో గ్రామ దేవతగా ఆరాధిస్తారు. ఆ తల్లి ఒడిలని పిల్లవాడే ఆస్తీకుడు. అతడు సర్పయాగాన్ని ఆపి వాటిని రక్షించాడు. ఆస్తీకుడి పేరు చెబితే పాములు పక్కకు తొలగిపోతాయి. దేవీభాగవతంలోని మానసాదేవి ఆరాధన సర్పారాధనే. సర్పభయాన్నీ విషప్రభావాన్నీ పోగొట్టి సంపదలనూ, సంతానాన్నీ ప్రసాదిస్తుంది. క్షీరసాగరమథనంలో గరళాన్ని మింగినప్పుడు, ఆ విషం శివుడి మీద ప్రభావం చూపకుండా అడ్డుకుంది మానసాదేవే. అందంగా గౌరవర్ణంలో ఉన్నందున జగద్గౌరి, శివుడి శిష్యురాలు కనుక శైవి. శ్రీకృష్ణుడి భక్తురాలు కనుక వైష్ణవి. నాగులకు సోదరి కనుక నాగభగిని, సర్పయాగంలో వాటిని కాపాడటాలని నాగేశ్వరి అన్నారు.

ఆధ్యాత్మికం

# టి20 ప్రపంచకప్‌కు వరుణుడి శాపం

GROUP 1

| POS | TEAM | NET RR | POINTS |
|---|---|---|---|
| 1 | NEW ZEALAND | +4.450 | 3 |
| 2 | ENGLAND | +0.239 | 3 |
| 3 | IRELAND | -1.169 | 3 |
| 4 | AUSTRALIA | -1.555 | 3 |
| 5 | SRI LANKA | +0.450 | 2 |
| 6 | AFGHANISTAN | -0.620 | 2 |

## ఒకేరోజు రెండు మ్యాచ్‌ల రద్దు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ 2022లో వర్షం ఆధిపత్యం కొనసాగుతోంది. వరుణుడి ఆటంకంతో దిగ్విజయంగా నాలుగోమ్యాచ్ కూడా మిగిలిపోయింది ఒక్కరోజే రెండు మ్యాచ్‌లు రద్దుచేయించాడు. ఆస్ట్రేలియా ఇంగ్లండ్ జట్ల మ్యాచ్ ఒకటి అయితే ఆఫ్ఘనిస్తాన్ ఐర్లాండ్ జట్లమధ్య జరగాల్సిన మ్యాచ్‌లు వర్షం కారణంగా ఒక్క బంతి పడకుండానే రద్దయ్యాయి. మెల్‌బోర్న్ వేదికగానే జరగాల్సిన ఈరెండు మ్యాచ్‌లు వర్షానికి తోడు నిర్వాహకులు అలసత్వం కారణంగా జరగలేకపోయాయని క్రికెట్ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ఈప్రపంచకప్‌ను వర్షం శాసిస్తోందని, ఇలా వర్షం కారణంగా ఇన్ని మ్యాచ్‌లు రద్దవడం ఇదే తొలిసారని అభిమానులు కామెంట్‌చేస్తున్నారు. ఒక్కగ్రూప్‌వన్‌లోనే మూడు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దవడంతో గందరగోళం నెలకొంది.

ముఖ్యంగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు సెమీస్ అంచుకు చేరుకోలేని పరిస్థితి ఉంది. అంతేకాకుండా ఐర్లాండ్ వంటి చిన్నదేశాలకు మార్గం సులువయింది. మూడుమ్యాచ్‌లు రద్దవడంతో గ్రూప్‌వన్‌లో మూడు జట్లు ఏడేసి పాయింట్లతో సూపర్12ను ముగించే అవకాశం ఉంది. దాంతో సెమీస్ చేరేజట్లు మెరుగైన రన్‌రేట్‌సాధించడం కీలకమైంది. ప్రస్తుతం గ్రూప్‌వన్‌లో కివీస్ మూడు పాయింట్లతో టాప్‌లో ఉంటే ఇంగ్లండ్, ఐర్లాండ్, ఆస్ట్రేలియా తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఈ నాలుగు జట్లు ఒక్కో విజయం సాధించడంతోపాటు రద్దయిన మ్యాచ్‌లుకారణంగామరోపాయింట్ సాధించాయి. రెండుపాయింట్లతో శ్రీలంక ఐదోస్థానంలో ఉండగా ఆఫ్ఘన్ రెండుమ్యాచ్‌లు రద్దవడంతో చివరిస్థానంలో ఉంది. వర్షం కారణంగా మూడు మ్యాచ్‌లు రద్దవడం కారణంగా సెమీస్ ఛాన్స్‌లు న్యూజిలాండ్ ఆసీస్‌లకే ఎక్కువ ఉన్నాయి. కివీస్‌కు 61శాతం, ఆసీస్‌కు 37శాతం శ్రీలంకకు 34శాతం ఉంది. కివీస్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో శ్రీలంక, ఇంగ్లండ్, ఐర్లాండ్‌లతో ఆడుతుంది. ఈమూడుజట్లలో ఇంగ్లండ్‌తో కివీస్‌కు గట్టిపోటీ ఉంది. ఈ మూడు మ్యాచ్‌ల్లో మెరుగైన రన్‌రేట్‌తో రెండు గెలిచినా కివీస్‌కు ఛాన్స్ ఉంటుంది. ఒకటికంటే ఎక్కువ ఓడినా రద్దయినా ఇంటిదారిపడుతుంది. ఇంగ్లండ్ న్యూజిలాండ్, శ్రీలంకతో ఆడుతుండగా ఈరెండు మ్యాచ్‌లను భారీ తేడాతో గెలవాల్సి ఉంది. వర్షంకారణంగా కివీస్‌తో మ్యాచ్‌రద్దవడంతో ఆసీస్ అన్యూహ్యంగారేసులోకి వచ్చింది. కీలక ఇంగ్లండ్‌తో ఆడాల్సిన మ్యాచ్ వర్షంతో రద్దయింది. ఇకపై మ్యాచ్‌లు ఐర్లాండ్, ఆఫ్ఘన్‌లతో తలపడుతుంది. ఈరెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలుసాధిస్తే ఆసీస్‌కు తిరుగుండదు. గ్రూప్‌వన్‌లో సేఫ్‌గా ఉన్న జట్టు కివీస్ అయితే ఇంగ్లండ్, ఆస్ట్రేలియాకు ఛాన్స్ ఉంది. ఎలంక అనూహ్య విజయాలుసాధిస్తే రేసులోకి వస్తుంది.




## ఇలాగే ఉంటే సెమీస్‌కు కూడా చేరలేం

### పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ నిర్వేదం

**పెర్త్:** టి20 ప్రపంచకసప్ 2022 రసవత్తరంగా సాగుతోంది. మద్యమద్యలో వర్షం అడ్డుపడుతున్నప్పటికీ ఆజోష్ మాత్రం తగ్గట్లేదు. ప్రత్యేకించి చిన్నజట్లు తడాఖా చూపుతున్నాయి. గతంలో ఐర్లాండ్ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించగా ఇప్పుడిక జింబాబ్వే వంతువచ్చింది. టైటిల్ హాట్‌ఫేవరేట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిన పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. ఈ రెండు విజయాలు టి20 ప్రపంచకప్ 2022 దశదిశను మార్చేసాయి. వర్షం కూడా దీనికి తోడు కావడంతో పాయింట్ల పట్టిక తలకిందులైంది. పాకిస్థాన్‌కు జింబాబ్వే ఇచ్చిన షాక్ మామూలుస్థాయిలో లేదు. తేరుకోలేకపోతోంది బాబర్ ఆజమ్‌సేన.వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన ప్రభావం జట్టుపై తీవ్రంగాపడింది. భారత్ చేతిలో పరాజయాన్ని చవిచూడటం ఒక ఎత్తయితే జింబాబ్వేను గెలవలేకపోవడం మరోఎత్తుగా ఉంది. ఓటమిని జీర్ణించుకోలేకపోతోంది. జట్టు మొత్తాన్ని నిరుత్సాహానికి గురిచేసింది ఈ పరాజయం. ఓటమి మిగిల్చిన నిరాశ ఆవరించింది ఆజట్టుకు డ్రెస్సింగ్‌రూమ్‌లో. ఈస్థితిలో పాక్ తన తదుపరిమ్యాచ్‌ను 30వ తేదీ ఆడుతోంది. మధ్యాహ్నం 12.30 గంటలకు ఆరంభం అవుతుంది. పెర్త్‌స్టేడియంలో నెదర్లాండ్స్‌ను ఢీకొడుతోంది. టి20 ప్రపంచకప్‌లో తనజట్టు ప్రస్థానంపై బాబర్ మాట్లాడుతూ సెమీ ఫైనల్స్‌కు వెళ్లలేమని అది కష్టం అని తేల్చిచెప్పేసాడు. నిజాయితీగా ఒప్పుకుంటున్నట్లు తెలిపాడు. సెమీస్ చేరే అవకాశాలు లేవన్నాడు. టోర్నమెంట్‌లో ముందడుగు వేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి ఉందని దానికోసం కష్టపడుతున్నామని వరుస ఓటములు తమను నిరాశకు గురిచేశాయనే విషయం అంగీకరిస్తున్నట్లు బాబర్ చెప్పాడు.

## చీటింగ్ చేసినా గెలవలేకపోయిన పాక్




**మెల్‌బోర్న్:** భారత్‌తోజరిగిన ఉత్కంఠపోరులో చివరి బంతికి ఓడిన పాకిస్థాన్ జింబాబ్వేపైనా చివరి బంతికి ఓటమి పాలయింది. తొలిమ్యాచ్‌లో టార్గెట్‌ను కాపాడుకోలేకపోయిన పాక్ రెండోమ్యాచ్‌లో లక్ష్యాన్ని ఛేదించడంలో తడబడింది. జింబాబ్వేపై ఆరుబంతుల్లో పాక్ విజయానికి 11 పరుగులు అవసరం కాగా తొలి బంతికి మూడు రెండో బంతికి నాలుగు మూడో బంతికి ఒకపరుగు వచ్చాయి. మూడు బంతుల్లో 3 పరుగులుచేస్తే పాక్‌దే విజయం. నాలుగో బంతి డాట్‌బాల్‌కావడంతో ఐదో బంతికి మిడాఫ్ మీదుగా భారీ షాట్ ఆడేందుకుయత్నించి నవాజ్ క్యాచౌట్ అయ్యాడు. ఒత్తిడికి లోనయిన పాక్ చివరి బంతి విజయానికి మూడు పరుగులు అవసరం అయ్యాయి. ఎలాగైనా రెండుపరుగులుతీసి మ్యాచ్‌ను టైగా ముగించాలని పాక్ బ్యాటర్లు భావించారు. షాహీద్ ఆఫ్రదీకి బౌలర్ బంతిని వేయడానికిముందే నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న మహ్మాద్ వసీం జూనియర్ క్రీజ్‌వదిలి రెండుగజాల దూరం ముందుకువెళ్లాడు. షాహీన్ షాట్ ఆడగానే వసీం వేగంగాపరుగుపూర్తిచేసి మరో రన్‌కోసం వెనుదిరిగాడు. ఫీల్డర్ బంతిని స్ట్రైకర్ ఎండ్‌కు విసరడంతో షాహీన్ రనౌట్ అయ్యాడు. ఒక్కపరుగు తేడాతో మ్యాచ్ జింబాబ్వే సొంతం అయింది. గతంలో ఇంగ్లీష్ బ్యాటర్‌ను భారత క్రికెటర్ దీప్తిశర్మ మన్కడింగ్‌ద్వారా రనౌట్‌చేస్తే పాక్‌మాజీలు అభిమానులు ఆమెను తప్పుపట్టారు. ఇపుడు మాత్రం విజయం కోసం పాక్‌బ్యాటర్‌క్రీజ్‌వదిలి ముందుకు వెళ్లినా ఎవరూ నోరుమెదపడంలేదు. అదే మన అశ్విన్‌చేసి ఉంటే ఎన్ని విమర్శలు చేసేవారో చెప్పలేమని భారతఫాన్స్ ధ్వజమెత్తుతున్నారు.




## పాక్ బ్యాడ్ కెప్టెన్ బాబర్


### షోయబ్ అక్తర్ ధ్వజం

**మెల్‌బోర్న్:** జింబాబ్వేచేతిలో ఒకే ఒక్క పరుగుతేడాతో ఓటమి చవిచూసిన పాక్‌జట్టుపై ఆదేశ అభిమానులు మాజీ క్రికెటర్లు ధ్వజమెత్తుతున్నారు. కెప్టెన్ బాబర్‌ఆజమ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. బాబర్ తీరు వల్లేతమ జట్టు ఓడిందని ఆరోపిస్తున్నారు. జింబాబ్వే చేతిలో ఓటమి తనను తీవ్రంగా బాధించిందన్నాడు. పాకిస్థాన్ సెమీస్ చేరే అవకాశాలు మూసుకుపోయాయయని అక్తర్ అభిప్రాయపడ్డాడు. జట్టులో యావరేజ్ ఆటగాళ్లు ఉన్నందువల్లే ఇలాంటి ఫలితం వచ్చిందన్నాడు. అలాంటి వాళ్లను పక్కనపెట్టాలని తాను రెండునెలలముందే సూచించినప్పటికీ మేనేజ్‌మెంట్ వినిపించుకోలేదన్నాడు. పాకిస్థాన్‌కు ఓ బ్యాడ్‌కెప్టెన్ ఉన్నాడు. ఆతడి సారథ్యంలో నిలకడగా విజయాలు సాధించలేమని అక్తర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. ఫకర్‌జమాన్‌లాంటి ఆటగాడిని ఓపెనర్‌గా రానీయకుండా బాబర్ పక్కనపెట్టాడని అక్తర్ ఆరోపించాడు. నవాజ్‌చివరిబౌలింగ్ వేసిన మూడు మ్యాచ్‌ల్లోను పాక్ ఓడిందని అక్తర్ గుర్తుచేసాడు.

## రెండుదేశాల జట్లలో ఆడిన రిప్పన్ రికార్డ్

**మెల్‌బోర్న్:** న్యూజిలాండ్‌క్రికెటర్ మైకేల్ రిప్పన్ అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. రెండుదేశాలు అంటే న్యూజిలాండ్, నెదర్లాండ్స్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. మైకెల్ రిప్పన్ దక్షిణాఫ్రికాలోజన్మించాడు. చిన్నతనంలోనే కటుంబం నెదర్లాండ్స్‌కు వలసవెళ్లింది. ఇక రిప్పన్ నెదర్లాండ్స్‌లోక్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. 2012లో తొలిసారి కౌంటీ క్రికెట్ ఆడిన మైకెల్‌రిప్పన్ 2013లో నెదర్లాండ్స్‌తరపున అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. డచ్ జట్టుతరపున తొమ్మిది వన్డేలు, 18 టి20 మ్యాచ్‌ల్లోప్రాతినిధ్యం వహించాడు. అయితే ఇటీవలే కుటుంబంతో న్యూజిలాండ్‌లో స్థిరపడిన మైకెల్ రిప్పన్ స్కాట్లాండ్‌తో మ్యాచ్ సందర్భంగా కివీస్ తరపున డెబ్యూమ్యాచ్ ఆడాడు.

## జింబాబ్వే వికెట్ల కింగ్ సికిందర్ రజా



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో జింబాబ్వే ఎవరూ ఊహించని టాలెంట్‌చూపిస్తోంది. క్వాలిఫయర్ మ్యాచ్‌ల్లో ఐర్లాండ్, స్కాట్లాండ్‌లపై గెలిచి సూపర్12కు అర్హత సాధించిన జింబాబ్వే పెద్దజట్లకు షాకిచ్చే ఆటతీరు కనబరుస్తోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దుకాగా పాకిస్థాన్‌పై ఒక్క పరుగు తేడాతో గెలుపొంది సంచలనం సృష్టించింది. జింబాబ్వే విజయాల్లో కీలకపాత్ర ఆజట్టు స్పిన్ ఆల్‌రౌండర్ సికందర్‌రజాది. టి20 ప్రపంచకప్‌లో జింబాబ్వే గెలిచిన మూడు మ్యాచ్‌ల్లో సికందర్ రజానే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో 48బంతుల్లో 82 పరుగులుచేసిన సికందర్ జింబాబ్వే 174/7 చేయడంలో కీలకపాత్రపోసించాడు. ఆమ్యాచ్‌లో మూడు ఓవర్లు బౌలింగ్‌చేసి 22 పరుగులిచ్చిన రజా ఒక వికెట్ తీసాడు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో జింబాబ్వే ఓడినప్పటికీ రజా మూడు వికెట్లు తీసాడు. బ్యాటర్లు వైఫల్యంతో మ్యాచ్‌చేజారింది. స్కాట్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో నాలుగుఓవర్లలో 20 పరుగులిచ్చి ఒక వికెట్‌తీసిన రజా బ్యాటింగ్‌లోనూ అదరగొట్టాడు. 23 బంతుల్లో 40 పరుగులుచేసి జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు. రజా దూకుడుగా ఆడటంతో 133 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే 18.3 ఓవర్లలో ఛేదించింది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో రజా డకౌట్‌కాగా ఆమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ విఫలం అయినా వరుస బంతుల్లో షాదాబ్, హైదర్ ఆలీని పెవిలియన్‌చేర్చిన సికిందర్ మరుసటి ఓవర్‌లో తొలిబంతికి షాన్‌మసూద్‌ను ఔట్‌చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

# వాణిజ్యం

## మారుతి సుజుకి నికర లాభం రూ.2,062 కోట్లు

**ముంబై, అక్టోబరు 28:** భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి బంపర్ లాభాలను సాధించింది. ఈ యేడాది రెండవ త్రైమాసికంలో నికర లాభం నాలుగు రెట్లు పెరిగి రూ.2,062 కోట్లకు చేరుకుంది. రూ.1,935 కోట్ల అంచనాలను అధిగమించింది. త్రైమాసికంలో ఆదాయం దాదాపు 46శాతం పెరిగి రూ.29,931 కోట్లకు చేరుకుంది. అనుకున్న అంచనాల కంటే రూ.29,558 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. త్రైమాసికంలో మొత్తం అమ్మకాల పరిమాణం మునుపటి సంవత్సరం కంటే 36శాతం ఎక్కువగా ఉంది. అంటే నికరంగా 5,17,395 యూనిట్లు పెరిగింది. వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచన కంటే ముందు ఆదాయాలు మూడు రెట్లు పెరిగి 2,770 కోట్ల రూపాయలకు చేరుకోవడంతో కార్యాచరణ పనితీరు పూర్తిగా మెరుగుపడింది. అయితే ఈ యేడాది సమీక్షిస్తున్న త్రైమాసికంలో




ఆపరేటింగ్ మార్జిన్ 509 బేసిస్ పాయింట్లు 9.25 శాతానికి పెరిగింది. త్రైమాసికంలో కంపెనీ నిర్వహణ పనితీరులో కూడా మంచి మెరుగుదల కనిపించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ మార్జిన్లు మంచి జంప్‌ను నమోదు చేశాయి. త్రైమా సిక ఫలితాల తర్వాత స్టాక్‌లో కూడా కొనుగోళ్లు కనిపించాయి. చివరి గంట ట్రేడింగ్‌లో ఈ షేరు 3శాతానికి పైగా పెరిగింది. అమ్మకాల శాతం ప్రకారం ముడిసరుకు ధర సంవత్సరానికి 390 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఇతర ఖర్చులు 190 బిపిఎస్ తగ్గాయని కంపెనీ తెలిపింది. మెరుగైన వినియోగం, లాభదాయకత మెరుగుపడిన డిమాండ్ కారణంగా పెరిగిన విక్రయాలతో మంచి లాభాలను అందుకున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,746.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 203.01 పాయింట్లు పెరిగి 59,959.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 49.85 పాయింట్లు లాభపడి 17,786.80 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, కోటక్ మహీంద్ర బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టాటా స్టీల్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టపోయాయి. భవిష్యత్తుపై సానుకూల వృద్ధి అంచనాల నేపథ్యంలో నారాయణ హృదయాలను




షేరు ఇంట్రాడేలో 9శాతానికి పైగా పెరిగింది. చివరకు 4.77 శాతం లాభపడి 766 రూపాయల వద్ద నిలిచింది. ఇన్ఫీబీమ్‌కు పేమెంట్స్ లైసెన్స్ ఇవ్వడానికి ఆర్‌బిఐ అంగీకరించింది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 19.72 శాతం పెరిగి 17.30 రూపాయలకు చేరింది. సెప్టెంబరు త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించిన టాటా కెమికల్స్ షేరు 4.73 శాతం క్షీణించి 1,132 రూపాయల వద్ద స్థిరపడింది.

## నిరాశపరచిన అమెజాన్ ఫలితాలు

**ముంబై, అక్టోబరు 28:** అమెరికాకు చెందిన ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లో మార్కెట్ అంచనాలను అందుకోలేకపోయింది. అలాగే నాలుగో త్రైమాసికంలో స్వల్ప వృద్ధిని అంచనా వేసింది. దీంతో మార్కెట్ అనంతర ట్రేడింగ్‌లో ఆ కంపెనీ షేరు విలువ 13 శాతం మేర పడింది. ఈ క్రమంలో నియామకాలను కూడా తగ్గించుకోవాలని ఆ కంపెనీ చూస్తోంది. అమ్మకాల్లో క్షీణత,




మాంద్యం భయాల నేపథ్యంలో ఆ కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా సంస్థలు నియామకాలను తగ్గించుకుంటామని ప్రకటించడం విశేషం. మూడ త్రైమాసిక ఫలితాల్లో అమెజాన్ 127.10 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ప్రకటించింది. ఆదాయం 19శాతం వృద్ధిని నమోదు చేసినప్పటికీ, వాల్‌స్ట్రీట్ అంచనాలు అందుకోలేకపోయింది. దీనికి తోడు నాలుగవ త్రైమాసికంలో రెవెన్యూ 140 బిలియన్ డాలర్ల నుంచి 148 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని కంపెనీ అంచనా వేసింది. అనలిస్టుల 155.15 బిలియన్ డాలర్లు అంచనాలకు ఇది దూరంగా ఉండడం నిరాశపరిచింది. దీంతో షేరు విలువ కుంగింది. ఈ క్రమంలోనే కొన్ని వ్యాపారాల్లో నియామకాలను నిలిపివేయాలని అమెజాన్ నిర్ణయించింది. మూడు త్రైమాసికంలో మధ్యస్థాయి అమ్మకాలు నమోదు కావడం, విదేశీ కరెన్సీ ద్వారా ఎదురవుతున్న సవాళ్లు నాలుగో త్రైమాసికంపై ప్రభావం చూపనున్నాయని అమెజాన్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ బ్రెయిన్ ఒల్సావ్స్కీ చెప్పారు.

## ట్విట్టర్ మాజీ సిఇఒకు రూ.3.37 లక్షల కోట్లు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ప్రపంచ బిలియనీర్, ఎలాన్ మస్క్ మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌ను సొంతం చేసుకున్నారు. అయితే ఈ డీల్‌ను పూర్తి చేసిన వెంటనే కీలక ఎగ్జిక్యూటివ్‌లపై వేటు వేయడం సంచలనం సృష్టించింది. 44 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.3.37 లక్షల కోట్లు టేకోవర్ డీల్ తర్వాత ట్విట్టర్ మాజీ సిఇఒ పరాగ్ అగర్వాల్, సిఎఫ్‌వో నెడ్ సెగల్, చీఫ్ లీగల్ ఆఫీసర్ విజయ గద్దె తొలగింపు తర్వాత భారీ మొత్తం అందుకోబోతున్నారు. ముఖ్యంగా భారత సంతతికి చెందిన పరాగ్ అగర్వాల్‌కు సుమారు 42 మిలియన్ డాలర్ల అత్యధిక చెల్లింపును అందుకోబోతోన్నారు. మొత్తంగా తొలగించిన టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు 88 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఐఐటి బాంబే, స్టాన్‌ఫోర్డ్ పూర్వ విద్యార్థి పరాగ్ అగర్వాల్ 2011లో ట్విట్టర్‌లో చేరారు. 2017 నుంచి ట్విట్టర్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసరుగా ఉన్న ఆయనకు గత యేడాది నవంబర్‌లో సిఇఒ నియమించింది కంపెనీ. 2021 నాటికి పరాగ్ మొత్తం పరిహారం 30.4 మిలియన్ డాలర్లు. కాగా ట్విట్టం స్వాధీనం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ట్విట్టర్ సిబ్బందిలో 75శాతం లేదా 5,600 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు గతంలో నివేదికలు పేర్కొన్నాయి. ట్విట్టర్ పునర్వ్యవస్థీకరణతో పాటు, ఉద్యోగులపై వేటు తప్పదనే అంచనాలొచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని ఇటీవల ట్విట్టర్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా మస్క్ ట్విట్టర్ ఉద్యోగులతో హామీ ఇచ్చారు. అయితే మస్క్ టేకోవర్, కీలక ఉద్యోగులపై వేటు తర్వాత ఉద్యోగులు ఇప్పటికీ ఆందోళన చెందుతున్నారు.



## 65% మెటా షేర్ల పతనం

**వాషింగ్టన్, అక్టోబరు 29:** సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. కంపెనీ వరుసగా రెండో త్రైమాసికంలోనూ తక్కువ ఆదాయాలను నమోదు చేయడంతో కంపెనీకి కష్టాలు మరింత పెరిగాయి. పైగా కంపెనీ ఆదాయం గతంతో పోలిస్తే 4 శాతం మేర తగ్గింది. ప్రస్తుతం ఇది 27.71 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇటువంటి పరిస్థితుల్లో మెటా షేర్లు వాల్‌స్ట్రీట్‌లో భారీగా పతనం అవుతున్నాయి. ఒక్కరోజే మెటా షేర్ ఏకంగా 25 శాతం పతనమైంది. దీంతో ఈ యేడాది కంపెనీ షేర్లు ఏకంగా 65 శాతం వరకు పతనం అయ్యాయి. కంపెనీ మార్కెట్ విలువ కూడా భారీగా ఆవిరై 67 బిలియన్ డాలర్లకుపైగా విలువ హరించుకుపోయింది. ఈ క్రమంలో మెటావర్స్‌పై కంపెనీ వృథా ఖర్చు చేస్తోందంటూ ఆల్టిమీటర్ కేపిటల్ సిఇఒ బ్రాడ్ గర్ట్నర్ మార్క్ జుకర్‌బర్గ్‌కు లేఖ రాశారు. దేశంలోని ప్రఖ్యాత ప్రైవేట్ రంగం బ్యాంకు కోటక్ మహీంద్రా హెడ్ ఉదయ్ కోటక్ ఫేస్‌బుక్‌పై తొలిసారిగా ట్విట్టర్‌లో స్పందించారు. కేవలం ఒక్కరోజు షేర్లు 25శాతం పతనమయ్యాయని, అమెజాన్ షేర్లు కూడా ఇదే దారిలో పయనిస్తాయన్నారు.



## ట్విట్టర్‌ను కైవసం చేసుకున్న మస్క్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన నేపథ్యంలో భారతప్రభుత్వం స్పందించింది. యజమానులు ఎవరైనా సరే, దేశ చట్టాలను అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది. యజమానులతో సంబంధం లేకుండా సామాజిక మాధ్యమ సంస్థలు అనుసరించాల్సిన నిబంధనలు, చట్టాలు అలాగే కొనసాగుతాయి అని ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించినట్లు తెలిసింది. అలాగే ట్విట్టర్‌లో నిషేధం ఎదుర్కొంటోన్న వారి గురించి ప్రభుత్వం ఏం ఆలోచిస్తుందని అడగ్గా, మంత్రి పరోక్షంగా స్పందించారు.



కొన్ని నెలల సంప్రదింపులు తర్వాత అతి త్వరలో సవరణ చేసిన కొత్త ఐటి నిబంధనలు విడుదల కానున్నాయని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న నకిలీ వార్తలను ప్రసారం చేసేలా ఉన్న కొన్ని కంటెంట్లను, ఖాతాలను సామాజిక మాధ్యమం నుంచి తొలగించాలని ట్విట్టర్‌ను కేంద్ర ప్రభుత్వం ఈ రెండేళ్లలో పలుమార్లు ఆదేశించింది. అయితే వాటిని తొలగించేందుకు సామాజిక మాధ్యమం అంగీకరించడం లేదని కేంద్రం ఆరోపిస్తోంది. ఇది ప్రభుత్వం, సామాజిక మాధ్యమ సంస్థ మధ్య విభేదాలకు దారితీసింది. కాగా వివిధ పరిణామాల మధ్య ఎట్టకేలకు ఆ సంస్థ కొనుగోలు ప్రక్రియను మస్క్ పూర్తి చేశారు.

## సెంచరీ టెక్స్‌టైల్స్ నికర లాభం రూ.70కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆదిత్య బిర్లా గ్రూప్ కంపెనీ సెంచరీ టెక్స్‌టైల్స్ అండ్ ఇండస్ట్రీస్ ఆకర్షణీయ ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 59శాతం పెరిగి రూ.70కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో కేవలం 44 కోట్ల రూపాయలు ఆర్జించింది. మొత్తం ఆదాయం కూడా 1,034 కోట్ల రూపాయలు నుంచి 1,242 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే మొత్తం వ్యయాలు 972 కోట్ల రూపాయల నుంచి రూ.1125 కోట్లకు చేరాయి. కంపెనీ టెక్స్‌టైల్స్, పల్ప్, పేపర్, రియాల్టీ బిజినెస్‌లను నిర్వహిస్తున్న విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.